
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

14-9-79
75 పైసలు




కొత్త
సుప
నీలి
డిటర్జెంట్ బార్
మురికితో మీ నిరంతర పోరాటం ముగిసినట్లే.
న్యూ సుప డిటర్జెంట్ బార్ సబ్బు నురుగులో
తెల్లదనం బూడిదరంగు మురికిని వదిలించి
మీ బట్టలకు తెల్లదనాన్ని ప్రకాశాన్ని తిరిగి
ప్రసాదిస్తుంది. తెల్ల బట్టలు మరింత తెల్లగాను,
రంగుబట్టలు మరింత ఆకర్షణీయంగాను,
కనిపిస్తాయి. అన్ని రకాల దుస్తులకు ఇది
అత్యుత్తమం. మరే ఇతర డిటర్జెంట్ బార్ కన్న
న్యూ సుప డిటర్జెంట్ బార్ చాలా పొదుపైనది.
supa
BLUE DETERGENT BAR
washes brighter
washes whiter
सुपा
supa
మీ బట్టలకు తెల్లని
తెలుపును కాంతిని
తిరిగి తెస్తుంది
HARYANA DETERGENTS LTD
maa HDL 1b-79 Tel


Nestle
NESCAFE
instant coffee
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే®
ప్రపంచంలోకెల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకేఒక ఇన్‌స్టెంట్ కాఫీ
NS/CAS-1/79 TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 1972]
శుక్రవారం : 14 9 '79
సిద్ధార్థినామ సం. భాద్రపద బ. నవమి
సంపుటము 73 సంచిక 3
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి జయచిత్ర
[ఫోటో : ఎస్. సరస్వతి]





ముఖచిత్రం

10.8.79 నాటి మా అభిమాన ఆంధ్ర సచిత్రవారపత్రికపై నటి సావిత్రి ముఖచిత్రం మాకు ఆనందాన్ని కలిగించినది. చాలా రోజుల తర్వాత ఆ మహానటి ముఖచిత్రాన్ని పత్రికపై ప్రచురించి మమ్మల్ని ఆనందింప జేసినందులకు మీకు ధన్యవాదములు.

ఈవారం కథలలో కానుక చాలా బాగావచ్చినది. ఈ కథలోని రాంబాబు వంటి కృతజ్ఞత గలవాడు ఈనాటి ప్రపంచంలో దొరుకుట కష్టమే! రచయితకు మా అభినందనలు తెలియజేయగలరు!

పి. నరేంద్ర, ప్రసాద్ (ఖర్గపూర్)

* * *

10.8.79తేది సంచికలో సావిత్రి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రికలో కానుక, మరియు అర్జెంట్‌ఫైర్ కథలు చాల బాగున్నవి. ఇవి మీ పత్రికకే ఒక హైలెట్.

జి. సుజాత, హైదరాబాద్.

కథలు

వర్ధంతి హాలం ముఖచిత్రంగా వెలువడిన 3—8—79వ తేదీనాటి పత్రికలో కథలు మాగాడా బాగున్నాయి. ముఖ్యంగా జోల ఖరీదు లో పచ్చిమిత పెరిగి వేణు గారు మనదేశంలో ఎంత కొంత వ్యాయం — రీతి మిణుకుమిణుకు మంటోందని చక్కగా క్లుప్తముగా వివరించినారు. ప్రూమెన్ గారు రాజకీయ కార్టూన్లు హాస్యయుతంగాను, ప్రస్తుత రాజకీయ సంక్షోభానికి అద్దం పట్టినట్లు చిత్రించారు. సిరాజీగారు స్కైలాబ్ బూచి! గురించి, బాలసాహిత్య సంశయాల్ని గురించి చక్కగా తెలిపి అర్థమయ్యేలా వివరించారు.

పెన్మెత్సనారిబాబు, రాజాజీ,సివివర్మ[హైదరాబాద్]

సిరియల్

నటిశిరోమణి సావిత్రి ముఖచిత్రంతో వెలువడిన 10.8.79వ తేది ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని రాగరేఖలు సిరియల్ వాస్తవానికి విరుద్ధంగా ఉంది. అంతపెద్ద ఆక్సిడెంట్ జరిగిన కృష్ణకు ప్రాణాపాయం జరగకపోవటం వింతగా ఉంది. కథను [సీరియల్‌ను]సుఖాంతం చేయడమే రచయిత్రి ఉద్దేశ్యమేమో. కానుక కథ మా మనసును కదిలించి వేసింది. పి.నాగభూషణం,సత్యనారాయణ, మోగల్లు★

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

బి. వి. వి. చిత్తూరు

వివాహం జరిగాక ఆడదానికి లాభమా, మగవాడికి లాభమా?

మగవాడికే! జీతం బత్తెం యివక్కరలేని పెర్మనెంటు పనిమనిషి దొరకడమే కాదు— భోజనానికీ పడక్కీ యిబ్బంది పడక్కరలేదు. పిల్లా పాపా పుట్టినా ఆటు ఉద్యోగం చేస్తున్నా— స్త్రీ ఓర్పుకి మారు పేరు కదా! కిమ్మనక భారం మోస్తుంది— అంచేత ధైర్యంగా— యిగా వారిమిగిలి గాడిదపై భారం వేసి కొత్త శక్తి పుంజుకుని మధ్య వయస్సు దాటగానే కొత్త పుంతలు వెతుకుతూ పోతాడు మగవాడు! అంచేత పెళ్ళి చేసుకోవడం వల్ల మగవాడికే ఎక్కువ లాభం. హి కెన్ హేవ్ ది కేక్ అండ్ ఈట్ ఇట్ టూ!

ఆర్. హెచ్. వి. కె. కృష్ణలంక

ఆత్మీయత, అనురాగం, అనుబంధం అంటే?

సాన్నిహిత్యం, మమకారం, విడివడవీలులేనటువంటి బంధం— అనే అర్థం. కాని అవసరాన్ని, అవకాశాన్ని పట్టి మారుతూ వుంటాయి.

పి ఆర్ యనమదుర్రు

ఏ.ఎన్.ఆర్. పెద్దా, ఎన్.టి.ఆర్. పెద్దా?

ఇద్దరికీ వయస్సుతో పని లేదు.

పి. వి. శ్రీకాకుళం

నేను ఒక పుస్తకంలో ప్రేమించడం కంటే— ప్రేమించబడడం గొప్ప అని చదివాను. మళ్ళీ యింకో పుస్తకంలో ప్రేమించబడడం కంటే ప్రేమించడం గొప్ప, అని చదివాను? వీటిలో ఏది గొప్ప?

మళ్ళీ యింకో పుస్తకంలో ప్రేమించడం కాదు గొప్ప ప్రేమించి మోసగించడం అని చదువుతారను కొండి. అప్పుడెలా?!

కె. యి. డి. — భీమవరం

మీ కోటిగాడి సీరియల్ అమూలాగ్రం చదివాను. అభినందనలు. రచయిత్రిగానే కాకుండా ఒక నటిగా కూడా మీరు పాల్గొంటే చూడాలని వుంది. సూరమ్మ పాత్రవేస్తే తగినట్టు వుంటుంది.

అయ్యో ఉమా! 1) నేను తెరపట్టను. 2) నాకు బ్రాహ్మణీకం తెలియదు 3) అచ్చతెలుగు వాళ్ళ వ్యక్తులు వరుసగా మాట్లాడలేను. 4) అన్నిటి కంటే అలా నోట్లో నాలుకలేనట్టు వుండలేను. ఆరోజులు పోయాయి! పెళ్ళయ్యాక పైంటింగూ పిల్లలుపుట్టాక వ్రాసు ప్లేయర్స్‌కి వ్యాప్తి పలికాను. చేయలేకకాదు. నాటిపై కంటే— నేడైనవి యిల్లు పిల్లలుగా తోచడమే.

పి. జి. కె. పి. బౌద్‌రాజ్ — ఒరిస్సా

యువతి హృదయం మందిరమైతే, యవ్వనందేవత అయితే మనస్సు పువ్వు అయితే ఆమె కెవరు ఎలా పూజచేస్తే సంతోషిస్తుంది?

ఎదుట కూర్చుని ఇలాంటి పిచ్చివాగుడు వాగితే నాలాంటిదైతే పిచ్చాసుపత్రికి ఫోను చేస్తుంది!

టి. వి. ఆర్. వి. — గుడివాడ

పెళ్ళయిన మరుక్షణం స్త్రీకి తన యింటిపేరు మారిపోతుందెందుకని?

కొత్తింటి కోడలవుతుంది కనుక. అది సంప్రదాయం కనుక. మనం యింకా ఇంటిపేరే మారుస్తున్నాం. తమిళులు అమ్మాయి పేరు కూడా పెళ్ళివాడు మార్చేస్తారు! అసలు పేరు ఉమ అయితే పెళ్ళికార్డులో ఏ ఉమ అనో, రాజేశ్వరో, కల్యాణో, అయి కూర్చుంటుంది. అందుకే మహిళోద్యమకర్తలు పాశ్చాత్య దేశాల్లో 'లిల్లీ డాటర్ ఆఫ్ డేవిడ్' అనే ఎందుకనాలి? 'లిల్లీ డాటర్ ఆఫ్ మారియా' అని ఎందుకు అనకూడదనే వాదం కూడా లేవనెత్తారు.

జి. వి. ఆర్. — కాకినాడ

మీరెందుకు తక్కువ రాస్తారు?

చెప్పడానికేం లేకపోతేనే ఎక్కువ రాయవలసి వస్తుందని సామెత!

> ## నాలుగు భాషల్లో స్కైలాబ్
>
> ఉర్దూ, పంజాబీ, పుష్తు, ఇంగ్లీషు భాషల్లో 'స్కైలాబ్' చిత్రాన్ని నిర్మించడానికి పాక్ చిత్ర నిర్మాత మహమ్మద్ రాహిల్ పథకాన్ని రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.
>
> అనుకున్నది అనుకున్నట్టు జరిగితే ఈ చిత్రం మొట్టమొదటి పాకిస్తాన్ సైన్స్‌ఫిక్షన్ అవుతుంది.
>
> రియాజుర్ రెహ్మాన్ రచన, ఇఫ్‌తెఖార్‌ఖాన్ దర్శకత్వం నిర్వహించే ఈ చిత్రంలో పాక్ వెండితెర అగ్ర నటీమణులు ముగ్గురు నటిస్తారు.
>
> ఈ చిత్రంలో ఎక్కువ భాగం అమెరికాలో చిత్రీకరణ జరుగుతుంది.
>
> (— డాన్ సౌజన్యంతో)

బి. వి. ఆర్. — బాన్స్‌వాడ

మమతలేని చోట ఆదరణకు నోచుకోని మనిషి అందరికీ దూరంగా వుండాలనుకోడం అవివేకమా?

నిస్సందేహంగా. మీరు పంచని మమత, మీరు చూపించని ఆదరణ— ఎదుటివాళ్ళు చూపలేదను కోవడం అవివేకమే. వినలేదా గురజాడ 'ప్రేమవిచ్చిన— ప్రేమవచ్చును' అన్న మాట.

కె. జి. హెచ్. ఆర్. — కుప్పం

విద్యార్థులు ఉపాధ్యాయులను ఏవిధంగా గౌరవించాలి? ఆదరించాలి?

గురుదక్షిణ యివ్వనక్కరలేదు. కుదురుగా చదువుకుంటే చాలు! పరీక్ష రాయకపోయినా ఫరవాలేదు. కోపలాదారుని కత్తితో పొడవకుండావుంటే చాలు.

జి. వి. ఎస్. — పెనుమంద్ర

ఆడదాని మనస్సు వెన్నలాంటిది. మగవాడి మనస్సు రాయిలాంటిది అంటారు. ఎంతవరకు నిజం?

శుద్ధ అబద్ధం. ఫ్రిజిడయిర్‌లో పెట్టేస్తే వెన్న కూడా నాలుగురోజుల్లో కంకర్రాయిల్లా తయారవుతుంది! ఒక్కటి మరచిపోకండి — మనస్సు పోయే పోకడలు— జరిగే పరిస్థితులను పట్టి వుంటాయి. ఆయా సందర్భాలను పట్టి మనస్సు వల్లరాయీ కావచ్చు. వెన్నపూసా కావచ్చును.

జి. పి. — హనుమకొండ

నాలాంటి దురదృష్టవంతురాలు వుండదు. ఎందుకంటే పిల్లలు ఎదిగిపోయారు. కాని వారి బుద్ధులు ఎదగలేదు. ఎందువలన?

మీ బుద్ధిహీనత వల్ల అంటే తప్పుకాదేమో. చిన్నప్పుడు ఎందుకు అశ్రద్ధ చేశారు? డాక్టర్లు లేరా? దారి చూపడానికి? చిన్నతనంలో పిల్లల లోటుపాట్లకి పుట్టుక ఒక్కటే కాదు కారణం తల్లితండ్రుల అశ్రద్ధ కూడా.

డి. ఎన్. పి. ఎస్. — అనపర్తి

మనలో విద్యావంతులు నాగరీకులు వుండి అవమానా ఒకరికి పేర్లు పెట్టేవారు చాలా మంది వున్నారు. వారికి ఎప్పటికైనా తెలిసి వస్తుందా?

పేర్లు పెట్టడంలో హీనమేముంది— ఉట్టి సరదా తప్ప! జనతా సర్కస్‌లో రాజనారాయణ్ విదూషకుడంటే — నవ్వకోవాలెగాని కోపం తెచ్చుకుంటేఎలా? వేళాకోళం చేయడం వేరు. హేళన చేయడం వేరు. నన్నెప్పుడూ 'కెరా' వేల జాగ్రత్త అంటుంది మాలతి. 'అబ్బ నడపర్వతరాశి ప్రియసఖీ రారా' అటుంది మాది రెడ్డి సులోచన. ఇక సీతాదేవి సరేసరి. కూర్చుంటే లేవ కలవా? పుల్లీ వేసి లాగించాలి. కూర్చోకు అంటుంది. నేను కారెక్కగానే తను డ్రయివింగు సీటులోంచి దిగి టైర్లు ఓసారి చూసుకుంటారు. వి.వి.కె. ఇవన్నీ అభిమానానికి సరదాకి. నామీద కుళ్ళుతో చేసేవి కాదే. ఉడుక్కున్న వాళ్ళనిమరీ ఉడికించ బుద్ధి. మనిషి నాగరీకం ఉడుక్కోడంలో లేదు. హ్యూమర్‌లో వుంటుంది. ●

సీరియల్

ప్రేమపాశం

శ్రీమతి ప్రమీలాజనార్దన్

రాత్రంతా యెన్నెన్నో చెప్పి తనను క్షమించమని అడలనుకున్న శాంతికి మాటలే రావడం లేదు. అతడి నవ్వు ఇక ఆ విషయం గురించి ఆలోచించ వద్దన్నట్టుంటే యెంతో రిలీఫ్‌గా వుంది. పెదవి విప్పకుండానే కొన్ని భావాలెలా బయల్పడతాయి!

"మిమ్మల్ని పిల్లలు బాగా విసిగించారా?" విజయ్ స్వర్ణ వంక చూసి నవ్వుతూ అన్న మనోహర్ మాటలకు శాంతి జవాబు చెప్పే లోగానే స్వర్ణ "చూడు నాన్నా. అన్నయ్య అల్లరి కెలా చేస్తున్నాడో!" అంటూ తండ్రి ప్రక్కకు వెళ్ళింది.

ఆ తర్వాత వాళ్ళ మాటలేమీ వినిపించడం లేదు శాంతికి.

మనోహర్ కటూ ఇటూ పిల్లలు. అతడు నవ్వుతూ వాళ్ళ కేదో సర్ది చెప్తున్నాడు అది మామూలు సంఘటనే. కాని శాంతి కది అపురూపంగ కనిపిస్తోంది.

'తనకు... తనకు లేదేం ఆ అనుభూతి!' వులిక్కిపడిందా వూహ రాగానే. 'తను ఈర్ష్యపడుతున్నదా?'

కాదు. మమతకు నోచుకోని తను జీవితంతం నిలిచే మమత కోసం ఆరాట పడుతున్నది. అకస్మాత్తుగా చీకటి అలుముకుంటే వెలుతురుకోసం తపిస్తున్నట్టుగా వుంది.

తల్లిదండ్రుల బిడ్డల మధ్య మమత ఒక వయసు దాటిన తర్వాత వాళ్ళుండాల్సిన పరిస్థితిలో వుంటేనే సంపూర్ణంగా విలసిల్తుందేమో! యేమో యేమిటి? అంతేనని తన జీవితం ఋజువు చెయ్యడం లేదూ.

మనోహర్ చెల్లెలు సుమిత్ర కాఫీ తెచ్చి "తీసుకోండి" అనేంతవరకు ఆమె ఆలోచన్ల ప్రపంచం నుండి బైటికి రాలేదు.

"యేమిటి అంతగా ఆలోచిస్తున్నారు?" అడిగాడు మనోహర్.

"యేం లేదు" అన్నది గాని ఆ ఆలోచన్ల ప్రభావం ముఖంమీద కనిపిస్తునే వుంది. ఆమె అశాంతిగా వున్నదని, యెందుకో బాధ పడుతున్నదని అతడు గ్రహించాడు కాని ఆమె నేమీ అడగలేదు మళ్లీ.

ఆ తర్వాత హాస్పిటల్ కబుర్లు చాలా దొర్లాయి. ఆ రోజు సాయంత్రం వెళ్ళే

(గత సంచిక తరువాయి)

టూర్ గురించిన విషయాలెన్నో కదిలాయి. అతడితో ఇంత సేపెప్పుడూ మాట్లాడని ఆమెకు అతడి మాటలు యెంతో హాయి గొలుపుతున్నాయి. అతడి ఆకృతి లాగే గొంతు గూడా గంభీరంగా వుంది. అతడిలో తొణికిసలాడే అందం లాగే అతడి మాటల్లో సౌమ్యత వుంది.

కాని ఆ మాటల్లో దేన్నో మరిచిపోవాలన్న ప్రయత్నం వుందేమో ననిపిస్తుంది. అలా అనిపించడం తన భ్రమా! అతడి ముఖంలోకి పరిశీలనగా చూసిన ఆమెకు అతడిలో యెక్కడో అసంతృప్తి వున్నా, అది తృప్తి సంతోషాల కన్నా తక్కువ పాలులో వుండడం వల్ల, బైట పడలేక పోతున్నదని పించింది

'తన పరిస్థితులు తనకు మనుష్యులను చదవడం గూడా నేర్పినట్టుంది.' లోలోపలే నవ్వుకుంది.

ఇంట్లో అందరూ కనిపించినా, అతడి భార్య కనిపించక పోవడం ఆమెకు కొంత నిరాశ గలిగించగా అతణ్ణి "మీ మిసెస్ కనిపించరేం? వూళ్ళో లేరా?" అని

జరిగినకథ 2: తోటి డాక్టర్లు, కొడుకు విజయ్ బలవంతముచేయగా భార్య జానకికి ఆపరేషన్ చేసి ఆమెను కాపాడిన డాక్టర్ మనోహర్‌కు డాక్టర్ శాంతి వల్ల మారిన తన వైవాహిక జీవితం గుర్తు కొస్తుంది. తన జీవితం తనవారి ఉన్నతికి పునాది కావాలని అనుకొన్న శాంతి, వాళ్ళ అవహేళనలకు గురౌతుంది. మనోహర్‌ను అపార్థం చేసుకొన్నానని బాధపడి, అతనికి క్షమాపణలు చెప్పుకోటానికివాళ్ల ఇంటికి వెళ్తుంది.

అడిగిన తర్వాత, అధిక చొరవ తీసుకున్నానేమోనని తనను తనే తిట్టుకుంది

"ఆమె ఇంట్లో వున్నా వూళ్ళో లేనట్టే లెక్క" మెల్లగా నవ్వుతూ అన్నాడు మనోహర్.

"అంటే?" అర్థంగాని దానిలా చూసింది.

"వంటిల్లు, డైనింగ్ హాలే ఆమెకు పొద్దుటి నుండి రాత్రి వరకు నివాస మందిరాలు. ఈ సమయంలో ఆమె చాలా బిజీగా వుంటుంది."

"అయితే నేనామెను చూడలేనన్న మాట."

నవ్వాడు మనోహర్.

"దీని కంత బాధ పడడ మెందుకు? ఆమెను చూడాలనుకుంటే తప్పకుండా చూడవచ్చు. పిలుచుకొస్తా నుండండి." అని అతడు లోపలికి వెళ్ళబోతుంటే, "ఆమెనెందుకు ఇబ్బంది పెట్టడం, నేనే వస్తాను." అంటూ అతడి వెంట నడిచింది.

మనోహర్ వంటింట్లోకి అడుగు పెడుతుండగా ధన ధన మంటూ ప్లేట్లు పెడుతున్న శబ్దంతో పాటు "అబ్బ నీ కతి నాజూకుతనం యెక్కువయింది. ఇందాక వాళ్ళకు కాఫీలిచ్చి రమ్మన్నావు, ఇప్పుడు ప్లేట్లు పెట్టమన్నావు. ఇంక రెండు రోజులుపోతే వంట చెయ్యమంటావు." అంటూ కస్సుమంటున్న సుమిత్ర మాటలు వినిపించి ఆగిపోయాడు.

"యేమమ్మగారూ, ఇంకా చెయ్యడం కాలేదా? నీవు చేసే లోపల స్కూలు వదిలేస్తారు గూడా." అంటూ విసురుగా వదిన దగ్గరికి వెళ్ళబోతున్న సుమిత్ర గుమ్మంలో కపిపించిన వాళ్ళను చూసి చేష్టలుడిగి నిల్చుండి పోయింది.

"యేం, ఇంకా మీ వదిన టిఫిన్ చెయ్యలేదా ?" మనోహర్ గొంతు తీవ్రంగా పలగ్గానే, అంతవరకు స్టౌవైపు నుండి దృష్టి కూడా మరల్చని జానకి తిరిగి చూసింది.

అన్నయ్య అలా అడిగేసరికి అతడి వెంట క్రొత్త మనిషి వుందన్న జంకు పోయిన సుస్మిత ముఖంలో మళ్ళీ కోపం చోటు చేసుకుంది

"ఆవిడగారి దెప్పుడే అయ్యేల లేదు..." ఇంకా యేదో అనబోతుండగ "సుస్మితా" అంటూ గర్జించింది జానకి.

"కాస్త అలస్యానికంత చిరాకు పడితే యెలా ?" పిలిచినంత దురుసుగా ఆ మాటలనలేకపోయినా ఆ ఇల్లాలి ఓర్పును ఆశ్చర్యంగా చూస్తున్న శాంతి కండ్లు మూసి తెరిచే లోగా మనోహర్ అక్కడికి వెళ్ళడం, జానకి చెంప ఛెళ్ళుమనిపించడం జరిగేసరికి చిత్తరపోయింది.

"యేమిటీ దారుణం ?" మనసులో అనుకున్న మాటలు పైకే అనేసింది భయంగా.

పూరీ లొత్తుతున్న కర్రను వదిలి లేచి బొమ్మలా నిల్చున్న జానకి వైపు చూడలేక పోయింది.

అతి బలహీనంగా వున్న ఆమె చక్రాల్లాంటి కండ్లలో నీరూరడం అతడు గమనించలేదా? ఆమె మోములో దీనత్వం, నీరసం అతడ్ని కదలించలేదా? అన్నిటినీ మించి తన ప్రతి రూపాన్ని మోస్తున్న ఆమెను... యెంత ఘోరం !

అతడి చదువు సంస్కారం యేమై పోయాయి ?

పది మందికి డాక్టరుగ సలహాలిచ్చే అతడు గర్భవతైన భార్యను హింసించడమా !

సుస్మిత అక్కడి నుండి యెప్పుడో జారుకుంది.

"నాకీ రోజు బొత్తిగా ఒంట్లో బాగా లేదండి. అసలు లేవలేక పోయాను." దీనంగా అన్న ఆమె, తరతరాల స్త్రీకి ప్రతీక అనిపిస్తుంది.

ఇలా కన్నీళ్ళు కారుస్తూ వేడుకుంటూ, తన్నులు తింటూ అహంకారాన్ని భరించడం పాతివ్రత్య మనుకుంటున్నది స్త్రీ ! లేక నిజంగా చేతగానిదా ?

"చేతగాకపోతే యెందులోనైనా పడి చావక పోయావా ?"

"డాక్టర్" వినలేని శాంతి గట్టిగా అరిచింది.

"మీరు... మీరు..." ఆవేశం చల్లారగా మెల్లగా అంది. "మీరూ అతి సాధారణమైన మగవాళ్ళే నన్నమాట."

"కాదు అందుకే ఈ ఆవేశం." అని "కూర్చోండి" అంటూ పీట చూపించింది జానకి. ఇప్పుడు ఆమెను చూస్తుంటే అసలేం జరగలేదన్నంత ప్రశాంతంగా వుంది. "ఇదెలా సాధ్యం?" వింతగా చూస్తోంది శాంతి.

శాంతి మాటలు మనసును కెలుకుతుంటే అక్కడ నిలవలేని వాడిలా అక్కడి నుండి వెళ్ళిపోయాడు మనోహర్.

"మీరొక్కరే వంట చేస్తారా?" తడిపి వున్న గోధుమ పిండిని, కాస్త దూరంలో తరిగివున్న కూరలను చూస్తూ అడిగింది శాంతి.

"ఈ మాత్రం వంట యెందరు చెయ్యాలి?" అంది జానకి.

ఆమె పరిస్థితి అర్థమయింది శాంతికి.

విజయ్, స్వర్ణ వంటింట్లోకి వచ్చి "అరె, ఇక్కడున్నారా ఆంటీ, వెళ్ళిపోయారనుకున్నాం" అన్నారు.

"ఇక్కడే వుండిపోండమ్మా. మీ అమ్మగారు వరేవన్నారు. మరి మీరో !" నవ్వుతూ చూసింది.



"అమ్మకివ్వన్నైతే నాకూ ఇష్టమే" అంది స్వర్ణ.

"విజయ్ అంటికి కాఫీ ఇవ్వకుండా యెక్కడ కెళ్ళావు?" మందలింపుగా అంది జానకి.

"ఈరోజు పరీక్ష గదమ్మా, చదువుకుంటున్నాను. అత్త ఇచ్చిందిగా. అంతలో యేం అరిగిపోదులే" అన్న విజయ్ మాటల్లో కాస్త కోపం బాగా వుండడం గమనించింది శాంతి.

లలిత, సుమిత్ర ఈ మధ్యే స్కూల్లో టీచర్లుగా చేరారు. అప్పటి నుండి ఇదివరకు చేసే చిన్న చిన్న పనులు కూడా చెయ్యడం లేదు.

విజయ్, స్వర్ణకు టిఫిన్ పెడుతూ జానకి తనకు కూడా పెట్టబోతుంటే "వద్దండి" అని శాంతి అంటే "ఇప్పుడు తిన్నావాటితో, వాసిన వాటితోనే కడుపు నిండి పోయిందా?" అన్న ఆమె మాటలు శాంతిని కలత పరచగా యేం మాట్లాడాలో తెలియక ఆమె పెట్టిన పూరీ కూర గబ గబ తినేసింది.

తింటున్నంతసేపు పిల్లలేదో ఒకటి మాట్లాడుతునే వున్నారు. జానకి కూడా వాళ్ళతో మాట్లాడుతున్నది. పని చేస్తూనే

ప్రేమ పాశం

సుమిత్రగాని మరెవ్వరూ ఆ వైపు రాలేదు, క్రొత్తవ్యక్తి వున్నదనేమో!

టిఫిన్ తిన్న తర్వాత ఆమెకు సహాయపడాలని పూరీలొత్తబోగా "మీకెందుకు శ్రమ? ఒక్కరోజుతో అయిపోయే పని కాదుగా. కాకపోతే ఒకొక్కరోజు ఇలా జరుగుతుంటుంది" అని వారించింది జానకి.

పిల్లలు తినడం పూర్తయ్యేంతవరకుండి ఇంటికి బయలుదేరిన శాంతి హాల్లో కూర్చొని పేపరు చూస్తున్న మనోహర్‌కు "వెళ్ళొస్తా"నని చెప్పడం ఇష్టం లేకున్నా సభ్యత కాదనుకొని చెప్పి వడివడిగా బైటికి నడిచింది.

తనమీద కోపం, అసహ్యంతో అలా దూకుడుగా వెళ్ళిందని గ్రహించలేనంత అమాయకుడేం గాదు మనోహర్.

* * *

సాయంత్రం నాలుగ్గంటల వేళ, ఆరు మంది డాక్టర్లు, నలుగురు నర్సులు, వంట పెట్టేందుకు వంటవాళ్ళు ముగ్గురు, పని మనుషులిద్దరు, అవసర సామగ్రితో, బైలుదేరింది చిన్నబస్సు.

బస్సులో కూర్చున్న మనోహర్, శాంతి ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు. అతడి వదనంలో అనేక [illegible] తెరలు కనిపిస్తే ఆమె ముఖంలో అతడికి క్రోధ ఛాయలు, నిరక్ష్యత కనిపిస్తున్నాయి. కలిసి చటుక్కున విడిపోయిన చూపులు మళ్ళీ కలసుకోవాలని, యేదో చెప్పాలని తహతహ లాడుతున్నా బలవంతంగా నిగ్రహించుకొని ప్రక్కవాళ్ళతో మాట్లాడుతున్నారు.

నాలుగైదేళ్ళుగా ఒకచోట పనిచేస్తున్నా పరిచయం పెరగలేదు. కాని ప్రొద్దున వాళ్ళింటికి వెళ్ళిన తర్వాత శాంతికి అతనెంతో దగ్గరి వాడిలా తోస్తూ, తప్పుచేసిన అతణ్ణి దండించాలని పిస్తోంది. కండ్లముందు వుండి చెదరని జానకి రూపం అతడిపై కోపాన్నధికం చేస్తున్నది.

"అతడలా మాట్లాడినా, ప్రవర్తించినా నోరెత్తని ఆ యిల్లాలి అమాయకత నాసరా చేసుకొని ప్రతాపం చూపించడమా? ఆమె లాగే స్త్రీ అయిన తన చెల్లెళ్ళు ఒక్క మాట కూడా అనలేదే! అత్తగారింటో వారందర్నీ కూర్చో పెట్టి సేవ చెయ్యాలనే పురాతన తత్వమేమో ఈ డాక్టరు గారిది!" కసిగా అనుకుంది.

'అంత బాధలోనూ ఆమె మోమున నవ్వు విరిసిందంటే, తృప్తి వెలుగొందిం

దంటే... తన పిల్లలు! తనదనే అక్షంటో విచ్చి అవస్థల పడ్డా పరవాలేదన్న భావన! ఆమె పరిస్థితి నేనరైనా చూస్తే తప్పకుండా జాలిపడతారు సలహాలిస్తారు భర్త వొదిలెయ్యమన్న సలహా యెవరిదైనా అమలు జరిపేదో, ఇక ఆమెగతి అధోగతే.'

"కష్టమైనా సుఖమైనా, ఇక నీ ఇల్లిదే" అని అత్తగారింటికి పంపించే రోజున చెప్పే కన్నవారు, నిజంగానే ఆ వీడ దాటివస్తే అభిమానించరు. ఇక లోకం సంగతి సరేసరి. ఆడదాని పరిస్థితి ఎక్కడైనా కష్టమే. పొద్దు క్రుంగేవరకు బస్సులో మాట్లాడుతూ కూర్చున్నా మరోవైపు సాగుతున్న ఆలోచన్లను నివాస స్థావరం నుండి తాము క్యాంపు పెట్టే హాస్పిటలుకు వెళతుండగా ఆవేశంగా అతడి ముందుంచింది.

"మీకేం, మీరిలా హాయిగా వచ్చేశారు. ఆమె మీ మాటలను, చేతలను తలుచుకుంటూ..."

"యేడుస్తుంది. అంతకంటే యేం చెయ్యగలదు?" అతడన్న మాటలు ఆమెను మరింత వ్యధికి పరిచాయి.

"మీరెంత కఠినులు! యెదుటివారి నిసహాయస్థితి మనసును కరిగించకుంటే..."

"పూర్తి దుర్మార్గుడై వుండాలన్న మాట.' ఆమె నామాట పూర్తి చెయ్యనివ్వకుండా తనే అన్నాడు. అతడా మాట అంటున్నప్పుడు అతడి స్వరంలో వ్యధ తొంగి చూడడం గమనించిందామె.

"శాంతీ, చూసిన దాన్నిబట్టి పరిస్థితిని అంచనా వేసుకోడంలో పొరబాటు జరగవచ్చు."

"హాఁ మిమ్మల్ని మీరు సమర్థించుకోవాలన్న ప్రయత్నమది." అంది విరసంగా.

"మీరెలా అనుకున్నా నా కభ్యంతరం లేదు. చెప్పినా కొన్ని విషయాలెవరికీ అర్థంకావు."

"చెప్పకున్నా తెలుసుకోగలిగే నాటిని వినాలన్న కుతూహలం నాకు లేదు."

"శాంతీ, ఇకవదిలెయ్యండి ఆ విషయం. వ్యక్తిగత చర్చల కోసం మనం ఇక్కడికి రాలేదు."

శాంతి యేదో అనేలోగా వెనగ్గా వస్తున్న మిగతా డాక్టర్లు "డాక్టర్" అని పిలిచి వాళ్ళను కలుసుకోడంతో యేంమాట్లాడలేక పోయింది. పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ ముందుకు కదిలారంతా.

* * *

ఆ వూళ్ళో మనోహర్ అనుకున్నంత సులువుగా రోగులకు చికిత్స చేయలేక పోతున్నాడు. మొదటి రెండు రోజులు యే కొద్దిమంది మాత్రమో వచ్చి ట్రీట్మెంట్ తీసుకోడం చూసినతర్వాత తామిలా చేస్తే లాభంలేదనుకొని ఇంటింటికి వెళ్ళ నిశ్చయించాడు. క్యాంప్ చేసేచోట ఇద్దరు డాక్టర్లుండి, మిగతా నలుగురు ఆ గ్రామంలోనే గాకుండా, సమీప గ్రామాలను గూడా సందర్శిస్తేనే తమ రాక సాఫల్యమౌతుందని వారికి చెప్పాడు. కొందరు ప్రభుత్వోద్యోగులు గూడా అందుకు సహాయపడతామని చెప్పారు.

ఇంటింటికి వెళ్ళేవాళ్ళకు తాము చూడనివి, విననివి, తెలుసుకోలేని వెన్నో తెలుస్తున్నాయి.

"యేం మందుల్లే బాబూ, మా ప్రాణాన మమ్మల్ని బ్రతుకనియ్యి. ఇట్టా వూరికే ఇచ్చే మందులతో రోగాలు నయమౌతాయంటే, నమ్మేందుకు మేము పిచ్చివాళ్ళమా? వెర్రి వాళమా?". ఒక ఇంట్లో వృద్ధురాలు మనోహర్ లోపలికి అడుగు పెట్టి పెట్టకుండానే అంటే, అతడితో పాటు వెంట వచ్చిన శాంతి గూడా అవాక్కై పోయింది. నర్స్ మాత్రం ముందుకొచ్చి "రోగాలతో నాశనమై పోతున్నారని జాలిపడి మేము వస్తే, మందులు తీసుకొని బాగుపడక పోవడం మీ ఖర్మ" అని వెనుదిరుగుతూ "రండి డాక్టర్. వెళ్ళిపోదాం" అంటూ ముందు కెళ్ళబోతున్న ఆమె "నర్స్" అన్న మనోహర్ కేకతో తక్కున ఆగిపోయింది.


"మనం వచ్చింది వైద్యం చెయ్యడానికని మరవవద్దు." అని ఆ వృద్ధురాలి వైపు చూశాడు.

"చూడమ్మా. వూరికే మందు లెందుకిస్తారు? ప్రజల దగ్గరనుండి ఏదో ఒక రకంగా వసూలు చేసిన డబ్బును తిరిగి వాళ్ళ కోసమే ఖర్చు పెడతుంది ప్రభుత్వం. ఆరోగ్యం చాలా ముఖ్యమైనది. ఇలాంటి అనుమానాలతో మందులు తీసుకోకుండా చచ్చిపోవడం అన్యాయం." నచ్చ చెప్పే ధోరణిలో అన్నాడు.

"ఏందయ్యా, మహా సెప్తున్నావు? క్రిందటేడు నా మనుమడికి జ్వరం వచ్చి ఆసుపత్రికి తీసుకెళితే నాలుగు రోజులు రంగునీళ్ళు పోసి, అయిదో రోజు తగ్గలేదేమిటయ్యా అని అడిగితే, తేరగా వచ్చే మందులతో రోగాలు పోతాయా ముసలమ్మా? అని పరిహసించాడా డాక్టరయ్య. ఇక నీ మాటలు నమ్ముతానా? ఇక వెళ్ళండి బాబూ."

మనోహర్ కేం చెప్పాలో పాలు పోవడం లేదు. నిజాని కామె అనుభవం యెవరేం చెప్పినా నమ్మనిస్తుందా?

"మేము పట్నం వెళ్ళాలనుకుంటున్నాము. మీకెందుకనవసర శ్రమ? వెళ్ళి రండి." ఆ వృద్ధురాలి మాటలు వినలేనేమో ఆమె కోడలు వచ్చింది.



ప్రేమ పాశం

యెదురుగా మంచం మీద, చాపమీద నీరసంగా పడుకొనివున్న పిల్లలు తమ వ్యాప్తికే ఛాలెంజ్ అన్నట్టు కనిపిస్తున్నారు శాంతికి, మనోహర్‌కి.

వీళ్ళ మాటలు విని వెళ్ళిపోతే వారి అభిప్రాయం బాగా ప్రచారంలోకి వస్తుంది. దానివల్ల యెందరో జనం మృత్యువు నోట పడతారు. ఇప్పుడు తమ కర్తవ్యం మందు లివ్వడమే కాదు, వాళ్ళకు నమ్మకం గలిగేలా చెయ్యాలి గూడా.

"ఆ డాక్టరు మందు ల్లేక అలా అన్నాడేమో! మా దగ్గర చాలా మందులున్నాయి. వాటన్నిటినీ మీ కివ్వమని హైదరాబాదు హాస్పిటల్ వాళ్ళే మమ్మల్ని ఇక్కడికి పంపించారు." సౌమ్యంగా చెప్పాడు మనోహర్.

"వాలి న్యమంగా, మీరివ్వదలుచుకుంటే యెవరికైనా ఇచ్చుకోండి. మాకక్కర్లేదు" కోపంగా అంది వృద్ధురాలు.

"అవ్వా, యేమిటి నీ మూర్ఖత్వం" అని మంచంమీద పడుకున్న పిల్లవాడివైపు చూశాడు.

"ఆ పిల్లాడికి మందివ్వడం ఆలస్యమైతే బ్రతుకుతాడనుకున్నావా?"

అత్తాకోడళ్ళిద్దరూ భయంగా చూశారు.

"ఇన్నాళ్ళు నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు అందరూ కోలుకుంటారనుకొని అజ్ఞానంతో మందివ్వకుండా వాళ్ళని చంపేస్తున్నారు. మీరు పట్నం వెళ్ళి చూపించుకోండి. కాని అంతవరకు వాడికేం గాకుండా మందివ్వడం అవసరం" అని గట్టిగా చెప్పి, వారు అడ్డుపడ్డా ఆగేది లేదన్నట్టు చరచర నడిచి ఆ పిల్లాడి దగ్గరకు వచ్చాడు. శాంతి బొమ్మలా నిల్చొని చూస్తున్నది.

అతడు ఆ వృద్ధురాలివైపుగాని, కోడలు వైపుగాని చూడకుండా పిల్లల్ని పరీక్ష చేశాడు. నర్సుకు వాళ్ళిద్దరికీ ఇంజక్షన్ చెయ్యమని చెప్పి, ట్యాబ్లెట్స్, క్యాప్సిల్స్ ఇచ్చాడు.

"తగ్గుతుందంటారా?" అంతవరకు మౌనంగా వున్న తల్లి దిగులుగా అడిగింది.

"నమ్మకం లేనప్పుడు అడగడమెందుకు? పట్నంలో డాక్టర్ని అడగండి." అంటూ రెండు అడుగులు ముందుకు వచ్చి, ఆగి వాళ్ళవైపు చూడకుండానే "మీరా మందులు వాడితే రెండు ప్రొద్దుటికే మీ పిల్లలు వుత్సాహంగా వుంటారు. కాదంటే దైవేచ్ఛ యెలా వుంటుందో?" అన్నాను.

ఆ తర్వాత వెళ్ళిన రెండు మూడిళ్ళలో గూడా అలాంటి పరిస్థితినే యెదుర్కొని మొండిగా వైద్యం చేయాల్సి వచ్చింది.

ఒక ఇంట్లో వున్న తల్లి, దండ్రీ, బిడ్డలు నలుగురూ జ్వరంతో బాధ పడుతున్నా మందు మింగేందుకు భయపడుతున్నారు.

"ఈ విషజ్వరం యెప్పుడో మింగుతుందని ఆ కలీ మందులు మింగి ఇప్పుడే చావమంటారా? దేవుడు తీసుకెళ్ళి నప్పుడే వెళతాం మాకా మందుల వద్దు" అంటూ గోల పెట్టారు.

మనుష్యులిలా అనుకోవల్సి రావడం చింత ఘోరం! ప్రాణంపోసే మందులను సైతం నమ్మలేక పోవడం వీరి అజ్ఞానం కాదు. మానవత మరచిన కొందరి స్వార్థ పరత్వం. వాళ్ళ దగడానికి ప్రాణాలు బలైనా పరవా లేదన్నంత స్వార్థం

"ఇవి కల్తీ మందులు కావు" చివరి కెలాగో గొంతు పెగల్చుకొని అన్నాడు.

"అవి మీకెలా తెలుస్తుంది? అవి మింగి మేము చచ్చిన తర్వాత పరిక్ష చేస్తేనే తెలిసేది."

'అతడి మాటలకేం చెప్పాలి?' ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు మనోహర్, శాంతి.

"ఇవి ఇక్కడ వ్యాపించిన విషజ్వరాల కోసం ప్రత్యేకంగా డాక్టర్లు దగ్గరుండి తయారు చెయించారు. వీటివల ప్రమాదం జరగదు" నమ్మకంగా చెప్పింది శాంతి.

"యెవ్వరైనా అన్ని మందులను ప్రమాదంగా భావిస్తే బ్రతకడం కష్టం. మీకు సహాయ పడాలనివచ్చిన మేము, మీచేయూత లేకపోతే ఏం చెయ్యగలం? మీరనుకున్నట్టు మందులన్నీ ప్రమాదమని తలుస్తే ఇందరు డాక్టర్లెందు కుంటారు? నిమిషానికో మందు నెందుకు కనిపెడతారు? ప్రమాదం జరిగినది అబద్ధమని కాదు. కాని ఆ భయంతో ఇప్పుడు చేజేతులారా మృత్యువు నాహ్వానించ

ఒలింపిక్ జ్యోతిమార్గం

ఖచ్చితంగా జూలై 5వ తేదీ మధ్యాహ్నం మాల్డెవియాలోని ల్యూపెని గ్రామ సమీపంలోని ప్రుత్ నది వంతెనపై సుప్రసిద్ధ సోవియట్ క్రీడాకారుడు యీ జ్యోతిని స్వీకరిస్తారు. తదాది యీ జ్యోతి సోవియట్ భూభాగంలో 2.300 కిలోమీటర్లు పయనించి 22వ ఒలింపిక్ పోటీల క్రీడాంగణానికి, మాస్కోకు చేరుతుంది.

1928 లో ఆమ్‌స్టర్ డామ్‌లో తొలిసారిగా వెలిగిన ఒలింపిక్ జ్యోతి, ఒలింపిక్ క్రీడలు జరిగిన నగరాలన్నింటా వెలిగింది. 1980 లో ప్రారంభమయ్యే ఒలింపిక్ జ్యోతి యాత్ర పూర్వంలాగే ఒలింపిక్ ఉద్యమ ఆశయాలకు - సాధ్యమైనంత మంది ఎక్కువ ప్రజలను క్రీడాకార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి, రాజ్యాల మధ్య, శాంతి, స్నేహాల పటిష్టతకూ ఉద్దేశించిన ఆశయాలకు అనుగుణ్యంగా సాగుతుంది.

1980 జూలై 18 వ తేదీన ఒలింపిక్ జ్యోతి మాస్కో చేరుతుంది.

ఖచ్చితంగా మరో సంవత్సరంలో ఒలింపిక్ జ్యోతి సోవియట్ సరిహద్దును చేరి పయనం ప్రారంభిస్తుంది. సంప్రదాయానుసారం 1980 జూన్ 19వ తేదీన ప్రాచీన ఒలింపియాలో జరిగేఉత్సవంలో సూర్యకిరణాలతో ఒలింపిక్ జ్యోతిని వెలిగించడం జరగుతుంది. ఈ ఒలింపిక్ జ్యోతిని కొనివచ్చే క్రీడా కారుల గ్రీస్ భూభాగంపై 1136 కిలోమీటర్లు, బల్గేరియా భూభాగంపై 865 కిలోమీటర్లు, రుమేనియా రహదార్లపై 577 కిలోమీటర్లు పయనిస్తారు.



మా ఊరిలోని స్త్రీలంతా
ఈ సరికొత్త డిటర్జెంట్ సబ్బు బిళ్ళ
గురించే ప్రస్తావిస్తున్నారు
భారతావనిలో తయారుచేయబడే డిటర్జెంట్ సబ్బులలో స్కోర్ డిటర్జెంట్ సబ్బు బిళ్ళ విశిష్ట మైనది. ఇంత విశిష్టవంతమైన నీలిరంగు డిటర్జెంట్ సబ్బు బిళ్ళ లోగడ మీకు పరిచయం చేయబడలేదు. మురికిని
ఇదే లేటెస్ట్ స్కోర్..!
LATEST
Score
BLUE DETERGENT CAKE
• స్కోర్ అత్యధికంగా ఆటిరాగలదు. నేడే కొనండి! వాడి చూడండి!!
కేరళ స్టేట్ డిటర్జెంట్స్ & కెమికల్స్ లిమిటెడ్ (ఒక ప్రభుత్వ సంస్థ)

ప్రేమ పాశం

వద్దంటున్నారు'' అనునయంగా చెప్పి ఆ కుటుంబంలో వారందరిచేత మందులు మింగించింది.

''శాంతి, మీలో యింత ఓర్పు ఉన్నదని అనుకోలేదు,'' ఆ రాత్రి భోజనాలయ్యాక ఆరుబయట, ఆమె ఎదురుగా వున్నకుర్చీలో కూర్చుంటూ అన్నాడు మనోహర్.

మిగతా నలుగురు డాక్టర్లు పేకాటలో నిమగ్నమయ్యారు. నర్సులు ఆ రోజు వాళ్ళ అనుభవాల గురించే మాట్లాడుకుంటున్నారు, వాళ్ళకు కొద్ది దూరంలో కూర్చొని.

ఏదో మ్యాగజైన్ చూస్తున్న శాంతి ''తెలియని వాళ్ళకు, మానవత్వం వున్న వాళ్ళకు చెప్పడం కష్టంగాదు. కాని చదువుకొని మూర్ఖంగా ప్రవర్తించే వాళ్ళకు...'' మ్యాగజైన్ మడిచి క్రింద పెట్టి ''యెలా చెప్పాలో తెలియదు'' అంది.

''శాంతి'' ఆ మాటలు తన నుద్దేశించి అన్నవేనని తెలిసి ఖిన్నుడయ్యాడు.

''మీలో శాసించే గుణం వుందని ఈరోజు మరోసారి నిరూపించుకున్నారు.''

''యెలా ?'' అన్నట్లు చూశాడతడు.

''ప్రొద్దున ఆ ముసలావిడను, ఆమె కోడల్ని అదిరించి వైద్యం చేశారు ...'' వేరుమారోపిస్తున్న దానిలా అంది.

''ఓహో అదా !'' తెలిగ్గా గాలి పీల్చుకున్నాడు.

''అలా చెయ్యడం తప్పనిసరి లేకపోతే ఆ పిల్లల్ని వాళ్ళు సిటీకి తీసుకెళితే వాళ్ళకు అవసర సమయంలో సక్రమమైన వైద్యం జరుగుతుందా ? అంతంత ఖరీదులు పెట్టి మందులు కొనగలరా ? అవి చెప్పి మనం వారి నెందుకు బాధ పెట్టడం ? నేను ఆకాపేపు వాళ్ళచేత దుర్మార్గుణ్ణనిపించుకున్నా నష్టంలేదు...'' అంటున్న అతడి వైపు కండ్లార్పకుండా చూస్తున్నది. పున్నమి వెన్నెలలో అతడి కండ్లు తృప్తితో వెలుగొందడం గమనించింది. అతడి వదనం, అతడిహృదయం నిష్కల్మషమైనదని చాటి చెబుతున్నట్లు అతి ప్రశాంతంగా కనిపిస్తోంది.

''మనుష్యులలో మార్పు వచ్చిన మాట నిజమే. కాని ఆ మార్పు చెడుకే యెక్కువ దోహదం చేస్తుండడం వల్లనే ఈనాడు ఈ పల్లెలో మన కిలాంటి సమస్యలు వచ్చాయి.''

త్యా ం లో

సుదూర తీరాలు

సీరియల్


''డాక్టర్...'' అతడి వైపు తదేకంగా చూస్తూ అంది. ''ఇంతగా ఆలోచించే మీరు... మీ వ్యక్తిగత విషయాలలో జోక్యం గలిగించు కుంటున్నావనుకోకండి. నేను... నేను... జానకిదేవిగారిని మరిచిపోలేను.'' అంది తొందర తొందరగా.

''శాంతి! అందరికీ అందరూ అర్థం కారు. జానకి నన్ను బాగా అర్థం చేసుకున్న ఇల్లాలు.'' కాస్త ముందుకు జరిగి తలను కుర్చీ కానుకొని ఆకాశం వైపు చూస్తూ అన్నాడు.

''అందుకే ఆమె కంత గొప్ప జీవితాన్ని ప్రసాదించారు.'' వెక్కిరింతగా అంది.

''శాంతి! ఎంత సన్నిహితులైనా ఒకరి బ్రతుకు నొకరు మలచలేరు. జానకి చేసిన తప్పు తనను తాను చిన్నబుచ్చుకోడం, అనువుగానిచోట అతి మంచిని ప్రదర్శించడం...'' జాబిల్లివంక చూస్తూ చెప్తున్న అతడి తీరు తనలో వ్యాకులం దాచుకోలేక వెళ్ళగ్రక్కుతున్నట్లుంటే, శ్రద్ధగా వింటోంది శాంతి.

(ఇంకా వుంది)



టైమెంతవుతుంది?

కె.వి.యల్. నరసింహశాస్త్రి

నన్ను వెర్రివాడను కోనివ్వండి, పిచ్చివాడనుకో నివ్వండి, చాదస్తంగా నవ్వుకోనియ్యండి, ఎవరైనా 'నీ జీవితాశయం ఏమిట'ని అడిగితే (అడక్కపోయినా) 'వాచీ కొనుక్కొని, చేతికి అలంకరించు కోవడం' అని ఠక్కున చెప్పేవాణ్ణి!

చిన్నప్పటి నుంచి నాకు వాచీ అంటే వింతో ఇష్టం. ఏ నాటికైనా వాచీ కొనుక్కోవాలనే పట్టుదల అంతరాంతరాల్లో ఉంది. కార్యరూపం దాల్చడానికి తైలం ... అదే డబ్బు కావద్దూ.

నాబోటి వాడికి వాచీ ఉండటం నిజంగా పెద్ద లగ్జరీ. అవునండీ... హైస్కూలు దాటి చదువుకోడానికి మా ఆదాయం అనుమతించలేదు. రెండేళ్ళు చిల్లర పనులు చేశాక ఓ ఫ్యాక్టరీ తాలూకు ఆఫీసులో గుమాస్తా నయ్యాను, మూట యాభై రూపాయల జీతంతో.

ఐదు రూపాయలు నాకోసం ఉంచుకున్నా ... అవీ నెలాఖర్లో బయటకు వచ్చేస్తుంటాయి.

కృష్ణానది నీలినీళ్ళంటే నాకు ప్రాణం. ఆ నీళ్ళ ఒరవడిలో కనిపించే ప్రకృతి నాట్యానికి పరవశించి పోతుంటాను. నా మనోవాంఛను అర్థం చేసుకుని, ఆశీర్వదించే కృష్ణవేణమ్మ అమృత హృదయం నాకు ఊపిరి. కృష్ణాతీరాన నివసిస్తూ, కృష్ణ నీటిని ఒంట బట్టించుకునే అదృష్టం కలిగినందుకు పొంగిపోతుంటాను. జాను తెలుగును ఓంకారపు సొంపుని తనలో నింపుకన్న స్వర్గీయ మల్లాది రామకృష్ణ శాస్త్రిగారి 'కృష్ణాతీరం' నవల ఎంతో ప్రయత్నం మీద కొనుక్కొని పదిలపరచుకున్నాను. కృష్ణాతీరానికి వెళ్ళి, ఆ పరవళ్ళని అలా చూస్తూ మైమరచి పోతుంటాను. అలా జరక్కపోతే ఏదో వెలితి...

వాచీ కొనుక్కోవటం కోసం, 'వాచీనిధి' పేరిట ఒక ఫండ్‌ని ఏర్పాటు చేసుకున్నాను. నాబోటి చిరుద్యోగుల జీ(వి)తాల్లో మిగులుండట మనేది మిధ్య! అయినా ఎలాగోలా రెండో, మూడో వేస్తుండే వాణ్ణి! ఏభయ్యో అరవయ్యో కాగానే కంఠంమీద కత్తిలాగ ఏదో అవసరం వచ్చిపడేది. నిధి నుంచి తీయక మరో దారుండేది కాదు. మళ్ళీ వీలు చూసుకుని నిధిని నింపుతూండేవాణ్ణి!

ఆఫీసులో అందరికీ వాచీ ఉన్నా నాకే లేదు. దారిలో ఎవరన్నా టైమడిగితే, స్టయిల్‌గా వాచీవంక చూస్తూ టైమూ... టైమూ... అని ఎప్పుడు చెబుతానా అని కలలు కంటున్నాను. మన దోపిడీ సమాజంలో టైము చెప్పేవాళ్ళకన్నా, అడిగేవాళ్ళే ఎక్కువ కదా!

రోజులు గడుస్తున్నాయి. వాచీ నిధి పెరుగుతూ, తరుగుతూ వస్తోంది. మా ఆఫీసులో కొత్తగా టైపిస్టుని వేసుకున్నారు. ఆ అమ్మాయి ఆఫీసులోకి అడుగు పెట్టగానే ఆ అమ్మాయి చేతివంక చూశాను గాజులే ఉన్నాయి. అమ్మయ్య. వాచీలేదు!! నాకు తోడు దొరికిం దనుకున్నాను. కానీ ఉద్యోగంలో చేరిన ఐదో రోజున ఆ సుజాత... అదే టైపిస్టు...వాచీ పెట్టుకుని వచ్చింది. ఆరోజు నుండి రోజూ పెట్టుకుని వస్తోంది. దబ్బపండులాంటి చేతిమీద మెరుస్తూ ఆ వాచీ! నేను మళ్ళీ ఒంటరివాడి నయిపోయాను.

సుజాత సీటు నా పక్కనే. ఆమె ఎడమ చెయ్యి నాకు అతి సమీపంలో ఉండేది. అందువల్ల ఆమెకు, నాకు నష్టమేమీలేదు. అయితే ఆ చేతికి వాచీ ఉండేది. అదీ బాధ.

సుజాత టైపు చేస్తుంటే ఆ చేతివంక చూస్తుండే వాడిని, పని కూడా మానుకుని. సుతారంగా వేళ్ళు టైపు అక్షరాలను నొక్కుతుంటే, వాచీ కింద నరాలు లయగా కదులుతుండేవి. ఆ సుందర దృశ్యాన్ని చూస్తుంటే... మహదానందంగా ఉండేది ... లోపల బాధగానూ ఉండేది.

ఓ రోజున సుజాత నడిగాను; "ఏమండీ ఈ వాచీ మీ స్వంతమేనా, లేక..."

"నాది కాదండి. మా అక్కది. మా బావ దానికి కొత్త వాచీ కొనిపెట్టారు. ఇది నాకిచ్చేసింది. ఏం, అలా అడిగారు?"

"అబ్బే, ఏంలేదండీ, ఊరికినే..."

"నాకు తెలిసింది లెండి... మీ జీవితాశయం వాచీ కొనుక్కోవటమటగా...విష్ యు బెస్టాఫ్ లక్..." అంది సుజాత నవ్వుతూ.

అవాక్కైపోయాను. సుజాతకూ తెలిసిపోయిందీ? అవును. తెలియదూ! ప్రతివాడి దగ్గరా, 'వాచీ ఏనాటికైనా కొనుక్కోవాలండి, కొనుక్కుంటానండీ' అంటూ వాగనాయె!

కాలం తనలో రెండేళ్ళని ఇముడ్చుకుంది. నేను కృష్ణాతీరాన విహరిస్తూ, ఆ నీలి నీళ్ళలోకి చూస్తూ, వాచీ గురించి కలలు కంటూ గడుపుతున్నాను. నా మనసు ఆరాటాన్ని అర్థం చేసుకున్నట్టు అలలు నవ్వుతుండేవి.

మా వాళ్ళ పోరుతో పెళ్ళి చేసుకున్నాను. రాజ్యం కాపురానికొచ్చింది. మాకు మల్లే వాళ్ళదీ సామాన్య కుటుంబం కావటంవల్ల చాలా పొదుపుగా ఉండేది. నా ఆశయం శోభనం నాడే చెప్పేశానేమో, వాచీ నిధిని ఓ కంట కనిపెడుతుండేది రాజ్యం.

రాజ్యం నా జీవితంలో ప్రవేశించిన వేళా విశేషం ఏమోగాని, నా సీటు మారింది. నేను పుచ్చుకునే జీతం యాభై రూపాయలు

పెరిగింది. ఆర్నెల్లు తిరక్కుండానే మరో పాతిక పెరిగింది. అంతా రాజ్యం అదృష్టం. వాచీనిధి పుష్టిగా ఉంది.

నాకు ధైర్యం వచ్చింది. నా ఆశ, అడియాస కాదు. కలలు కల్లలై పోవు. చేతికి వాచీ పెట్టుకుంటాను. టైమెంతండీ. టైమూ... టైమూ...

*　　*　　*

ఓ రోజు పొద్దున్నే రాజ్యం భళ్ళు భళ్ళుమని కక్కుకుంది. కంగారు పడి వాచీ నిధీ కక్కుకుంది. 'కంగ్రాట్యులేషన్స్' అంటూ డాక్టరు తండ్రి కాబోతున్నానని చెప్పింది. మా యింటోకి మరో మెంబరు!

ఈ గొడవల్లో వాచీనిధి అశ్రద్ధకు గురయ్యింది. మందులూ, అవీ కొనడంతో అవకాశమే ఉండేది కాదు.

రాజ్యం మగపిల్లాణ్ణి ప్రసవించింది. ఈ సందర్భంలో కూడా ఆ తలి బిడ్డల అదృష్టంగా, నా జీతం మరి పాతిక రూపాయలు పెరిగింది.

పిల్లాడికి రమణ అని పేరు పెట్టాము. నా వాచీ నిధికి ప్రాణం వచ్చి ఊపిరిపోసుకోసాగింది. రాజ్యం, నేనూ పంతాలుగా వాచీ నిధిని పెంచుతున్నాం. వాచీ నిధి నూట యాభై రూపాయలు దాటింది.

ఓ రోజున సూపర్ బజారు కెళ్ళి వాచీలన్నీచూసి వచ్చాను. నీలంరంగు డయల్ ఉన్న వాచీ నా కెంతగానో నచ్చింది. దాని ధర రెండు వందల యాభై రూపాయలు.

నాతోపాటు కృష్ణాతీర విహారానికి రాజ్యం కూడ వచ్చేది. అంతకు ముందు ఒకరి నొకరు తెలియని జీవిత భాగస్వాముల ఇష్టా యిష్టాలు ఒక్కటే కావటం విచిత్రం కాదూ? విచిత్ర మేమిటి, వరం!

*　　*　　*

కృష్ణవేణీనది తరంగాలపై పున్నమి చంద్రుడు పరావర్తించి ప్రకాశిస్తున్నాడు. కొంచెం దూరంలో ఇసుకపై నేను, రాజ్యం, రమణ ఉన్నాము. మేమూ ఆనంద పరవశంలో తేలిపోతున్నాం సరిగ్గా ఆ పున్నమికి వాచీ నిధి రెండువందల నాభై రూపాయలయింది.

చిన్నప్పటినుంచి ఎన్నికలలు కన్నాను? వాచీ పెట్టుకోవాలని నా ఎడమ చేయి ఉవ్విళ్ళూరగా, ఆ చేతిని ముందుగా రాజ్యం పట్టుకుంది. వింతతనం తెచ్చింది. మా

టైమెంత అయింది?

జీవితంలోకి రమణ వచ్చాడు. వాడువచ్చి మూడేళ్ళయింది కూడాను.

ఈనాటికి నాకలలు పంటకొచ్చాయి.

మర్నాడు—

ఆఫీసుకి సెలవు పెట్టాను. దాదాపు పుట్టినరోజంత హడావిడీ చేసింది నా ఆవిడ. నా కిష్టమైన పులిహోర చేసింది. పులిహోర చెయ్యటంలో రాజ్యం ఎక్స్‌పర్ట్!

మధ్యాహ్నం మూడయింది.

'రమణేడి' అనడిగాను, రాజ్యాన్ని.

'పక్కింటికెళ్ళాడు' చెప్పింది రాజ్యం.

"నాడు-నేడు"

నాడు—

అందాల రెమ్మ - అపరంజి బొమ్మ
కలల అలలపై తేలిరాగా -
కళతో స్వాగతం పలికాను
మనోమందిరంలో ప్రతిష్ఠించాను
అనురాగ-ప్రేమ పరాగ సుమాలతో
అర్చన చేశాను
హృదయనీరాంజనాలతో జీవితాన్నే
హారతి పట్టాను.

నేడు -

నా కలలన్నీ కల్లలు చేసి
కళ్ళలో కన్నీరు నింపి
మనసును వక్కలు చేసి
హృదయజ్యోతిని ఆర్పి చీకటి గావించి
దేవుడు లేని గుడిలా
మనసులేని హృదయాన్ని మిగిల్చి-రగిల్చి
జీవితాన్ని స్మశానవాటిక చేసి
వెళ్ళి పోయిందా శిలా ప్రతిమ.

—మదపనూరి సుబ్రమణ్యం.

ఈలోగా వాడు రానే వచ్చాడు. వాడి చేతికి వాచీ ఉంది. పక్కాయన వాచీ కదూ అది?

మా పక్క వాటాలో ఉన్న దంపతులకి పిల్లల్లేరు. మా రమణ వాళ్ళకి అభిమాన పుత్రుడు.

ఆయన కొత్తగా వాచీ కొన్నాడు చాలా బావుంది. ఆ వాచీ పెట్టుకుని రమణ అటూ ఇటూ తిరిగేస్తున్నాడు. వాడి అదృష్టమూ అది?

"నానా, దీల్లో ఏముంటుంది? చిన్నదిలా టిక్కు టిక్కు మంటూ ఉంటుంది" అనడిగాడు రమణ, నాకు చూపిస్తూ.

"దాంట్లో చిన్న పక్షి ఉంటుందిరా. భలే ఉంటుందిలే. అదే టక్కు టక్కు మంటుంది" అని చెప్పాను సరదాగా. వాచీ పట్ల నాకున్న ఆకర్షణ అలా చెప్పించిందేమో!

బజారెడదామని తయారయ్యాం.

'రమణా' అని పిలుస్తూ వరండాలోకి వచ్చాను. వెనకాల రాజ్యం వచ్చింది.

రమణ అటు తిరిగి ఉన్నాడు. చేతిలో రాయి పెట్టి కొడుతున్నాడు

దగ్గర కెళ్ళి చూద్దుము కదా, వాచీ పచ్చడిపచ్చడై ఉంది!!

"నానా, దీన్లో పక్షిలేదు" అన్నాడు, రమణ అమాయకంగా చూస్తూ.

"వెధవా..." అంటూ వాణ్ణి రెండు వడ్డించింది రాజ్యం. వాడు రాగాలాపన ప్రారంభించాడు.

రమణ ఏడుపు విన్నారు కాబోలు, పక్క వాటా దంపతులు వచ్చారు

తలొంచుకుంది రాజ్యం, తప్పంతా తన దయినట్టు. ఎవరిది తప్పు?

ఖరీదైన వస్తువు చిన్న పిల్లాడి కిచ్చిన వాళ్ళదా?

పక్షి ఉందని పసివాడిలో ఉత్సుకత రేపిన నాదా?

ఆ చిన్ని పక్షిని చూడాలని బద్దలు కొట్టిన రమణదా?

ఎవర్ని ఏమనాలి?


మౌనంగా ఊరుకుండిపోయాము.

తర్వాత—

రెండు వందల నాభైకి మరో ఇరవై చేర్చి, మా పక్కవారికున్న వాచీ లాంటిది కొని వారికిచ్చేశాను.

రమణ చేతిలో పచ్చడి అయిన వాచీ పరికరాల్ని రిపేరింగ్ షాపులో అమ్మగా పాతిక రూపాయిలు వచ్చాయి. వాటిని వాచీ నిధిలో పడేశాను.

మళ్ళీ నెల నెలా వాచీ నిధిని పోషిస్తూ ...కలలు కంటూ...కృష్ణా తీర విహారం... అశల శిఖరాలపై అందని అందమైన వాచీ ... టైమెంతయిందండీ... టైమూ ... టైమూ...? అంటూ అడగటం ... ●


అందరికి అందుబాటులో వుండే ఎమల్షన్ పెయింట్
asian paints
SUPER
DECOPLAST
ఇంటా,
బయటా
రంగుల శోభ
ఏషియన్ పెయింట్స్
సూపర్
డెకోప్లాస్ట్
Adroit - 1718 TEL

(గత సంచిక తరువాయి)


ఆసమయమున సైంధవుడు ద్రౌపదిని రథము నుండి దిగవిడిచి ప్రాణభయముతో పారిపోయెను.....
దేవీ! రథంలోకి రా. మహర్షి దేవా మీరు కూడా
ద్రౌపదిని ధౌమ్య మహర్షులను ధర్మరాజు తన రథంలోకి ఎక్కించుకొన్నాడు....
3-65 455
అన్నా! భీమసేనా! సైంధవుడు ద్రౌపదిని వదలిపెట్టి పారిపోయినాడు.. అనవసరంగా సైనికుల సంహరింపకు....
ఆ! పారిపోయినాడా వెరికి పంద. ఆ పాపాత్ముని పారిపోనివ్వను మా. ఎటు పోయినాడు? చెప్పు?
అన్నయ్యా! మీరందరు ఆశ్రమమునకు వెళ్ళండి. నేను అర్జునుడు ఆ సైంధవాధముని సంహరించి వస్తాము..
3-66 456
భీమసేనా! సోదరి దుస్సలను దలంచియైనను వానిని సంహరింపకూడదు. ఒక తప్పు కాయవలెను.
నాథా! ఆపాపిపై కృపచూప పనిలేదు మీరు వానిని జంపి నాకానందము కలిగింపుడు........
3-67 457
భీమార్జునులు రథంబులురికించి చని క్రోశ మాత్రాంతరంబున సైంధవుని జూచిరి... అంతనర్జునుడు దూరాపాతవిశేషంబుల సైంధవుని రథాశ్వముల పడనేసెను..
వచ్చేస్తున్నారు...! ఎక్కడ దాగను?
ఆ... ఆ...
3-68 458



నళిని

చిట్టారెడ్డి సూర్యకుమారి

(గత సంచిక తరువాయి)

షాపింగ్ కు చేసుకొని వస్తున్న నళినిని చూసి, వాసవి అజయ్ తట్టు చూసి నవ్వింది, ''ఆ షోకులన్నీ సి కోసమే'' అన్నట్టుగా. ఆటో కదిలింది. మలుపు తిరిగేవరకు వంగి వాసవికి 'టాటా' చెప్పింది.

''పోతూనే వుత్తరం వ్రాయి'' అంటూ అరిచింది వాసవి.

''ఆ... ఆ...'' అంది నళిని.

''వాసవి వెళ్లిపోయింది. సరిగ్గా కూర్చో' అన్నాడు అజయ్. నళిని అజయ్ తట్టు నిదానంగ చూసింది. చొక్కా జేబులోని కాగితాలు వంగి ప్రక్క జేబులోకి పెట్టుకొంటూ కళ్లు విప్పారించి చూస్తుంటే కన్ను గీటబుద్ధి అయింది.

పెదాలు బిగబెట్టి నళిని ''ఎందుకు టెలిగ్రాం యిచ్చారు'' అంది.

సిగ్గుగా నవ్వుతూ, ''నాకు వంట్లో బాగుండలేదు'' అన్నాడు.

''ఏమిటి జబ్బు? డాక్టర్ కి చూపించారా ?''

''నిద్ర రాదు. ఏది నోటికి సహించటంలేదు. ఎలాగో వుంటుంది — డాక్టరు లవ్ సిక్ నెస్ అన్నారు'' అని సీరియస్ గా చెప్తుంటే నళిని నోరంతా విప్పి నవ్వింది.

ఆటోలో మూలకి వంగి, నళినిని నిశితంగ కరువుతీరా చూసుకున్నాడు.

మోకాళ్లపై ఆనిన అతని బలమైన చేతులు చూసింది. నళిని గుండె మృదువుగ స్పందించింది. ఆ చేతిపై తన చెయ్యివేసి సుతారంగా పట్టుకొంది.

''ఆ... ఆ .. షాక్ కొట్టుతుంది'' అన్నాడు. రెండు చేతుల్తో ఆ చేతిని ఎత్తి ముద్దు పెట్టుకొని వదిలేసింది. ఆ స్పర్శానుభూతికి అజయ్ తన్మయుడైనట్లు కళ్లు మూసుకున్నాడు. ప్రయాణీకులను ఆహ్వానిస్తున్న ఎయిర్ హోస్టెస్ అజయ్ ని చూడగానే గుర్తింపుగా నవ్వి, ''కాప్టెన్ అజయ్'' అంటూ కిటికీ దగ్గర సీట్లు చూపించింది.

అందమైన నవ్వు విసిరి 'థాంక్స్' చెప్పాడు. నళిని చిన్నపిల్లలా ప్రతి నిముషం ఆనందిస్తూ సంబరంగా సీటుకి ఆనుకొని, ''హ!'' అని సంతోషంగా నిట్టూర్చింది.

నిముషాల్లో పైపైకి లేచింది విమానం. కడుపులో కాసేపు గలగలలాడినా ఆ అనుభవం బాగుంది. మేఘాలపై వుంది తను. ''హాయ్... హాయ్...'' అన్నట్టుగా నవ్వింది.

చుట్టూ నీలాకాశం — అంతులేకుండా వుంది. నీళ్లపై పోతున్నామా ? అని భ్రమ గొలుపుతుంది.

అప్రయత్నంగా అజయ్ భుజంమీద తల వాల్చింది. అజయ్ చెంప ఆమె తలను ఆనుకొంది.

''పక్షిలా దూసుకుపోతుంది... పక్షుల్ని చూసే మానవులకి గాలిలో ఎగరాలనిపించి వుంటుంది'' నళిని మెల్లగా అంది.

''అయినా మొదట్లో ఈ ఫ్లయింగ్ మెషిన్ బర్డ్స్ ని కాపీ చేయలేదు. ఎగరటానికి హాట్ ఎయిర్ బెలూన్ ని, 1783 లో ఫ్రెంచి బ్రదర్స్ చేశారు. ఆ బెలూన్ లో ఎగిరింది ఒక గొర్రె, గూస్, రూస్టర్ త్రిమూర్తులు. తర్వాత మొట్ట మొదటి మనిషి గాలిలో లేచింది ఫ్రెంచి నోబుల్ మాన్ ఫ్రాంక్ పిలేటర్ డిటోజర్.''

''కాదు.''

''కాదూ ? ?''

''మొదట పుష్పక విమానంలో ఎగిరింది మన పూర్వులు, ఇండియన్స్.''

అజయ్ పకపక నవ్వుతూ, ''వారు దేవతలు కదా!''

''రాక్షసుడు రావణాసురుడికి కూడా వుంది.''

''2500 బి.సి.లో చైనా రాజు షన్ ఎయిర్ ఛారియెట్ తానే స్వయంగా నిర్మించుకున్నాడు. వాడూ ఇండియన్ అంటావా ?'' అజయ్ కొంటెగా నవ్వుతూ, నళిని చేతిని మెల్లిగా వత్తి, ''సాలొమాన్ రాజు షీబారాణికి ఒక ఏరియల్ ఛారియట్ బహుమతి యిచ్చాడట'' అన్నాడు.

''ఈ అజయ్ నళినిని విమానయానం చేయిస్తున్నాడు అవునా ?'' అంది

''ఈ బీదవాడు అంతకంటే ఏం ఇచ్చుకోగలడు ? వున్న గుప్పెడు హృదయం ఆ పిల్ల తీసేసుకుంది'' అంటూ నళిని చేతిని హృదయానికి చేర్చుకున్నాడు. అంతలో జీపు గతుకు రోడ్డుపై పోతున్నట్లు, విమానం గడగడలాడుతూ అటు, యిటు వూగింది. భయంగా చూసింది నళిని. ఉన్నట్టుండి విమానం ఓ మీటరు దూరం క్రిందికి దబ్బున జారిపోయింది. పడిపోతుందని 'కెవ్వు' మని అజయ్ ని కరుచుకుపోయింది నళిని. భుజం చుట్టూ చెయ్యివేసి పట్టుకొని, ''భయపడ్డావా ? విమానం మబ్బులో చిక్కుకుంటే ఇంతే. ఎయిర్

[24వ పేజీ చూడండి]


ఆ శుభ ఘడియల
కోసం...
శుభప్రదమైనది జెమినీ టీ
చిక్కటి రుచుల సిరులొలికే టీ
మీరెప్పుడు రుచిచూస్తే అప్పుడు శుభయోగం.
ఇదే జెమినీ జ్యోతిష్యం. రుచి, చిక్కదనం,
యీ రెండు లక్షణాలు గలది. ఆ టీయే జెమినీ టీ—
దీనిపై రెండేనుగుల చిహ్నం—శుభశకునం—
టీ తాగటం, ఫలితం పొందడం.
GEMINI
BEST CTC
DUST TEA
జెమినీ టీ
టాటా-ఫిన్లే ఉత్పత్తి

అల్లావుద్దీన్
అద్భుతదీపం



పూర్వం ఒక పేద దర్జీ వుండేవాడు. అతని కొడుకు అల్లావుద్దీన్. వట్టి సోమరిపోతు. ఎవర్నీ లక్ష్యపెట్టేవాడు కాదు. రోజా మిగతా సోమరిపోతులతో ఆడుతూ కాలక్షేపం చేసేవాడు. ఆ విషయంలో మాత్రం అతడు సోమరి కాదు. తండ్రి బెంగతో చనిపోయాడు. తల్లి రోజా మొత్తుకునేది. అయినా అల్లావుద్దీన్ ఏమాత్రం మారలేదు.

ఒకరోజు అల్లావుద్దీన్ వీధిలో ఆడుకుంటూ వుండగా, ఆఫ్రికా మంత్రగాడు ఒకడు పలకరించాడు. అల్లావుద్దీన్ వయసు అడిగాడు. 'నువ్వు ముస్తాఫా దర్జీ కొడుకువి కదూ?' అన్నాడు. 'అవును, కాని యిప్పుడు మా నాన్న లేడు!' అన్నాడు అల్లావుద్దీన్. దానితో ఆ మంత్రగాడు అల్లావుద్దీన్‌ను కౌగలించుకుని 'నేను మీ బాబాయిని. నువ్వు అచ్చు మా అన్నయ్యలాగే వున్నావు. మీ అమ్మతో చెప్పు వెళ్లి నేను వస్తున్నానని చెప్పు' అన్నాడు.

అల్లావుద్దీన్ పరుగెత్తుకుంటూ ఇంటికి వెళ్లి తల్లితో చెప్పాడు. 'మీ నాన్నకు తమ్ముడెవరూ వున్నట్టు నాకు తెలియదు. అయినా పిలుచుకురా!' అంది తల్లి.

అల్లావుద్దీన్ మంత్రగాడిని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చాడు. అల్లావుద్దీన్ తల్లి మంత్రగాడిని వింతగా చూడసాగింది. 'నా గురించి మీకు తెలియదులే వదినా! నేను దేశం వదిలి దాదాపు నలభై ఏళ్ళయింది' అన్నాడు ఆమెకు సందేహం కలగకుండా. వెంటతెచ్చిన తినుబండారాలు అక్కడ వుంచాడు. అల్లావుద్దీన్ వైపు తిరిగి 'మరి నువ్వు ఏంచేస్తున్నావు? ఖాళీగా తిరుగుతున్నావా?' అని అడిగాడు. అల్లావుద్దీన్ తలవంచుకున్నాడు. 'పని చేస్తాడా, పాడా! బలాదూరుగా తిరుగుతాడు' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది తల్లి.

'అలాగా! అయితే అల్లావుద్దీన్‌చేత నేను ఒక మంచి వ్యాపారం పెట్టిస్తాను. ఇక మీకు తిండికి ఇబ్బంది లేకుండా గడిచిపోతుంది!' అన్నాడు. అల్లావుద్దీన్ను వెంటబెట్టుకొని బజారు తీసుకెళ్లాడు. మంచి బట్టలు ఒక జత కొని ఇచ్చాడు. నగరంలోని ఎన్నో విశేషాలు చూపించాడు.

కొడుకు మంచి బట్టలు వేసుకుని దర్జాగా వుండడం చూసి తల్లి చాలా సంతోషించింది.

మరునాడు ఈ ఆఫ్రికా మంత్రగాడు అల్లావుద్దీనును వూరి దాటి తీసుకువెళ్లాడు. ఇద్దరూ చాలా దూరం నడిచారు. అల్లావుద్దీన్ బాగా అలసిపోయాడు. 'వెనక్కి వెళ్లిపోదాం బాబాయ్!' అని చెప్పాడు. కాని మంత్రగాడు అల్లావుద్దీనుకు మాయమాటలు చెప్పి చాలా దూరం నడిపించి ఒక కొండ ప్రాంతానికి తీసుకువెళ్లాడు.

'ఇక్కడ ఆగిపోదాం. నువు కొన్ని పుల్లలు ఏరుకురా! చిన్న మంట వేయాలి!' అన్నాడు మంత్రగాడు. అల్లావుద్దీను పుల్లలు తెచ్చాడు. మంత్రగాడు మంట వేశాడు. ఆ మంటలో ఏదో భస్మం వేసి కొన్ని మంత్రాలు చదివాడు. కొద్ది క్షణాలు ఆ కాస్త మేర భూమి కంపించింది. మంట మాయమయి, ఆ స్థానంలో రాతిపలక కనిపించింది. ఇదంతా చూశాక అల్లావుద్దీనుకు భయమేసి పారిపోబోయాడు. కానీ మంత్రగాడు అల్లావుద్దీనును ఒక్క దెబ్బవేసి క్రిందపడేశాడు.

'ఎందుకలా పారిపోతావు? భయపడకు. నేను చెప్పినట్టు విని, చెయ్యి. నీకు గొప్ప నిధి దొరుకుతుంది!' అన్నాడు మంత్రగాడు.

నిధి అనగానే అల్లావుద్దీనుకు సంతోషం అయింది. మంత్రగాడు చెప్పిన విధంగా, తండ్రి తాతల పేర్లు తలుచుకొని ఆ రాతి పలకను ఎంతో సునాయాసంగా పైకి ఎత్తాడు - భూమిలోపలికి ఒక దారి కనిపించింది.

'ఈ దారిగుండా లోపలికెళ్ళు. లోపల విశాలమైన మూడు మందిరాలు కనిపిస్తాయి. ఆ మందిరాల్లో ఏవీ తాకకూడదు. తాకితే వెంటనే చస్తావు. అవి దాటిన తర్వాత ఒక తోట కనిపిస్తుంది. ఆ తోట చివర చిన్న గుట్ట వుంటుంది ఆ గుట్ట పై భాగంలో ఒక దీపం వుంటుంది. దానిలో నూనె పారబోసి, నాకు తెచ్చి ఇవ్వు. ఈ వుంగరం నీ చేతికి పెట్టుకో.



ఏ దెయ్యమూ నిన్నేమీ చెయ్యలేదు' అంటూ తన వుంగరం తీసి అల్లావుద్దీను వేలికి తొడిగాడు.

మంత్రగాడు చెప్పినట్టుగానే అల్లావుద్దీన్ భూమిలోపలికి దిగి, మూడు విశాల మందిరాలు దాటుకుంటూ, తోటలోకి వచ్చాడు. తోటలో కొన్ని పళ్ళు కోసాడు. తోట చివర వున్న గుట్ట ఎక్కి దీపాన్ని చేతిలోకి తీసుకున్నాడు. అందులో వున్న నూనెను పారబోసి మళ్ళీ వెనక్కి బయలుదేరాడు. 'త్వరగా ఆ దీపాన్ని నాకు ఇవ్వు!' అన్నాడు మంత్రగాడు పైనుండి. 'నేను పైకి వచ్చిన తర్వాతే ఇస్తాను!' అన్నాడు అల్లావుద్దీను. దానితో మంత్రగాడికి కోపం వచ్చి, 'అయితే అక్కడే వుండు' అంటూ, చిన్న మంట వేసి, భస్మం చల్లి, మంత్రాలు చదివాడు. రాతిపలక మూసుకుపోయింది. అల్లావుద్దీను లోపలే వుండిపోయాడు. అక్కడనుండి మంత్రగాడు వెళ్ళిపోయాడు. అల్లావుద్దీన్ చేతిలో వున్నది మామూలు దీపం కాదు. దాన్ని గురించి మంత్రగాడు కొన్ని పుస్తకాల్లో చదివాడు. దానిని సంపాదించేటందుకు అమాయకుడైన అల్లావుద్దీనును ఎన్నుకున్నాడు. దీపం చేతికి వచ్చిన తర్వాత అల్లావుద్దీనును చంపేద్దామని అతని ఎత్తు.

పాపం, అల్లావుద్దీన్ రెండు రోజులు అలా చీకట్లో ఏడుస్తూ వుండిపోయాడు. చివరకు చేతులు నలుపుకుంటూ దేవుడ్ని ప్రార్థించాడు. అలా చేయడంవల్ల, అతని చేతికి వున్న వుంగరానికి రాపిడి తగిలింది. వెంటనే ఒక భయంకరమైన భూతం ప్రత్యక్షమైంది. అల్లావుద్దీను బెదిరిపోయాడు. 'నేను ఆ వుంగరం ధరించినవాడికి దాసిని. నేను ఏంచెయ్యాలో చెప్పు!' అంది. మాంత్రికుడు మరిచి వెళ్ళిపోయిన వుంగరాన్ని చూసుకున్నాడు అల్లావుద్దీను. 'నన్ను ఇక్కడ్నించి బయటపడెయ్యి!' అన్నాడు. మరుక్షణం అల్లావుద్దీను భూమిమీద వున్నాడు. అక్కడ్నించి ఇంటికి పరిగెత్తి వెళ్ళిపోయాడు. బాగా అలసిపోయి వుండడంచేత ఇంటికి చేరగానే స్పృహలేకుండా పడిపోయాడు. తల్లి సపర్యలు చేసింది. 'ఈ రెండు రోజులు ఎక్కడ వున్నావు?' అని అడిగింది. అల్లావుద్దీను స్పృహ వచ్చిన తర్వాత, జరిగినదంతా చెప్పాడు. వెంట తెచ్చిన దీపం, తోటలో కోసిన పళ్ళు చూపించాడు. నిజానికి అవి పళ్ళు కావు. జాతి రత్నాలు.

'అమ్మా! బాగా ఆకలిగా వుంది!' అని అడిగాడు. 'అయ్యో నాయనా! తినడానికి ఇంట్లో ఏమీలేదు. వడికిన నూలు కొద్దిగా వుంది. అది అమ్మివస్తాను' అంది. 'ఈ దీపం అమ్మేయి. ఇంకా ఎక్కువ డబ్బు వస్తుంది' అన్నాడు అల్లావుద్దీను, దీపాన్ని తల్లి చేతికిచ్చి. దీపం బాగా మురుక్కొట్టుకుపోయింది. 'దీన్ని తోమితే మిలమిలా మెరుస్తుంది. అప్పుడు ఇంకా ఎక్కువ డబ్బుపెట్టి కొంటారు.' అనుకుని, ఆ దీపాన్ని రుద్దింది. వెంటనే ఎదురుగుండా భూతం ప్రత్యక్షమయింది. 'ఏం కావాలి?' అని అడిగింది. భూతాన్ని చూసి, దాని మాటలు వినకుండానే మూర్ఛపోయింది తల్లి. అల్లావుద్దీన్ తల్లి చేతిలోని దీపాన్ని తన చేతుల్లోకి తీసుకుని 'ముందు నాకు తినడానికి తెచ్చిపెట్టు' అన్నాడు చాలా ధైర్యంగా.

రకరకాల తినుబండారాలను వెండి కంచాలలో పెట్టుకుని తిరిగివచ్చింది భూతం. వచ్చాక మాయమయ్యింది.

తల్లి మూర్ఛనుండి తేరుకుని, ఎదురుగుండా వున్న పదార్థాలు చూసి 'ఇవన్నీ ఎక్కడివి?' అని అడిగింది. 'ముందు తిను, తర్వాత మాట్లాడదాం' అన్నాడు అల్లావుద్దీను. ఎంతో ఆకలిగా వుండడంచేత చాలాసేపు తిన్నారు. దీపాన్ని రుద్దితే భూతం వచ్చిందనీ, ఆ భూతం ఇవి తెచ్చిపెట్టిందనీ చెప్పాడు. 'తిండి లేకపోతే పోయింది. ఆ భూతం మాత్రం మనకి వద్దు!' అంది తల్లి.

'చాల్లే వూరుకో! ఆ భూతం మనకి సహాయం చేస్తుంది. ఈ దీపంతో, ఈ ఉంగరంతో మనకి ఇక ఏ లోటూ లేకుండా గడుపుదాం!' అన్నాడు. అలా తల్లీకొడుకు చాలాకాలం తిండికి, బట్టకు లోటు లేకుండా వున్నారు.

ఒక రోజున సుల్తాన్ ఇలా ప్రకటన చేశాడు. 'రాజకుమారి నగరవీధులగుండా స్నానానికి వెళుతుంది. ఆ సమయంలో వీధుల్లో ఎవరూ తిరగరాదు. ఇళ్ళ తలుపులు తెరవకూడదు.'

అల్లావుద్దీనుకు రాజకుమారిని చూడాలన్న కోరిక కలిగింది. ఆమె స్నానం చేసే ప్రదేశంలో దాక్కున్నాడు. ఆమె మునుగు తీసింది. ఆమె అందం చూసి, 'చేసుకుంటే ఈమెనే చేసుకోవాలి' అనుకున్నాడు. వెంటనే తల్లితో తను రాజకుమారిని చేసుకుంటానని చెప్పాడు. ఆమె లేకపోతే బ్రతకలేనన్నాడు. కొడుకు పోరు భరించలేక తల్లి సుల్తాను దగ్గరకు బయలుదేరింది. వెళ్ళేటప్పుడు అల్లావుద్దీను తోటలో కోసి తెచ్చిన పళ్ళను మూటగట్టి తీసుకువెళ్ళింది.

సుల్తాను సభ తీర్చివున్నాడు. అల్లావుద్దీను తల్లికి సుల్తానుతో మాట్లాడే అవకాశం రాలేదు. అలా ఆరు రోజులు జరిగింది. సుల్తాను రోజూ ఈమెను గమనిస్తూనేవున్నాడు. సుల్తాను వజీరుతో 'ఆరు రోజులుగా ఒకామెను సభలో చూస్తున్నాను. ఆమె గుడ్డలో మూటగట్టి ఏదో తెస్తున్నది. రేపు ముందు ఆమెను నా దగ్గరకు ప్రవేశపెట్టు' అన్నాడు.

ఏడవ రోజున అల్లావుద్దీన్ తల్లికి సుల్తానుతో మాట్లాడే అవకాశం కలిగింది. మోకాళ్ళమీద కూర్చుని సుల్తానుకు వందనం చేసింది. 'లే! నీ కోరిక ఏమిటో చెప్పు!' అన్నాడు. కానీ ఆమెకు చెప్పడానికి ధైర్యం చాలలేదు. సుల్తాను ఆమె భయం గమనించి 'నేను నిన్నేమి అనను. నీ కోరిక ఎటువంటిదయినా, నాకు చెప్పు' అన్నాడు.

'నా కుమారుడు అల్లావుద్దీన్ తమ కుమార్తెను ప్రేమించాడు. ఆమెను తప్ప ఎవర్నీ పెళ్ళిచేసుకోనని అంటున్నాడు. ఆమెను మర్చిపొమ్మని చెప్పినా వినడంలేదు. నేను గనక తమరిని ఈ విషయం అడగకపోతే, ఏదైనా అఘాయిత్యం చేసేటట్టు వున్నాడు. ఏలినవారు నన్నూ నా కుమారుడ్నీ రక్షించాలి!' అని వేడుకుంది తల్లి.

'నువ్వు తెచ్చిన మూటలో ఏముంది?' అడిగాడు సుల్తాను నెమ్మదిగా. ఆమె మూట విప్పి పళ్ళను చూపించింది. సుల్తానుకు సమర్పించింది. అవి చూసి సుల్తాను విస్తుపోయాడు. వజీరుతో మెల్లగా అన్నాడు 'ఇటువంటి రత్నాలు నేనెప్పుడు చూడలేదు. ఒక రత్నం తీసుకుని అయినా, నా కూతురిని అతనికిచ్చి పెళ్ళి చెయ్యవచ్చు!'

దానికి వజీరు 'మూడుమాసాలు ఆగమనండి. ఇంతకంటే గొప్ప బహుమతి ఇచ్చి అతడు తల్లిని పంపిస్తాడు' అన్నాడు మెల్లగా. నిజానికి రాజకుమార్తెను, తన కోడలిగా చేసుకుందామని వజీరు కోరిక.

'నా కూతుర్ని నీ కుమారుడికి ఇవ్వడానికి ఒప్పుకున్నాను. కానీ మూడునెలలు ఆగి కనిపించు' అంటూ పంపేశాడు సుల్తాన్ ఆమెను.

తల్లి అల్లావుద్దీనుతో జరిగింది చెప్పింది. రెండునెలలు గడిచాయి. ఒకరోజున వీధుల్లో అందరూ సంతోషంగా వున్నారు. సంబరాలు చేసుకుంటున్నారు. అల్లావుద్దీను తల్లి ఒకడిని అడిగింది, సంగతేమిటని. 'అయ్యో! నీకింకా తెలియదా? వజీరు కొడుక్కి రాజకుమార్తెను ఇచ్చి పెళ్ళి చేయబోతున్నారు' అన్నాడు. ఆమె పరుగున వెళ్ళి కొడుకుతో చెప్పింది. అల్లావుద్దీను చాలాసేపు విచారించాడు. ఆ సమయంలో అతనికి దీపం విషయం గుర్తుకువచ్చింది. దాన్ని రుద్దాడు. భూతం ప్రత్యక్షమయింది 'ఏం కావాలి?' అడిగింది.

'సుల్తాను మాకిచ్చిన మాట తప్పాడు. ఈరోజు రాత్రి పెళ్ళికొడుకుని, పెళ్ళికూతురిని ఇక్కడకు తీసుకురా!' అన్నాడు. 'చిత్తం!' అంటూ మాయమయ్యింది భూతం



[30వ పేజీ చూడండి]

జరిగిన కథ : తమ కాలేజీ చదువు ముగించుకొని బయటపడ్డారు వాసవి, నళినీలు. తరువాత వాసవితో కలిసి వాళ్ళవూరు వెళ్తుంది నళిని. అక్కడి ఆహ్లాదకరమైన గ్రామీణ వాతావరణానికి పరవశించిపోతుంది. కొన్నాళ్ళకు ఆ వాతావరణం విసుగుపుట్టగా, బావ మోహన్‌తో కలిసి వాసవి, నళినీలు లేపాక్షి వెళ్ళి అక్కడి సుందరమైన శిల్పములను, వాటి చరిత్రను తెలుసుకొంటారు. అక్కడినుండి హైదరాబాద్‌లోని తనవాళ్ళ దగ్గరకు వెళ్తుండగా, రైల్వేస్టేషన్‌లో పరిచయమైన కెప్టెన్ అజయ్, తనని ప్రేమిస్తున్నానని చెప్పగా ఆశ్చర్యపోతుంది నళిని. తన తండ్రి మరణించగా, నళిని యిచ్చిన టెలిగ్రామ్‌ను అందుకొని అక్కడకు చేరుతుంది వాసవి. అజయ్ తన తల్లిదండ్రులకు వాసవి, నళినీలను పరిచయం చేస్తాడు. వాళ్ళ దగ్గర శలవు తీసుకొని అక్కగారి పిల్లలతో కలసి హకీమ్‌పేట్ ఏర్‌ఫోర్స్ స్టేషన్‌కి వెళ్ళి, అక్కడివన్నీ చూసి, ఆ తరువాత అక్క రాజకుమారి, బావ రావుగార్లతో మెస్‌లో పార్టీకి వెళ్తారు వాసవి, నళినీలు. తరువాత వాళ్ళు యూనివర్సిటీలో చేరగా, అజయ్ వచ్చి నళినీని తీసుకపోతాడు.

న ళి ని

[20వ పేజీ తరువాయి]

పాకెట్స్ వుంటాయి మబ్బుల్లో అందుకు మేఘాలను తప్పించుకొని వాటిపైనే పోతాడు పైలెట్. ఎప్పుడో ఒక్కొక్కసారి యిలా చిక్కుకుంటాడు.''

వారు మాటల్లో వుండగానే విమానం బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో వాలింది.

* * *

బాటకి దూరంగా మనుష్య సంచారం అట్టే లేనిచోట గొడుగులాటి చెట్టునీడలో విశ్రమించి వున్నారు నళిని అజయ్‌లు.

''నిన్ను ఇక్కడికి ఎందుకు తీసుకొచ్చానో తెలుసా ?'' అన్నాడు అజయ్, తన చేయి తెంగల్వలా వున్న ఆమె అరచేతిలో వుంచుతూ.

''వూహూ.''

''ఈ తెలుగు పిల్లలకి బొత్తిగ ఏమి తెలియదు.''

''ప్రేమించటం తెలుసు.''

''సినిమాల్లోలాగ డ్యూయెట్స్ పాడుతూ, తోటల్లో ఆడుతూ, పాడటం ప్రేమ అనుకుంటారు''

''మరింకేమి చెయ్యాలి ?''

''ప్రేమించుకున్నవాళ్ళ ఏం చేస్తారు ?''

''ఏం చేస్తారు ? పెళ్ళి చేసుకుంటారు.''

''అదైనా తెలుసుకదా!'' నిట్టూరుస్తూ మెల్లగా జారి వడిలో తల వుంచి కాళ్ళు జాపి పడుకున్నాడు. అతని చనువుకి కోపం నటిస్తూ, ''మనం మెల్లమెల్లగా హద్దులు దాటుతున్నామేమో !'' అంటూ తలను తొలగించబోయింది. అలాగే అదిమిపుంచాడు. కాస్తకూడా కదిలించలేక పోయింది జుట్టు పట్టుకొని లేపబోయింది. వంకీలు తిరిగిన జుట్టు ఎంతో మెత్తగా, సుతారంగా వుంటుందనుకొంది. గరుకుగా, కాయిర్‌లా వుంది జుట్టు. జుట్టులోకి వ్రేళ్ళు పోనిచ్చింది. కన్నుల్లోకి సూటిగా చూస్తున్న అతని చూపులు గుండెను 'ఝల్లు' మనిపించాయి. వణుకుతున్న చేతులతో అతని చెంపలు నిమిరింది అజయ్ కళ్ళు మూసుకుంటూ అరచేతిని పెదాలపై వుంచుకొని, ''డార్లింగ్! నేను పడుతున్న బాధ నీకు అర్థం అయ్యేలా చెప్పలేను. నీవు నా ప్రాణానివి. నా ప్రేయసివి. నీకు దూరంగా వుండలేను. మనం పెండ్లి చేసుకుందాం. అందుకే నీకు టెలిగ్రాం యిచ్చాను. నిన్ను చూడకుండా, నిన్ను స్పర్శించకుండా వుండలేను. ఇలా వుండటానికి నేనెంత బాధపడుతున్నానో తెలిస్తే నీవు ఇప్పుడే నా మెడలో తాళి కట్టేస్తావు. నా నిగ్రహానికి పరీక్ష పెడుతున్నావు.''

''అజయ్ మీరిప్పుడిలా మాట్లాడితే నాకు భయం వేస్తుంది.''

అప్పుడే సింహగర్జన వినవచ్చింది. నళిని వులిక్కిపడింది. అజయ్ కళ్ళు విప్పి నవ్వుతూ, ''దానికి నాలాగే ఆకలి వేస్తున్నట్లుంది'' అన్నాడు.

ఏకాంతంగా రోజంతా గడపాలని నేరుగా జూలాజికల్ పార్క్‌కి వచ్చారు. దగ్గరలో వున్న బాస్కెట్‌లో చెయ్యిపెట్టి బ్రెడ్ తీసి బటర్ పూస్తుంటే అజయ్ అతిహాసితం చేశాడు

''ఆంధ్ర గరల్స్‌కి ఏమి తెలియదు'' అన్నాడు నవ్వుమధ్య.

''అజయ్! ఇప్పుడు మనం పెళ్ళి చేసుకుంటే ఎలా ? వాసవి లేకుండ నేను పెళ్ళి చేసుకోనా ? మరి ఎం. ఎ. లో చేరుతుంటే ఎందుకు వూరుకున్నారు ?''

నళిని చేతో బ్రెడ్ పీస్‌లు తన నోటికి అందుకుంటూ,

''ప్రేమాతిశయం రోజ రోజుకి ఎక్కువై పోతుంది — నీ కళ్ళతో జాదూ చేశావు'' మణికట్టును గట్టిగా పట్టుకున్నాడు.

గడక్ (కర్ణాటక)లో నృత్య ప్రదర్శనలిచ్చిన యువ బృందం సభ్యులు కె. చలం, కె నాగమణి



''పెళ్ళికి, చదువుకి ఏమిటి సంబంధం ? సంఘపు కట్టుబాట్ల ననుసరించి పదిమంది ఎదుట ఒకటి అవుదాం. ఎందుకో త్వరగా నిన్ను నాదానిగా చేసుకోవాలని మనస్సు వురకలువేస్తుంది. ప్లీజ్ నళిని ! నా మాట కాదనకు.'' బ్రతిమాలుతున్నట్లు అన్నాడు.

కాసేపు ఆలోచించింది నళిని మెల్లగా తలూపుతూ,

''వాసవి దగ్గరికి వెళ్దాం. దగ్గరవుంటే చాలు. కొండమీద పెళ్ళి చేసుకుందాం'' అంది.

''థాంక్యూ డార్లింగ్'' అంటూ మెడపట్టి తనవైపుకు వంచుకొన్నాడు.

కాలం పరిగెత్తుంది. ప్రొద్దు ఏటవాలింది. చూస్తుండగానే చీకట్లు అలుముకున్నాయి.

''ఇప్పుడెలా వెళ్ళను ? ఎప్పుడొచ్చావు అంటే ఏమి చెప్పను ?'' అని అడిగింది నళిని.

నళిని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ, ''నాదగ్గర వుండటానికి నీకు భయమా ?'' అన్నాడు.

నళిని అందంగా నవ్వుతూ ''మీతో వుండటానికి భయంవేస్తే రేపెలా కాపురం చేస్తాను. అజయ్! నా జీవితం మీతో ఈరోజు నుంచే ప్రారంభమైంది.''

''ఆ నమ్మకం చాలు'' అంటూ చెయ్యి పట్టుకొని లేవనెత్తాడు. అజయ్ సూట్‌కేసులు రెండు పట్టుకున్నాడు. బాస్కెట్ నళిని అందుకొంది. జూలాజికల్ రెస్ట్ హౌస్‌కి వెళ్ళారు స్నానాలు చేశారు. మిగిలిన పళ్ళు, ఫలహారాలు ఆరగించారు వాచ్‌మాన్ యిచ్చిన 'టీ' తీసుకున్నారు. మిరాలం టాంక్ గట్టు అవతల లైట్లు తెల్లని పొగమంచు తెరలో నుంచి దూరంగా వున్న మరో ప్రపంచంలా వుంది. తెర వెనుక జూలాజికల్ పార్క్ చెట్టు క్రింద విశ్వబ్ద నిశీధిలో చల్లదనంలో ముడుచుకొని పడుకున్నట్లుంది. అప్పుడప్పుడు సింహగర్జన, నక్కల కూతలు, పక్షుల రెక్కల విదిలింపులు. ప్రకృతి సేదదీరినట్లు మత్తుగా వుంది. నళిని మనస్సు తృప్తిగా, ఎంతో హాయిగా వుంది. అజయ్ అతి చేరువలో వున్నాడన్న తృప్తి చాలనుకుంది.

మార్గ పరిక్రాంతులైనందువలన నళిని కళ్ళు నిద్రతో మూతలుపడుతున్నాయి.

అజయ్ సన్నగా నవ్వుతూ, ''ఇక పడుకుందామా ?'' అన్నాడు.

రెండు పడక గదులున్నాయి. మధ్య ద్వారం వుంది. లేస్తూ ''జంతువులేవీ తప్పించుకొనిరావు కదా'' అంది

''ఇంత పిరికిదాననుకోలేదు'' అంటూ తలుపు గడియ బిగించాడు.

''గుడ్‌నైట్ అజయ్ !'' అంది మంచం దగ్గరికి వెళ్తూ.

మధ్య ద్వారం దగ్గర నిలుచుని నిండుగా నళినిని చూసి అవతలి తన గదిలోకి పోయి ఆ తలుపు వేస్తుంటే,

''అజయ్'' అంది.

ప్రశ్నార్థకంగా చూశాడు.

''అవి తెరిచేవుంచు'' అంది.

మరోలా అర్థంచేసుకోబోయాడు. కాని నళిని ఎప్పు నిర్మలంగా, ఎంతో పవిత్రంగా కనిపించి 'గుడ్‌నైట్' చెప్పి గాలిలోకి ముద్దు వదిలాడు.

దైవాన్ని స్మరిస్తుండగానే మబ్బులాంటి నిద్ర నళినిని పూర్తిగా ఆవరించినట్లు కళ్ళు మూతలుపడ్డాయి. శరీరం అలసినా మెదడు ఇంకా చురుగ్గానే వుంది. అజయ్‌కి నిద్ర దూరంగా వుంది. సిగరెట్టు కాల్చి, ఇక పడుకోకపోతే లాభంలేదన్నట్లుగా లైటు ఆర్పబోయి నళిని గదిలోకి తొంగిచూశాడు. గాఢనిద్రలో వున్నట్లు చూసి, బ్లాంకెట్ సరిగ్గా కప్పుతూ, వెన్నెలలా వున్న నుదురు ముద్దిడుకోవాలనిపించి, దీర్ఘంగా నిద్రపోతున్న నళినిని చూసి తిరిగి వచ్చి పడుకున్నాడు.

అర్ధరాత్రి అయివుంటుంది.

తన గదిలో ఎవ్వరో గళ్ళు, గళ్ళుమని వుండి వుండి నడుస్తున్నట్లనిపించింది. నళిని నిద్రలో ఆలాపన అనుకొంది. స్పష్టంగా బాత్‌రూములో నుంచి వినిపించింది

"బాత్‌రూములో ఎవ్వరో తిరుగుతున్నారు? ఎవ్వరూ?! లంబాడీ యువతి!...దయ్యం!!..." అలా అనుకోగానే 'కెవ్వు'మంటూ అరిచి దుప్పటి క్రింద పడేసి,

"అజయ్..." అంటూ పరుగుతీసింది.

మొదటి కేకకే లేచి పరుగులాంటి నడకతో ఎదురొస్తున్న అజయ్‌కి ఢీకొని 'కెవ్'మంది. నళినిని పొదివిపట్టుకొని,

"నళిని? నళిని" అన్నాడు.

రెండు చేతులతో అజయ్‌ని పెనవేసుకు పోయింది. వణుకుతున్న నళినిని తన మంచం మీదకు చేర్చి "కల వచ్చిందా!" లాలనగా అడిగాడు.

"అజయ్! బాత్‌రూములో యెవ్వరో తిరుగుతున్నారు. గజ్జెల చప్పుడు అవుతోంది!"

"నీ భ్రమ! పడుకో! వెళ్ళి చూసొస్తాను!"

"వద్దు! వద్దు" ఆందోళనగా అంది, మరింత గట్టిగా కరచుకుంటూ.

లతలా పెనవేసుకుపోయిన నళిని స్పర్శ విచిత్రానుభూతులు కలిగించింది. ప్రేమానురాగాలు వుక్కిరిబిక్కిరి చేశాయి. యవ్వనం చెలియలికట్ట దాటింది.

పొద్దుపొడిచి చాలాసేపైంది. నళిని ఆరని జుట్టుకు మధ్యలో రిబ్బను కట్టింది. పడుకున్న అజయ్ వైపు చూసింది. చలనంలేకుండా పడుకున్నాడు. ఇప్పుడిప్పుడే లేచే సూచనలు లేవు

'ఇంటి కెళ్లేదెప్పుడు! ఎప్పుడొచ్చావ్! ఎలా వచ్చావ్! ఎందుకొచ్చావ్! అని ప్రశ్నలువేసే తన పెద్దలకి ఏమని బదులు చెప్పాలి?'

దిండుపై ప్రక్కకు కనిపిస్తున్న అజయ్ ముఖం చూసింది. హృదయాంతరాల నుండి ప్రేమ పైకి చిమ్మింది.

అనుకోకుండా ఏకశరీరులైపోయారు. అతను తన స్వంతం. అతని పిల్లలకి తను తల్లి అవుతుంది ఆ పవిత్ర భావం యెంతో శాంతిని కలిగించింది. మెల్లగా దగ్గరికి వెళ్లింది. తెల్లగావున్న ఆ చెంపపై ముద్దుపెట్టుకోవాలనిపించింది. అంతలోనే సిగ్గు ముంచుకొచ్చింది.

లేపాలి! లేకుంటే రేపటివరకు నిద్రపోయేలా వున్నాడు. ఎలా లేపాలి? బోర్లాపడుకున్నాడు. కాలు మీద కాలు వేసుకున్నాడు

పై దుప్పటి తొలగించింది. కళ్ళు విచ్చుకున్నాయి నగ్నంగా వున్న అతని శరీరం చూసి సిగ్గుతో కళ్ళు వాలిపోయాయి. మగవాడి వంపులో అంత అందం వుంటుందనుకోలేదు. తననుకూడా ఎవ్వరో చూస్తున్నారనిపించింది.

అజయ్ ముఖం వైపు చూసింది. మత్తుగా కనురెప్పల్లో నుంచి చూస్తున్నాడు.

నళిని చూపు అతని చూపులో కలియగానే తీయగా నవ్వాడు. ప్రక్కకు తిరుగుతూ చెయ్యి చాపాడు. గబుక్కున దుప్పటి అతని మీదకు విసిరి రెండు చేతుల్తో కళ్ళు మూసుకుంది.

ఉషఃకాలాన ఆ గదిలో పడిన కిరణాలు తరుణిగా మారాయా? అనుకున్నాడు. పసిడి వర్ణపు షిఫాన్ చీరలో మెరుపులా వుంది

"ఏయ్!" లోగొంతుకతో పిల్చాడు.

వ్రేళ్ళ సందులోంచి చూసింది. గొంతు వరకు దుప్పటి కప్పుకొనివున్నాడు.

"ఏయ్! ఇలా రా!" ఆ కంఠంలోని అధికారానికి విస్తుపోయి, ఆ వెంటనే నవ్వింది. "బడాయ్" అంది.

చెయ్యి అందుకొన్నాడు. మంచంపై కూర్చుని "అజయ్" అంది.

నళిని తలను గుండెల మీదకు చేర్చుకొని, ఆఘ్రాణిస్తూ చిన్నగా నవ్వాడు.

"అ...జ...య్!"

"ఊ ... చెప్పు! ... అహ ... నే చెప్పనా... మనం ఈరోజే ... ఇప్పుడే పెళ్లి చేసుకోవాలి! .. అవునా?"

అతని ఛాతీమీద నుంచి ఆశ్చర్యంగా చూసింది, మనస్సులో మాట అంత ఖచ్చితంగా ఎలా చెప్పాడా! అని.

"నళిని.. నిన్ను చూసినరోజే అనుకున్నాను... మై డార్లింగ్ నా తనివి తీరలేదు ... మనస్సు నిండలేదు.. "

పగలు గడిచిపోవటం వారు చూడనేలేదు. చీకటిని చూసి ఉలిక్కిపడింది నళిని.

"అజయ్ ... రాత్రి యిక్కడ మాత్రం వుండలేను." అంది.

"నీకు దయ్యాలంటే నమ్మకం వుందా!"

'దయ్యాలు వున్నాయి. అందుకు యెన్నో నిదర్శనాలు. అన్నయ్య వున్న నాలుగిళ్ళ అవతల ఇల్లు 'భూత్ బంగళా' అంటారు ఆ యింట కాపురమున్న దంపతులకి పెళ్లయి రెండేళ్ళయింది. భర్త పని మనిషితో వుండటం చూసి భర్త మీద కాక తన శరీరం మలినమైందని భావించి బాత్‌రూములో ఉరేసుకొని చచ్చిపోయింది. అర్ధరాత్రి తల విరబోసుకొని తెల్లని చీరలో బాత్‌రూము నుంచి హాలులోకి వస్తుంటే చూసినవాళ్ళు కేకలుపెట్టుకుంటూ బయటికి వచ్చి ఆరోజు ఆ వీధిలో వారికి నిద్రలేకుండా చేశారు ... ఆ సంగతి తెలిసి మరుస్తుంది... ?!'

"నళిని! మన లంబాడి దయ్యం మంచిది కదూ! నిన్ను నాదగ్గరకి పంపింది." నళిని ముఖంలో కనిపించిన భయానికి నవ్వుతూ... "ఆ డెవిల్‌ని పట్టాను. పట్టి అగ్గిపెట్టెలో బంధించాను."

నళిని గుండెల మీదకు చేతులు వెళ్లాయి. పెదాల వంపులో నవ్వును దాచుకొని బల్లమీద అగ్గిపెట్టెను అందుకొని అందులో ముడుచుకున్న రెక్కలపురుగును బయటికి తీశాడు.

"నీవు పడుకున్నావు నేను నిద్రలోని నీ సౌందర్యాన్ని చూస్తూ కూర్చున్నాను. ఆనందంతో నా హృదయం నిండిపోయింది అప్పుడు ఆ గజ్జెల చప్పుడు నేనూ విన్నాను. దయ్యాన్ని ఎప్పుడూ చూడలేదు చూడాలనిపించింది. బాత్‌రూములోకి వెళ్లాను. అతిదగ్గరలో గజ్జెలమోత! మొండిగా నిల్చున్నాను. మళ్లీ వినిపించింది. బాత్‌రూము గట్టుపై ఈ క్రికెట్ నోరు తెరవలేదు. నడవటల్లేదు. రెక్కలు విప్పి ముడుస్తూ వుంది. అంతే దొరికిపోయింది దయ్యం. పట్టేశాను" అన్నాడు.

తన భయం పోగొట్టటానికి కట్టుకథ అల్లాడనుకొంది. అంతలో పుల్లపురుగు (గొల్లభామ) మూల నుండి ఈల వేసినట్లు 'గీ'పెట్టింది. తోక దగ్గర వున్న రెక్కలు తెరుచుకొని మూసుకున్నాయి.

అజయ్ మెడ వంపులో ముఖం దాచుకొంది.

* * *

తెలతెలవారుతుండగా సూట్‌కేసులు సర్దుతున్నారు.

"అజయ్! పెళ్లి చేసుకొనే యింటికి వెళ్దాం." గోళ్ళు చూసుకొంటూ అంది.

"డార్లింగ్! మమ్మీ, డాడీకి వుంది నేనొక్కడినే ... వారి చేతులమీద పెళ్లి చేశాం అన్న తృప్తి, ఆ అనుభవం వారి కివ్వటం మన ధర్మం..." చుబుకంపట్టి పైకెత్తి నళిని కళ్ల మీద సుతారంగా పెదవులు ఆనించి,

"ఆల్‌రైట్! రేపే మన పెళ్లి ... లేదా సాయంకాలమే చేయమందాం ... ఇంకా పెళ్లేంటి? కర్మసాక్షుల సాక్షిగా మనం భార్యాభర్తలం."

అజయ్‌ని వదలి వెళ్ళాలనిలేదు. పట్టుకొని వుండిపోయింది ఏ కాస్త ఎడబాటు సహించలేననుకొంది.

ఆటోలో నళినిని ఎక్కించి, వెనుక స్కూటర్‌పై వెళ్లాడు అజయ్.

[ఇంకా వుంది]

తప్పక
చూడండి!



లక్ష్మీచిత్ర

పి.నాగేంద్రరావు నవ

సమర్పించు






దర్శకత్వం: నందమూరి రమేష్

నిర్మాత: పి.నారాయణరావు

కథ: R.K.ధర్మరాజ్ మాటలు: విద్వాన్ కణ్వశ్రీ, D.ప్రభాకర్ సంగీతం: సత్య



కెమేరా : వ.వ.లాల్ కళ : కుదరవల్లి కూర్పు : వ.P.వ.వీరప్ప

Eswar ARTS



'రంగూన్ రౌడీ'లో...

"కోతలరాయుడి కోతలు"

సత్యానికి ఇరుపక్కలా పాప, బుజ్జి పడుకున్నారు. "అసలు ఆ బంగారుపక్షి గొడవ వల్లనే రావటం ఆలస్యమైంది," అంటూ సత్యం కోతలు కోయడానికి ఉపక్రమించాడు. "అంటే ?" అని పాప. "ఏం జరిగింది, బాబాయ్ ?" అంటూ బుజ్జి ఆదుర్దాతో అడిగాడు.

సత్యం సిగరెట్ ముట్టించి, "సాయంకాలం నేను బజారునుంచి వస్తున్నాను. దారిలో గాంధీ పార్కు ఉందిగా ? దాని పక్కనున్న కిళ్ళీకొట్టు దాటాను... సరిగ్గా ఆ పక్కనే లైట్ పోల్‌కి ఆనుకుని ఒక భయంకరమైన ఒంటికన్ను రాక్షసుడు నిలబడి ఉన్నాడు," అంటూ ఆ పిల్లల కళ్ళకు కట్టేలా వర్ణించేసరికి "అయ్యబాబోయ్," అన్నాడు బుజ్జి దగ్గరగా జరుగుతూ; "ఒంటికన్ను రాక్షసుడే !" అని పాప కూడా గాభరా పడింది.

"అవును; పెద్ద కన్ను... నోట్లో కోరలు... కోరలమధ్య బీడీ... భుజంమీద గద... పెద్ద బొజ్జ... బీడీపొగ వదులుతూ నావంక చూశాడు. 'ఒరేయ్, మనిషిగాడా ! ఇలా రారా !' అని పిలిచాడు. 'ఎలా ఉంది ఒళ్ళు — గాడు గీడు అంటున్నావు, ఏంటే !' అన్నాను. 'ఒంటికన్ను రాక్షసుడనని తెలిసిందిగా ? ఒక రూపాయి ఇచ్చి, నీ దారిన నువ్వు పో ! పకోడీలు తిన్నా. సోడా తాగాలని ఉంది,' అన్నాడు రాక్షసుడు. 'నా దగ్గర ఉన్నదే రూపాయిరా. దాంతో మా పాపకి, బుజ్జికి బిళ్ళలు కొనాలి. కావాలంటే పదిపైసలిస్తా. అరటిపండు కొనుక్కుతిను,' అన్నాను. 'రూపాయి ఇవ్వకపోతే పచ్చడి చేసేస్తానురోయ్ !' అని అరుస్తూ రాక్షసుడు, నామీదికి ఉరికాడు. ఇద్దరం యుద్ధం చేశాక నేను, ఆ రాక్షసుడ్ని కిందపడేసి వాడి ఛాతీ మీద కూర్చొని, 'మా పాపకు, బుజ్జికి బంగారు పక్షి కావాలి. నువ్వు వెంటనే స్వర్గానికి పోయి ఒక బంగారు పక్షి తీసుకురావాలి,' అన్నాను లేస్తూ. 'అలాగేనండి. పొద్దున్న కాఫీ తాగి స్వర్గానికి బయలుదేరుతాను,' అంటూ రాక్షసుడు జారుకున్నాడు. వాడ్ని పంపించి వచ్చేటప్పటికి ఇంత ఆలస్యమైంది,' అని సత్యం కథ ముగించేసరికి అంతవరకు ఆ పిల్లల కళ్ళెదుట కనిపించిన ఆ దృశ్యం మాయమైంది.

"బాబాయ్, నువ్వు కన్ను పొడిచేస్తావని భయపడి వాడు అబద్ధాలు చెప్పాడేమో... వెళ్ళి, బంగారుపక్షి తేకపోతే ?" అంటూ పాప తన అనుమానాన్ని వెలిబుచ్చింది.

"ఈసారి సోడా కోసమో, బీడీ కోసమో బజారుకేసి వచ్చినప్పుడు కాళ్ళిరగ్గొట్టి, మన పెరట్లో పారేస్తా... వాడు వచ్చినట్లు చెప్తాడు. వాడికి వేరే పనులేం ఉన్నాయ్ ? పడుకోండి... లైట్ ఆర్పేస్తా !" అంటూ సత్యం బద్ధకంగా లైటు తీసేశాడు.

కోతలరాయుడు పాత్ర ధరించే చిరంజీవి, శ్రీ చరిత చిత్ర కార్యాలయంలో సమావేశమైన పాత్రికేయులకు తన పాత్ర గురించి వివరిస్తూ, "కోతలు కోస్తూ అమాయకులను బోల్తాకొట్టించి ఆనందించడం సత్యం స్వభావం. ఆ కోతల మూలంగానే ఒక యువతి జీవితం నాశనమౌతుంది. అయినా, నా పాత్రలో ఎలాంటి మార్పూ రాదు. అయితే, నా పాత్రను ఎవరో బ్లాక్‌మెయిల్





ప్రభాకరరెడ్డి, జయప్రద

చేస్తున్నారని తెలిసి, ఆలోచనలో పడడం జరుగుతుంది. మా తండ్రి కూడా అలాగే బెదిరింపబడుతున్నాడని తెలిసినప్పుడు ఆవేశం చెందడం. ఆ తర్వాత చేయని హత్యానేరంపై ఉరికంబ మెక్కడం... ఇలా సాగుతుంది కథ. నాకు మంచి స్కోప్ ఉన్న పాత్ర," అన్నారు.

కె. వాసు దర్శకత్వంలో తమ్మారెడ్డి వి. కె., నిర్మించిన ఈ చిత్రంలో ఇంకా చక్రపాణి, సారథి, కె. వి. చలం, మాధవి, శైలజ, నిర్మల, మాస్టర్ శ్రీధర్ పాల్గొన్నారు. సంభాషణలను సత్యం, సంగీతాన్ని చక్రవర్తి సమకూర్చారు. కె. రామారావు ఛాయాగ్రాహకుడు. నాయని మహేశ్వరరావు సంకలనకర్త. ఎం. పార్థసారథి, ఎస్. సుధాకరరెడ్డి సహాయ — సహకార దర్శకులు. మల్లికార్జునరావు నిర్వాహకుడు. అతి త్వరలో విడుదలయ్యే చిత్రమిది.

చరిత ఆర్ట్ పిక్చర్స్

"కళాత్మక విలువలుగల ప్రయోజనాత్మక చిత్రాలను నిర్మించాలనే మహదాశయంతో మా సంస్థను నెలకొల్పాం," అన్నారు నిర్మాత టి. రేణుకా వెంకటరెడ్డి; "పక్కని కథ సిద్ధంగా వుంది. అనుభవజ్ఞులైన దర్శకుని, ఆరితేరిన నటీనటులను ఎన్నుకోవడమే తరువాయి," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే తమ్మా నాగిరెడ్డి, కారుమూడి సత్యనారాయణరెడ్డి.

ప్రకాష్ ఆర్ట్ పిక్చర్స్

మురళీమోహన్, చిరంజీవి వగైరా నటవర్గంతో జె. జె. ప్రకాష్ నిర్మించే చిత్రానికి చక్రవర్తి సంగీత దర్శకుడు.

[32వ పేజీ చూడండి]



మీ చర్మానికి సహజమైన సంరక్షణ-

వేప్ సబ్బు

మీ శరీర ఛాయను క్షీణింపజేసే అపరిశుభ్రమైన వానిపై వేప్ సబ్బు బహు చాతుర్యంగా పనిచేయగలదు. వేప్ నురుగు మీ చర్మంలోని సహజమైన నూనెలను హరింపక, జిడ్డు, మురికిని, సూక్ష్మమైన మరకలను నిర్మూలించగలదు.

కేరళ సోప్స్ & ఆయిల్స్ లిడ్.
(ఒక కేరళ ప్రభుత్వ సంస్థ)
కాలికట్

FDS KS 2871 TEL

అల్లావుద్దీన్ అద్భుత దీపం !

రాత్రి సమయంలో వజీరు కొడుకుని, రాజకుమార్తెను, వారి మంచాలతోసహా తీసుకొచ్చి అల్లావుద్దీను ముందు ప్రత్యక్షమయింది భూతం.

'ఈ పెళ్ళికొడుకుని మంచంతోసహా బయట చల్లగాలో పడుకొబెట్టు' అన్నాడు. భూతం అలాగే చేసి మాయమయ్యింది.

రాజకుమారి మేలుకుంది. అల్లావుద్దీనును చూసి భయపడింది. 'భయపడకు! నువ్వు నా భార్యవు. నీ తండ్రి నా తల్లికి అలా వాగ్దానం చేశాడు' అన్నాడు. రాజకుమారి భయంచేత మాట్లాడలేదు. అల్లావుద్దీను ఆమె మంచం ప్రక్కన పడుకుని నిద్రపోయాడు.

తెల్లవారిన తర్వాత భూతాన్ని పిలిచాడు. 'మళ్ళీ పెళ్ళికొడుకుని, పెళ్ళికూతురిని వెనక్కి తీసుకువెళ్ళు!' అన్నాడు.

సుల్తాను రాజకుమారిని పలకరించడానికి ఆమె గదిలోకి వెళ్ళాడు. భయంతో వణికిపోతూ కనిపించింది కూతురు. 'ఏమయింది ?' అడిగాడు సుల్తాను కానీ భూతం మనసులోకి రాగానే భయంతో ఒక్కవిషయంకూడా చెప్పలేకపోయింది రాజకుమారి.

మరునాడు కూడా అల్లావుద్దీను పెళ్ళికొడుకుని, పెళ్ళికూతురిని తన దగ్గరకు భూతం ద్వారా రప్పించుకున్నాడు వారిద్దరూ భూతాన్ని చూసి వణికిపోయారు. తెల్లవారిన తర్వాత వారి వారి మందిరాలకు చేర్చబడ్డారు. సుల్తాను కూతురిని ఏమయిందని అడిగాడు 'వజీరు కొడుకుని చేసుకుంటే నా ప్రాణాలు దక్కవు' అని చెప్పింది. సుల్తాను వజీరు కొడుకుని పిలిపించాడు. 'మీ కూతుర్ని చేసుకుంటే ఆ భూతం నన్ను మింగుతుంది. నేను చేసుకోను, నన్ను వదిలేయండి!' అని వేడుకున్నాడు వజీరు కొడుకు. ఆవిధంగా వాళ్ళ పెళ్ళి తప్పిపోయింది

మూడునెలలు గడిచాయి. అల్లావుద్దీను తల్లి సుల్తాన్ను కలిసింది కానీ ఆమె బీదవాలకం చూసి తన కూతుర్ని ఇవ్వదలుచుకోలేదు. వజీరును సలహా అడిగాడు సుల్తాను. 'ఆమె ఇవ్వలేనంత బహుమతి అడగండి!' అన్నాడు వజీరు

సుల్తాను అల్లావుద్దీను తల్లితో 'నీ కుమారుడు నలభై పళ్ళాల నగలను, నలభై మంది నల్లబానిసలతో నాకు బహుమతిగా పంపితే, అప్పుడు నా మాట నిలబెట్టుకుంటాను!' అని ఆమెను పంపివేశాడు.

తల్లి నిరాశగా ఇంటికి చేరి అల్లావుద్దీనుతో చెప్పింది 'ఇంతేకదా! ఇంతకంటే రెట్టింపు బహుమతి పంపుతాను' అన్నాడు. భూతాన్ని పిలిచాడు. ఎనభై మంది నల్లబానిసలతో ఎనభై బంగారు పళ్ళాలను నగలుతో నింపి తల్లిని ఇచ్చి పంపాడు. వీధుల్లో జనం, బానిసలవంక, వాళ్ళు ధరించిన విలువైన దుస్తులవంకా విరగబడి చూసారు తల్లి సుల్తానును కలిసి బహుమతి

[23వ పేజీ తరువాయి]

ఇచ్చింది సుల్తాను చాలా సంతోషించాడు 'నీ కుమారుని నేను ఆహ్వానిస్తున్నానని చెప్పు' అన్నాడు సుల్తాను.

తల్లి కొడుకుతో ఎంతో సంతోషంగా సుల్తాను చెప్పిన విషయం చెప్పింది. అల్లావుద్దీను



భూతాన్ని పిలిచి 'నేను పన్నీటిలో స్నానం చెయ్యాలి. అద్భుతమైన అలంకలతో కూడిన దుస్తులు కావాలి. సుల్తాను దగ్గర లేనటువంటి గొప్ప గుర్రం, ఇరవైమంది బానిసలు కావాలి నా తల్లిని కనిపెట్టివుండేటందుకు మరొక అందమైన ఆరుగురు బానిసలు కావా మరొక ముఖ్యవిషయం పదివేల బంగారునాణాలతో నింపిన మూట కావాలి. ఈ ఏర్పాట్లు అన్నీ చూడు' అన్నాడు భూతం అన్నీ ఏర్పాట్లు చేసింది. అల్లావుద్దీను గుర్రం ఎక్కాడు ఇరవైమంది బానిసలు వీధుల్లో బంగారునాణాలు వెదజల్లుతూ అల్లావుద్దీను వెంట నడిచారు.

అల్లావుద్దీనును చూడగానే సుల్తాను సింహాసనం దిగి పరుగెత్తుకుంటూ వచ్చి కౌగిలించుకున్నాడు. ఆరోజు రాత్రే తన కూతురిని అల్లావుద్దీను కిచ్చి పెళ్ళి చేస్తానన్నాడు. కానీ అల్లావుద్దీను నిరాకరించాడు 'ముందు నేనొక సుందరభవనం ఆమెకోసం నిర్మించదలచాను తర్వాత పెళ్ళి విషయం మాట్లాడదాం' అంటూ వెళ్ళిపోయాడు ఈసారి సుల్తాను నిరాశపడ్డాడు.

ఇంటికి చేరుకోగానే అల్లావుద్దీను భూతాన్ని పిలిచాడు. 'పాలరాతితో ఒక అందమైన భవనం నిర్మించు. సూర్యకాంతం మొదలగు విలువైన రాళ్ళు భవనం అంతటా పొదగాలి భవనం మధ్యలో ఒక గోపురం ఆకారం రావాలి ఆ గోపురానికి నాలుగువైపులా నాలుగు కిటికీలు వుండాలి మూడు కిటికీలు బంగారంలోనూ, వెండితోనూ చెయ్యాలి కిటికీ తలుపులు వజ్రవైఢూర్యాలతోను, కెంపులతోనూ నింపాలి నాలుగో కిటికీ మాత్రం మామూలుగా వుండాలి. బలంగా అందంగా వుండే గుర్రాలు, గుర్రపుశాల, వాటిని చూడడానికి బానిసలు వుండాలి. వెంటనే ఈ ఏర్పాట్లు చెయ్యి' అన్నాడు.

మరునాటికల్లా అల్లావుద్దీను కోరినవిధంగా భవనం తయారుచేసింది భూతం. అల్లావుద్దీను కొత్త భవనం నుండి సుల్తాను సింహాసనం వరకు అందమైన తివాచీ పరిచింది భూతం. అల్లావుద్దీను తల్లి మంచి దుస్తులు ధరించి, ఎంతోమంది బానిసలు వెంట రాగా సుల్తాను దగ్గరికి వెళ్ళింది. సుల్తాను తన కూతురిని ఇచ్చి ఆమె వెంట పెద్ద ఊరేగింపుగా పంపించాడు రాజకుమారిని చూసి అల్లావుద్దీను 'నీ అందాన్ని చూసి నేను ఇదంతా చేస్తున్నాను. నీకు నేను ఇష్టంలేకపోతే చెప్పు' అన్నాడు.

'భూతం అంటే భయం తప్ప నువ్వంటే నాకెంతో ఇష్టం!' అంది రాజకుమారి.

వారిద్దరి పెళ్ళి వైభవంగా జరిగింది. మరునాడు అల్లావుద్దీను సుల్తానును తను నిర్మించిన కొత్త భవనం చూడవలసిందిగా ఆహ్వానించాడు సుల్తాను పాలరాతితోను, సూర్యకాంతులతోనూ, వజ్రవైఢూర్యాలతోనూ, కెంపులతోనూ కట్టబడిన ఆ భవనాన్ని చూసి 'ప్రపంచంలో ఇది ఒక వింతగొలిపే భవనం. కానీ ఒక కిటికీ మాత్రం చాలా మామూలుగా కనిపిస్తున్నది, ఎందువల్ల ?' అడిగాడు.

'ఒక కారణం వుంది. ఆ కిటికీని మిగతా కిటికీల మాదిరిగా మీరు తయారు చేయించండి!' అన్నాడు అల్లావుద్దీను. సుల్తాను అలాగే అన్నాడు. నగరంలో వుండే రత్నాల వ్యాపారులందర్నీ రావించాడు. ఆ కిటికీకి కావలసిన వజ్రవైఢూర్యాలు, రత్నాలు కావాలన్నాడు. 'ఆ కిటికీకి కావలసినన్ని మాదగ్గర లేవు' అన్నారు వాళ్ళు సుల్తాను తన రాజమందిరం నుండి వజ్రాలు, వైఢూర్యాలు, రత్నాలు తెప్పించాడు. ఎన్ని తెప్పించినా కిటికీ పని సగం కూడా పూర్తి చేయించలేకపోయాడు సుల్తాను 'ఇక నావల్లకాదు' అని ఒప్పుకున్నాడు సుల్తాను అల్లావుద్దీను సుల్తాను చేయించిన సగం కిటికీ తీయించి, ఆయనకే ఇచ్చివేశాడు. భూతాన్ని పిలిచి మిగతా మూడు కిటికీల మాదిరిగా ఆ నాలుగో కిటికీను కూడా తయారు చెయ్యమన్నాడు. భూతం అలాగే చేసింది సుల్తాను అల్లావుద్దీనును కౌగిలించుకుని 'ప్రపంచంలో నువ్వే భాగ్యశాలివి' అన్నాడు 'ఇదంతా మాయ!' అన్నాడు వజీరు సుల్తానుతో అల్లావుద్దీను మీద లతనికి ఎంతో కోపం

అల్లావుద్దీను పేరు ప్రజల్లో మారు మ్రోగింది. అతనంటే అందరికీ భక్తీ గౌరవం ఏర్పడ్డాయి అతని కీర్తి దేశ దేశాలకు పాకింది.

ఆఫ్రికా మాంత్రికుడి చెవిన అల్లావుద్దీన్ పేరు పడింది 'ఒక పేద దర్జీ కొడుకు యింత గొప్పవాడయ్యాడంటే, కారణం అతను దీపంతో సహా బయటకు వచ్చివుండాలి. ఇక అతడి పని పట్టాలి' అనుకుంటూ రాత్రింబగళ్ళు ప్రయాణంచేసి అల్లావుద్దీను వున్న దేశం చేరుకున్నాడు.

ఆవూరి ప్రజలంతా అల్లావుద్దీను నిర్మించిన సుందర భవనం గూర్చి చెప్పుకోసాగారు. మాంత్రికుడు ఒకడ్ని ఆ భవనం ఎక్కడవుందో దారి చూపించమని అడిగాడు. తర్వాత భవనం దగ్గరికి చేరాడు ధగధగ మెరిసిపోతున్న ఆ భవనాన్ని చూసేసరికి మాంత్రికుడికి సగం పిచ్చియెక్కింది కోపంతో పళ్ళు పటపట కొరికాడు. 'ఇదంతా అద్భుతదీపంవల్ల సాధించాడు ఆ దీపాన్ని చేజిక్కించుకుని మళ్ళీ వాడ్ని దరిద్రుడ్ని చేస్తాను' అనుకున్నాడు.


ఆ సమయంలో అల్లావుద్దీన్ వేటకు వెళ్ళాడు. పదిరోజుల తర్వాతగానీ తిరిగిరాడు మాంత్రికుడు ఇదే మంచి సమయం అనుకున్నాడు కొన్ని రాగితో చేసిన దీపాలు బుట్టలో పెట్టుకుని 'పాత దీపాలిస్తే కొత్త దీపాలిస్తాను' అంటూ అరుస్తూ అల్లావుద్దీను భవనంవేపు వెళ్ళాడు చాలా వింతగా వుంది ఇది అనుకుంటూ జనం అతని వెంబడిపడ్డారు. వీధి అంతా కోలాహలంగా తయారయింది. అల్లావుద్దీను భార్య భవనంలో నుండి ఈ కోలాహలం చూసి సంగతి కనుక్కుని రమ్మని ఒక బానిసను పంపింది. బానిస వెళ్ళి తిరిగివచ్చాడు. 'ఎవరో పిచ్చివాడు. పాత దీపాలు ఇస్తే కొత్త దీపాలు ఇస్తానంటున్నాడు' అన్నాడు 'నిజంగానే పిచ్చివాడే. సరే ఈ పాత దీపం ఇచ్చి కొత్తది తీసుకురా' అంది అల్లావుద్దీను భార్య, అద్భుత దీపాన్ని బానిస చేతికి ఇస్తూ. ఆమెకు దాని గురించి తెలియదు.

బానిస అద్భుత దీపాన్ని మాంత్రికుడి చేతికి ఇచ్చాడు. మాంత్రికుడు దాన్ని ఆత్రుతగా లాక్కొని, కొత్త దీపం ఇచ్చి పంపేశాడు. ఇక వెంటనే వ్యాపారం మాని నగరం చివరకు గబగబా వెళ్ళిపోయాడు. అప్పటికి రాత్రివేళ అయింది మాంత్రికుడు అద్భుత దీపాన్ని రుద్దాడు. భూతం ప్రత్యక్షమయింది

'అల్లావుద్దీను భవనాన్ని, అందులోని రాజకుమారితోనూ, నన్నూ ఆఫ్రికాలో జనసంచారం లేని ప్రదేశానికి చేర్చు!' అన్నాడు

భూతం అలాగే చేసింది.

మరునాడు సుల్తాను తన భవనం కిటికీ గుండా అల్లావుద్దీను భవనం చూద్దామని చూసాడు. అక్కడ భవనం లేదు. కళ్ళు నులుము కున్నాడు. కంగారుగా వజీరును పిలిపించాడు 'ఇదంతా మాయ అని నేను ముందే చెప్పానుకదా!' అన్నాడు వజీరు. సుల్తానుకు కోపంవచ్చి వేటలో వున్న అల్లావుద్దీనును గొలుసులతో బంధించి తీసుకురమ్మని భటులను పంపాడు. వారు



అల్లావుద్దీనును బంధించి తీసుకువచ్చారు. ఈ విషయం ప్రజలకు తెలిసింది. వారందరికీ అల్లావుద్దీను అంటే చాలా ప్రేమ అందుచేత భటులవల్ల ఎటువంటి హాని కలగకుండా చూసారు 'అల్లావుద్దీను తల నరకండి' అంటూ ఆజ్ఞాపించాడు సుల్తాను. జనంలో అరుపులు మొదలయ్యాయి. అందరూ తోసుకుంటూ సుల్తానువేపు వచ్చారు సుల్తాను గత్యంతరంలేక అల్లావుద్దీనును విడిచిపెట్టమని చెప్పాడు.

'అసలు నేను చేసిన నేరం ఏమిటి?' అడిగాడు అల్లావుద్దీను

'ఎంత అమాయకంగా మాట్లాడుతున్నావు? ఏదీ నీ భవనం? ఏదీ నా కూతురు?' గర్జించి అడిగాడు అల్లావుద్దీను ఆశ్చర్యంగా తన భవనంకోసం చూసాడు అది అక్కడ వుంటేకదా!

'నీ భవనం సంగతి నాకొద్దు. ముందు నా కూతురిని తెచ్చిచూపించు. లేకపోతే నీ తల ఎగిరిపోతుంది!' అన్నాడు సుల్తాను.

'నాకు నలభై రోజుల గడువు ఇప్పించండి. ఈలోపు నేను మీ కూతుర్ని తీసుకుని రాలేకపోతే నా తల నరికేయండి' అన్నాడు అల్లావుద్దీను. సుల్తాను ఒప్పుకున్నాడు.

అల్లావుద్దీను నాలుగైదురోజులు పిచ్చివాడిలా నగరం అంతా తిరిగాడు. నా భవనం ఏది? అని అందర్నీ అడిగాడు చివరకు ఆత్మహత్య చేసుకోడానికి ఒక నది దగ్గరకు వెళ్ళాడు మోకాళ్ళమీద కూర్చుని చేతులు నలుపుకుంటూ దేవుడ్ని ప్రార్థించాడు అప్పుడు అతని చేతికి వున్న వుంగరానికి రాపిడి తగిలి భూతం ప్రత్యక్షమయింది.

'ఓ భూతమా నన్ను కాపాడు నా భవనం ఎక్కడుందో తెచ్చిపెట్టు' అన్నాడు.

'అంత శక్తి నాకు లేదు. నేను నీ ఉంగరానికి బానిసను. ఆ పని దీపంయొక్క బానిస చెయ్యాల్సిందే' అంది.

'అయితే నన్ను ఆ భవనం ఎక్కడుందో అక్కడికి తీసుకెళ్ళు! నా భార్య వున్న గదికి చేర్చు!' అన్నాడు. భూతం అలాగే చేసింది. భార్య అల్లావుద్దీన్ను చూసి సంతోషంతో కౌగలించు కుంది. 'మన మందిరంలో ఒక పాత దీపం వుండాలి. ఎక్కడ వుంది?' అని అడిగాడు.

'ఆ దీపమా! అది ఇచ్చేసి ఒక కొత్త దీపాన్ని తీసుకున్నాను' అంది

'మన కష్టాలకు అది పోవడమే కారణం' అన్నాడు.

'ఆ మాంత్రికుడు రోజూ నా గదికి వస్తాడు. అల్లావుద్దీన్ను విడిచి నన్ను పెళ్ళి చేసుకో అని అడుగుతున్నాడు. నన్ను రక్షించు!' అంది

'ఆ దీపం ఎక్కడ వుంది?' అడిగాడు అల్లావుద్దీను 'మాంత్రికుడు ఎప్పుడూ దాన్ని తనదగ్గరే వుంచుకుంటాడు' అంది.

'నేను మళ్ళీ వస్తాను' అంటూ అల్లావుద్దీను నగరంలోకి వెళ్ళాడు తనకు కావలసిన పొడి కొన్నాడు. మళ్ళీ భవనానికి తిరిగివచ్చాడు

'అందమైన దుస్తులు ధరించి మాంత్రికుడ్ని ఆకర్షించు నువ్వు చెప్పినట్టు వింటాడు. వాడు తాగే సారాయిలో ఈ పొడి కలుపు!' అన్నాడు అల్లావుద్దీను తన భార్యతో. తర్వాత భవనంలో ఒకచోట దాక్కున్నాడు.

ఆమె అందమైన దుస్తులు ధరించింది నగలు పెట్టుకుంది. అతి సుందరంగా ముస్తాబు అయింది. మాంత్రికుడు గదిలోపలికి వచ్చాడు. రాజకుమారిని చూసి ఆశ్చర్యపోయాడు. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

'నేను నిన్నే పెళ్ళాడ్డానికి నిర్ణయించు కున్నాను. అల్లావుద్దీనుకోసం ఎంత కాలం ఎదురు చూడను. నా తండ్రి అతనికి శిక్ష విధించి వుంటాడు. ఈ పూట ఇక్కడే విందు ఏర్పాటు చేస్తాను' అంది మాంత్రికుడు సంతోషంగా ఒప్పుకున్నాడు.


విందుకుముందు సారాయి తాగాడు మాంత్రికుడు. అందులో అల్లావుద్దీను ఇచ్చిన పొడివేసి ఉంచింది అతని భార్య. మాంత్రికుడు ఆ సారాయి తాగి దభీమని క్రిందపడి వచ్చాడు. అల్లావుద్దీను భార్య పరుగు పరుగున గదిలోంచి బయటకు వచ్చింది సమయంకోసం ఎదురు చూస్తున్న అల్లావుద్దీను గదిలోకి వచ్చాడు. మాంత్రికుడు బట్టలు తడిమి, అతని జేబులో వున్న అద్భుతదీపాన్ని తీసుకున్నాడు. భూతాన్ని పిలిచాడు. 'మమ్మల్ని భవనంతోసహా మా నగరానికి చేర్చు' అన్నాడు

సుల్తాను, అల్లావుద్దీను భవనం మళ్ళీ అదే ప్రదేశంలో ప్రత్యక్షమవడం చూసి సంతోషించాడు. అల్లావుద్దీను తన భార్యను తీసుకువెళ్ళి సుల్తానుకు చూపించాడు. అల్లావుద్దీన్ను సుల్తాను కౌగలించు కున్నాడు.

తర్వాత ఎటువంటి కష్టాలు లేకుండా అల్లావుద్దీను భార్యతో ఆనందంగా కాలం గడిపాడు. సుల్తానుకు వారసుడుగా రాజ్యానికి వచ్చి ఎన్నో ఏళ్ళు ప్రజానురంజకంగా పాలించాడు.

(అరేబియన్ నైట్సు కథ ఆధారంగా)

— బాబు





'బుర్రిపాలెం బుల్లోడు'లో శ్రీదేవి

సినిమా

మంగళగౌరిలో సినిమా ముచ్చట్లు

''ఏమండీ! మీరు తీసుకెళ్ళారే — ఆదేదో అవార్డు సినిమా అని — ఛాఛా! ఏమీ బాగాలేదండి,'' అంది కమల (సుభద్ర).

''ఎంచేత?'' అన్నాడు మధు (మురళీ మోహన్).

''ఏముందీ? ఆ హీరోయిన్ కట్టుకున్న చీరల్లో ఒక్కటైనా బాగుందా? పోనీ - ఆ హీరో హీరోయిన్‌లకు ఒక్క డ్యూయెట్ సాంగ్ అయినా వుందా?''

''నీలాంటి ప్రేక్షకులుండబట్టే ఈనాడు టప్పాంకొట్టు సినిమాలొస్తున్నాయి ... ఓ పని చెయ్. నీకిష్టమైన చీర కట్టుకో. హీరో నేనున్నానుగా? మనిద్దరం లవ్ సాంగ్ పాడుకుందాం!''

ఇంతలో గౌరి (శారద) రావడంతో కమల విసురుగా వెళ్ళిపోయింది. మధు విస్తుపోయాడు.

వి. నాగేశ్వరరావు, ఎం. నరసింహారావు నిర్మించే శ్రీ స్వామి అయ్యప్ప పిక్చర్స్ ''మంగళగౌరి'' వన్నెల చిత్రానికి గిరిధర్ దర్శకుడు.

సురేష్ ప్రొడక్షన్స్

''సెప్టెంబర్‌లో షూటింగ్ మొదలెడుతున్నాం,'' అన్నారు నిర్మాత డి. రామానాయుడు. శోభన్‌బాబు, మురళీ మోహన్, జయసుధ, శ్రీదేవి, నూతన్‌ప్రసాద్, చిరంజీవి, అల్లు రామలింగయ్య ప్రభృతులు నటించే ఈ వన్నెల చిత్రానికి గుహనాధన్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను వహిస్తున్నారు. జంధ్యాల సంభాషణల కర్త. చక్రవర్తి సంగీత దర్శకుడు. విన్సెంట్ ఛాయాగ్రాహకుడు.

తియపత ఇంటర్నేషనల్

''బుర్రిపాలెం బుల్లోడు'' వన్నెల చిత్రంలో కృష్ణ, శ్రీదేవితోపాటు బొంబాయిలోని వేశ్యలవాడ (రెడ్‌లైట్ ఏరియా) నుంచి నటిగా చిత్రరంగంలో ప్రవేశించిన రతీదేవి నటిస్తోంది. ఇకా సత్యనారాయణ, గిరిబాబు, కాంతారావు, నాగభూషణం, అల్లురామలింగయ్య, జయమాలిని, పండరీబాయి మున్నగువారున్నారు.

70 ఎం. ఎం. స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్‌లో తయారయ్యే ''ప్రేమ సామ్రాజ్యం'' వన్నెల చిత్రంలో కృష్ణ, జయప్రద, సత్యనారాయణ ఇంతవరకు నిర్ణయింపబడ్డారు.

ప్రొడక్షన్ నెంబర్ 3 లో చంద్రమోహన్, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్ ప్రభృతులుంటారు. సమర్పణ: కె. ప్రభాకరరావు.

పై మూడు చిత్రాలకూ చక్రవర్తి సంగీతం, బీరం మస్తాన్‌రావు దర్శకత్వం నిర్వహిస్తున్నారు. నిర్మాత: కె. విద్యాసాగర్, ఎం. కామ్.

మస్తాన్‌రావ్ - చక్రవర్తి సమ్మేళనంలో మరికొన్ని చిత్రాలు

టి. ఎల్. కాంతారావు తనయులు ప్రతాప్ బ్రదర్స్ నిర్మించే ప్రశాంతి మూవీస్ తొలి చిత్రానికి, జి. యుగంధర్ నిర్మించే రోహిణి క్రియేషన్స్ తొలి వన్నెల చిత్రానికి మస్తాన్‌రావ్-చక్రవర్తి పని చేస్తున్నారు.

"దారి తప్పిన మనిషి"

బి. మాలతీదేవి నిర్మించిన బ్లేజ్ మూవీస్‌వారి ''దారి తప్పిన మనిషి'' చిత్రం షూటింగ్ పూర్తయిందంటూ చిత్ర కథను టూకీగా వివరించారు డైరెక్టర్ బి. నరసింహారావు. ''చాలీచాలని జీతంతో ఎలాగో జీవయాత్ర సాగిస్తున్న ఓ రంగారావు పరుగులకుపోయి, తన కుటుంబంతోసహా అవమానాలపాలయ్యాడు. గత్యంతరంలేక చివరికి దొంగతనానికి కూడా దిగజారాడు. తత్ఫలితంగా జన్మవాత్సల్యాలనిచ్చిన జననీ జనకులను సైతం బాధపెట్టాడు. ముఖం చెల్లక, అప్పుల బాధకు తట్టుకోలేక ఇల్లువిడిచి ఎక్కడికో పారిపోయాడు. చెడు వ్యసనాలతో



'కాళి' లో సీమ

నామరూపాలు లేకుండాపోయే రంగారావులాంటి వారికి గుణపాఠం చెప్తుంది మా చిత్రం. ఇందులో నరసింహరాజు తొలిసారిగా ద్విపాత్రలు ధరించారు,'' అన్నారు నరసింహారావు. ఇంకా రోజారమణి, రూప, శ్రీలక్ష్మి, పండరీబాయి, వంకాయల, కాకరాల, కె. కె. శర్మ, తారాకృష్ణ పాల్గొన్నారు. పిళ్ళా శ్రీనివాస్ కథ, మాటలు సమకూర్చారు. విజయభాస్కర్ సంగీతం, బిపిన్ దాస్ ఛాయ, ఎం. ఎస్. మణి కూర్పు ఇతర హంగులు.

"తొలి కోడి కూసింది"

కె. బాలచందర్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నిర్మాత కానూరి రంజిత్‌కుమార్ వినాయకచవితినాడు ప్రారంభించే వన్నెల చిత్రానికి ''తొలి కోడి కూసింది'' అని పేరు పెట్టారు. ''పూర్తిగా గోదావరి తీర ప్రాంతంలో, ప్రకృతి రామణీయకత వెల్లివిరిసే పల్లెల్లో ఒకే షెడ్యూల్‌లో సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది,'' అన్నారు నిర్మాత. సీమ, సరిత, మాధవి, శరత్‌బాబు, రమణమూర్తి, గీతాప్రసాద్, సుబ్బారావు; జీవా ప్రభృతులతోపాటు 'శివాజీ' అనే ఎద్దు కూడా పాల్గొనే విషయం చదువరులకు ఇదివరకే తెలియజేశాను. గణేశ్‌పాత్రో సంభాషణల కర్త. ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీత దర్శకుడు. ఎం. వి. సుబ్బారావు నిర్వాహకుడు. గీతాలను ఆత్రేయ రాశారు.

పేకేటి దర్శకత్వంలో లక్ష్మి, కమలహాసన్

''మా భాయి అక్కినేని నాగేశ్వరరావు ఆశీస్సులతో అన్నపూర్ణా స్టూడియోలో ఒక కలర్ చిత్రాన్ని మా 'జయప్రభ' ప్రొడక్షన్స్ పతాకంలో త్వరలో ప్రారంభిస్తున్నా. లక్ష్మి హీరోయిన్‌గా తెలుగుతోపాటు కన్నడంలో కూడా నటిస్తుంది. ఒకవేళ కమలహాసన్ కాల్‌షీట్లు కుదిరితే, తెలుగు తమిళ భాషల్లోనే తీస్తాను. అందరికీ నచ్చే ఏ-వన్ కథ దొరికింది. ఒక విషయంలో దాపరికమేంలేదు. జాన్‌హాల్స్ రాసిన 'ఏ మేరీడ్ మై ఓన్ వైఫ్' ఆధారంగా తీయబోతున్నాను. కొన్ని కీలక సన్నివేశాలను విదేశాలలో కూడా తీయాలని ఉంది. ఇప్పటికి ఇంతే సంగతులు, బ్రదర్!'' అన్నారు దర్శక నిర్మాత పేకేటి శివరాం ఇటీవల మద్రాసు విజయా సౌండ్ థియేటర్‌లో తను ఆంధ్ర ప్రభుత్వానికి తీసిపెడుతూన్న బాలల చిత్రం రికార్డింగ్ సందర్భంలో.

"పిల్ల జమీందార్"

ఎ. ఎన్. ఆర్., దర్శక రచయిత దాసరి నారాయణరావు కాంబినేషన్‌తో వై. అరుణ్‌ప్రసన్న నిర్మించే ''ఏడంతస్తుల మేడ'' వన్నెల చిత్రం పేరును ''పిల్ల జమీందార్''గా స్థిరపరచినట్లు ఈ చిత్రాన్ని సమర్పించే ఎ. బి. రాములు తెలియజేశారు. ద్విపాత్రాభినయం నిర్వహించే ఎ.ఎన్.ఆర్. సరసన జయసుధ, సుజాత నాయికలు ఇంకా జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, కె. వి. చలం, జ్యోతిలక్ష్మి ఆదిగా గలవారున్నారు. కాశ్మీర్‌లో షూటింగ్ అనంతరం ఆగస్టు 21 నుంచి 31 వరకు అన్నపూర్ణా స్టూడియోలో రెండవ షెడ్యూల్ జరుగుతుందని నిర్వాహకుడు కాకర్ల కృష్ణ చెప్పారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. సెల్వరాజ్ ఛాయాగ్రాహకుడు. శిల్పం, ప్రొడక్షన్ బను భాస్కరరాజు, కొడాలి బోసుబాబు నిర్వహిస్తున్నారు. బాలు సంకలనకర్త.



'రంగూన్ రౌడీ'లో కృష్ణంరాజు, భీమరాజు

సినిమా

మన ఊరి మారుతిలో ప్రమాదం నుండి తప్పించిన కోతి

నాటువైద్యుడు కోటయ్య చేసిన దుర్మార్గపు పనిని మారుతి (కోతి) కనిపెట్టి, అతను కలిపిన మందుసీసాను పట్టుకెళ్ళి, ఆ ఊరికి కొత్తగా వచ్చిన డాక్టర్‌కు అందజేసింది దాన్ని తీసుకొని కోటయ్య దగ్గరికి డాక్టరు, మారుతి, సీతాలు వచ్చారు.

సీతాలు : మనుషుల కళ్ళు కప్పగలవుగానీ, నా మారుతి కళ్ళు కప్పలేవు. నువ్వు సీసాలో విషం కలపడం నా మారుతి చూడబట్టి సరిపోయింది. లేకపోతే, ఇంకేమన్నా వుందా?

కోటయ్య : విషమే కలిపానని ఈ కోతి చెప్పిందా? ఎలా చెప్పింది? నోరుందా? యెదవతొత్తు – మాట్లాడిందా?

సీతాలు : మరింకేం? ఈ సంగతి పంచాయితీలో పెట్టి, పెద్దలముందు ఆ మందు తాగి – విషం లేదని నిరూపించి, నిజాయితీపరుడవనిపించుకో – పద!

డాక్టరు : ఏం? అంత కంగారుపడుతున్నారు? సీతాలు అన్నట్లు – ఈ విషయం పెద్దలదాకా వెళ్తే, మీ బ్రతుకేమవుతుందో తెలుసా?

కోటయ్య : డాక్టరుబాబూ! యెదవతొత్తు కొడుకుని బుద్ధి గడ్డి తింది. ఈ తప్పు క్షమించారంటే, మా ముంతగాడి చర్మం ఒలిచి, మీకు చెప్పులు కుట్టిస్తాను. ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేయను. మీతోడు.

సీతాలు : జాగ్రత్త!

ఛాయాగ్రాహకుడు పి. దేవరాజ్ సమర్పించే శ్రీ చేతనా చిత్ర "మన ఊరి మారుతి" వన్నెల చిత్రంలో ముత్యాలు, సీతాలుగా తల్లీకూతుళ్ళ ద్విపాత్రలను ప్రభ పోషించింది. మురళీమోహన్ హీరో. ఇంకా కాంతారావు, కె. కె. శర్మ, సాక్షి రంగారావు, రాళ్ళపల్లి, మిఠాయి చిట్టి, భూసారపు, రాధాకుమారి, జూనియర్ భానుమతి, టొమేటోలక్ష్మి పాల్గొన్నారు. పి.శేఖర్ దర్శకుడు.★



'మండే గుండెలు' లో జయసుధ


" కొట్టొచ్చేటట్లున్న రూపం!"
ప్రజలు మీరు ధరించిన బట్టలు చూసి అసూయపడేందుకేమరి
మదురా బట్టలు
మదురా కోట్స్ ఉత్పాదన

సామెతల కథలు

పుష్పక విమానం

పుష్పక విమానాన్ని తయారు చేసింది విశ్వకర్మ అనే దైవశిల్పి. విశ్వకర్మ తండ్రి ప్రభాసుడు. తల్లి యోగసిద్ధి, భార్య ప్రహ్లాదిని! సూర్యుని భార్య సంజ్ఞ యితడి కుమార్తెయే!

దేవలోకంలో, నగరాలు నిర్మించటం, భవనాలు కట్టటం, ఆయుధాలు మొదలగునవి తయారు చేయటం యితని వృత్తి. ఇతడి కుమార్తె సంజ్ఞ తన భర్త, సూర్యుని కాంతికి తాళలేక పోయింది. అప్పుడితను సూర్యుని సానపట్టాడు. ఆ రాలిన చూర్ణంతో చక్రాన్ని తయారు చేసి విష్ణువుకు యిచ్చాడు. ఇదే విష్ణుచక్రం. ఇంద్రుని కోరికపై భూలోకంలో పాండవులకు ఇంద్రప్రస్థపురాన్ని, మయసభను, నిర్మించింది కూడా యీ విశ్వకర్మే.



ఒకరోజున విశ్వకర్మ తన రథంలో వెళుతూ సింగారించుకుని, [illegible] యింటికెళ్లుతున్న అప్సరస ఘృతాచిని చూశాడు. మతి చలించి, మోహావేశంతో తన కోర్కెను తీర్చివెళ్లమన్నాడు. ఆమె నిరాకరించింది. విశ్వకర్మకు కోపంవచ్చింది. భూలోకంలో అబ్రాహ్మణుల యింట పుట్టమని ఆమెను శపించాడు. ఆమె "నీవూ భూలోకంలో పుడతావు" అని తిరిగి శపించింది. విశ్వకర్మ తన పొరపాటు గ్రహించాడు. తనను శాపవిముక్తుడ్ని చేయమని బ్రహ్మను ప్రార్థించాడు. అప్పుడు బ్రహ్మ, విశ్వకర్మ భూలోకంలో బ్రాహ్మణ యింట పుట్టేటట్టు వరమిచ్చాడు.

ఘృతాచి, [illegible] యింటా, విశ్వకర్మ, బ్రాహ్మణ యింటా పుట్టారు. విశ్వకర్మ ప్రయాగలో జపం చేసుకొంటుండగా. అటువచ్చిన ఘృతాచిని చూశాడు. ఒకరి నొకరు గుర్తించారు పూర్వస్మృతులు గుర్తుకొచ్చాయి. ఇదరూ ప్రణయానందాన్ని అనుభవించారు.

విశ్వకర్మ పుష్పక విమానాన్ని చేసి బ్రహ్మకిచ్చాడు. బ్రహ్మ, దానిని కుబేరునికిచ్చాడు


కుబేరుడు రావణునకు అన్న, సవతితల్లి కొడుకు. కుబేరుడు ఆ పుష్పకవిమానంపై తిరుగుతూండగా, రావణుని తల్లి చూసింది. సహించలేక పోయింది రావణుని, ఎలాగైనా ఆ పుష్పక విమానాన్ని సంపాదించమని రెచ్చగొట్టింది. రావణుడు, కుబేరుని, ఓడించి, బలాత్కారంగా, ఆ పుష్పక విమానాన్ని తనదిగా చేసుకున్నాడు.

రామరావణ యుద్ధంలో, రావణుడు చనిపోయిన తరవాత, విభీషణుడు రాజయ్యాడు. అతడు పుష్పక విమానాన్ని శ్రీరామచంద్రుని కిచ్చాడు. శ్రీరామచంద్రుడు అందరితో కలిసి దానిలోనే అయోధ్యకు ప్రయాణమై వెళ్లాడు. తరువాత శ్రీరామచంద్రుడు తిరిగి దానిని కుబేరునకు యిచ్చాడు. కుబేరుడు తిరిగి మరల శ్రీరామచంద్రునికే పంపాడు. దీనిలో వెళ్లే శ్రీరాముడు శంభుకుడ్ని సంహరించాడు.

మేరుపర్వత శిఖరాకారంలో నిర్మించబడి, సూర్యసమాన కాంతులతో తేజరిల్లుతూ, ఎక్కడికంటే అక్కడకు, ఎంత వేగముతో అంటే అంత వేగంతో, మేఘంవలె వెళుతుంది ఆ పుష్పక విమానం. బంగారంతో చిత్ర విచిత్రంగా తయారు చేయబడిన వివిధ భాగాలతో, మణులతో పొదగబడిన కిటికీలుగల బంగారు భవనాలతో, వజ్ర, వైఢూర్యాలతో పొదిగిన వేదికలతో, మండపాలతో, తెల్లటి పతాకాలతో, ఎంతో శోభాయమానంగా తయారు చేశాడు విశ్వకర్మ, పుష్పక విమానాన్ని. వీటన్నింటికీ తోడు, మట్టూ ఉన్న, చిన్న పెద్ద గంటలు చేసే ధ్వని, చాలా మధురాతిమధురంగా, వీనులకు విందును కలిగిస్తుంది.

ఎంతమంది ఎక్కినా, యీ పుష్పక విమానములో యింకా చోటుంటుంది. అది దీని ప్రత్యేకత సీతారామ లక్ష్మణులేగాక, శ్రీరామ పట్టాభిషేకం చూడాలని, విభీషణుడూ ఎంతోమంది అతడి అనుచరులూ, సుగ్రీవుడూ, మొదలగు వానర బృందం, వారి వారి కుటుంబాలతోనూ, పుష్పక విమానంలోనే అయోధ్యకు వెళ్లారు. దీనిని బట్టి దానిలో ఎంతమంది ప్రయాణంచేయ వచ్చునో ఊహించవచ్చు. ఈ విషయంలో మట్టుకు, మన రైళ్లూ, బస్సులూ, పుష్పక విమానాన్ని కేమి తీసిపోవు. అందుకనే మనం రైలునుగానీ, బస్సునుగానీ చూచి "అది పుష్పక విమానంరా" అంటూండటం కద్దు.

– *పద్మావతి గంగాధర్*


NEW! NON-SOGGY BLUE DETERGENT CAKE
AVIX
WASHES DIRT OUT, PUTS WHITENESS IN
కొత్తది!
గోద్రెజ్ సమర్పణ
ఎవిక్స్
నీలిరంగు డిటర్జెంట్ కేక్
మురికిని లాగి పారేస్తుంది.
అదనంగా తెల్లదనాన్ని అందిస్తుంది
ముద్దగా అయిపోని
ఎవిక్స్
నీలిరంగు డిటర్జెంట్ కేక్
చాలాకాలం ఆటే వచ్చేది
ఎవిక్స్ బట్టలకు తెల్లదనాన్ని, తళతళను కలిగించేందుకు సరిక్రొత్త మార్గం.
ఎవిక్స్‌తో మురికి వదిలి పోతుంది.
ఎవిక్స్ లో తెల్లదనాన్ని అందజేసే శక్తివంతమైన పదార్థం ఉంది. అది మీ బట్టలకు ఇంతకు ముందెన్నడూ లేనంత తెల్లదనాన్ని, తళతళను సమకూరుస్తుంది.
ఎవిక్స్ ప్రత్యేకంగా సూత్రీకరింపబడింది. ఇది ముద్దగా కాదు, గరుకుగా అయిపోదు.
ఎవిక్స్ ఒకే ముక్కలా పడుంటుంది గనక పూరిగా అరిగిపోయేదాకా వాడేవీలు.
ఎవిక్స్‌తో మీరు ఎక్కువ బట్టలను ఉతికే సదుపాయం. పొదుపుచేసే అనువు. నిజానికి డిటర్జెంట్ సబ్బు బిళ్ళలు అలా ఉండాలనేగా మీరు కోరుకున్నేది—అందుకే నేడే కొనండి.

పిల్లలలో కాన్సర్!

భయంకరమైన కాన్సరు పెద్దవారికే గాక పసి పిల్లలకు కూడా వస్తోందట. రాచకురుపు అనే ఈ భయంకర వ్యాధి వల్ల మన దేశంలోనే ఏటా పదహారు వేలమందికి పైగా పసిపిల్లలు చనిపోతున్నారట. నెలలో రోజుల పసిగుడ్డుల్లో కూడా వున్నాయట.

కుక్క వినికిడి శక్తి!

కుక్కకి మనిషికన్నా వినేశక్తి పదిరెట్లు ఎక్కువ వుంటుందట. దాని శ్రవణేంద్రియం మానవ శ్రవణేంద్రియానికి పదిరెట్లు శక్తి కలిగి వుంటుందట. చీమ చిటుక్కుమన్నా దానికి వినిపిస్తుందట. గడియారం శబ్దం నలభై అడుగుల దూరంలో వున్నా కుక్కకు చక్కగా వినిపిస్తుందట. భగవంతుని సృష్టిలో మానవుడే చేతకాని జీవికదా! చీమని చూపినా ఎగిరిగంతేసే భయం ఒక్క మానవునికే వున్నది.

సినిమా పిచ్చి!

బిలాసపూరులో ఒక హిందీ సినిమా నూటయాభై మూడురోజులు ఆడితే ఆ నూటయాభైమూడు రోజులూ రోజూ తప్పక ఓ అరవై యేళ్ళ విధవరాలు ఆ సినిమా చూసిందట. ఆమె రోడ్డుమీద తినుబండారాలు పెట్టి అమ్ముకునేదట. ఆ సినిమా హాలు సొంతదారులు ఆమెకు ఓ చీర, రవికగుడ్డ పెట్టి ఆఖరిరోజున సత్కరించారట.

అదృశ్యం అయిన పోలీసు అస్థిపంజరం!

తిరుపత్తూరు పోలీసుటాణాలో పనిచేస్తున్న కానిస్టేబులు 54 ఏళ్ల గోవిందసామి 1977 డిసెంబరులో కనపడలేదట. ఇదిగో వస్తాడదిగో వస్తాడని

సెన్సేషన్ డైరీ

ఎదురుచూసి, అనుమానంతో అతని భార్య నాగమ్మ గవర్నరుకు కూడా నివేదించిందట. అయినా అతని పత్తా తెలియలేదట. మొన్న తిరుపత్తూరు తాలూకా తామలేరిముత్తూరు గ్రామానికి చెందిన ధనపాల్ అనే అతన్ని పరశురామన్, దురైసామి అనే యిద్దరు చంపేసి, పోలీసులకు లొంగిపోయాడట. వీరిద్దరూ జైల్లో కూర్చుని తమ ఘనతలు చెప్పుకుంటూ రెండేళ్ల క్రితం గోవిందసామిని చంపి, మొగలిపొదల క్రింద గోతిలో పాతిపెట్టిన వైనం ప్రకటించారట. తరియాలం అనే గ్రామంవద్ద పాతిపెట్టినట్టు ఎరుకపిస్తే పోలీసులుపోయి, అక్కడ త్రవ్వి అస్థిపంజరాన్ని తీశారట. ఆ ఎముకల పోగును పరిశోధనకు పంపారట.

కైలాసనాథ స్వామి ఆలయంలో శిలా విగ్రహాల చోరీ!

తమిళనాడుకు చెందిన తారమంగళం అనేవూరిలో కైలాసనాథస్వామి ఆలయం సుమారు పదిహేనొందల సంవత్సరాలనాటిదట. ఈ ఆలయంలో అపూర్వమైన అపురూపమైన శిలా విగ్రహాలు ఉన్నాయట. యాత్రికులు యివి చూడడానికి తెగ వస్తూంటారట. అయితే మొన్న 31వ తేదీన రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో ఎవరో కొందరు ఆ ఆలయంలో జొరబడి, కాపలాదారుడు 50 ఏళ్ల కందస్వామిని దారుణంగా చంపేసి, మూడులక్షల కిమ్మత్తు చేసే శిలల్ని ఎత్తుకు పారిపోయారట. పూర్తైనా మాటు పడగకుండా ఇలాంటి దారుణ సాహసకార్యాన్ని అవిఘ్నంగా ఎవరు నెరవేర్చుకున్నారని పోలీసు విచారిస్తోందట.

ఆత్మహత్యకి దారితీసిన ఆలుమగల తగాదా!


మద్రాసు పూనమల్లికి చెందిన 40 ఏళ్ల శివాకు 30 ఏళ్ల సరస్వతికి నాలుగేళ్ల క్రితం పెళ్ళయి, యిద్దరు పిల్లలట. మూడు నెలల క్రితం భార్యాభర్తలకు పోట్లాటలువచ్చి, అవి చాలా ఎక్కువై, సరస్వతి భర్తను వదిలి తన పుట్టింటికి వెళ్లిపోయి, తిరిగిరమ్మని బతిమాలినా, రానన్నదట. దాంతో పిల్లలను శివా తనవద్దే వుంచేసుకున్నాడట. భర్తను చెండనాడుకున్నా, పిల్లలను చూడకుండా ఉండలేక, చూడనీలేక మనస్సువిరిగి, సరస్వతి విషం త్రాగేసిందట. విషం త్రాగాక ఒక్కసారి పిల్లలను చూడాలనిపించి అర్ధరాత్రి భర్తయింటికి వెళ్లి, తలుపు తట్టేసరికి అత్తగారొచ్చి తలుపుతీసిందట. నేరుగా పిల్లల వద్దకు పరుగునవెళ్లి వారిని ఎత్తుకుని, ముద్దాడి, ముద్దుగా కూలి, చనిపోయిందట.

మద్రాసు కార్పొరేషన్ నిర్ణయం!

నగరంలోని చెత్తాచెదారాలను తీసి, శుభ్రం చేయడానికి రాత్రే మంచి సమయమని తమిళనాడు మద్రాసు కార్పొరేషను నిర్ణయించి, మద్రాసు నగరాన్ని శుభ్రపరచడానికి రాత్రి తొమ్మిది నుంచి మూడు వరకూ టైము కేటాయించిందట. ఈపనికి పన్నెండు లారీలూ, 120 మంది పనివారినీ కేటాయించి నగరాన్ని రాత్రిపూటే శుభ్రపరచే కార్యం ఆరంభించిందట కార్పొరేషన్ ఆఫ్ మద్రాస్! వెరీఫైన్!

వ్యత్యాసం

రాణి మోహనరావు



'రాజయ్య వచ్చేడు.... పంపమంటారా?' వినయంగా అన్న సెకటరీ మాట విన్న నాగరాజు... కొంగగట్టిన చుట్టను పక్కదేలో దులుపుతూ.... పంపమన్నట్లుగా తలూపేడు....

నాగరాజు— పేరుపొందిన ధనవంతుడు. ఆయన కెంత ఆస్తుందో లెక్క కట్టలేం— ఆయనకు కొన్ని కంపెనీలో పరోక్షంగా— మరి కొన్నింట్లో ప్రత్యక్షంగా షేర్లున్నాయ్. అవూళ్లో ఆరంతస్తుల మేడ కట్టేద్దామని ఆరేళ్లనుంచి ఆలోచిస్తున్నాడు. ఇప్పుడతడున్న భవంతి— అతని కంటికి భవంతిలా లేదు— కుటీరంలా వుంది.

సరిగ్గా నాల్రేళ్ల క్రితం—

వూరికి దూరంగా వున్న బంజరు భూమిని అతి తక్కువ ధర్లో కొనేసేడు. అప్పట్నించీ ఆ భూమి నలాగే ఎండకీ— వానకీ వొదిలేసేడు. అలా వొదిలేసిన ఆ స్థలంలో ఆరంతస్తుల మేడ కట్టాలనుకున్నాడు. అన్నీ కుదిరేయ్. ఆ మేడ దగ్గరుండి కట్టించాలంటే నాగరాజుకు క్షణం తీరిక లేదు. నమ్మకమైన మనిషి కావాలి. బజార్లో డబ్బిస్తే కావల్సిన వస్తువులన్నీ దొరుకుతాయ్. కాని— నమ్మకంవున్న మనిషి— నీతి— తల్లి— దండ్రులు దొరకరని నాగరాజుకు బాగా తెల్సు.

'మరి తన పనెలా పూర్తవ్వాలి?' అని దీర్ఘంగా ఆలోచించేడు నాగరాజు. అలా ఆలోచిస్తున్న అతని మెదడులో ఓ మెరుపు మెర్సింది. రాజయ్య— జ్ఞాపకం వచ్చేడు. ఆలస్యం చేస్తే అమృతం విషమౌతుందని గ్రహించి— రాజయ్యని రమ్మని కబురు చేసేడు—

—రాజయ్య వచ్చేడు. ఆ మాట విన్న నాగరాజు— నాగస్వరం విన్న పాములా (సంతోషంగా) వూగిపోయేడు.

*　　*　　*

'రాజయ్యా— నువ్వు కూర్చోవల్సిన చోటక్కడకాదు ఇక్కడ...' అని తన పక్కనే చోటు చూపించేడు.

రాజయ్య సోఫాలో ముడ్చుకొని కూర్చుండిపోయేడు.

'కాఫీ తీసుకో'— అని పొగలు కక్కుతున్న కాఫీ అందించేడు నాగరాజు.

కాఫీని ఆబగా అమృతంలా తాగుతున్నాడు రాజయ్య.

'రమ్మని తెలకుండట—' కాఫీ కప్పును జాగ్రత్తగా టీపాయ్ మీదుంచుతూ అన్నాడు రాజయ్య.

'అవును నీతో పనుంది... నువ్విప్పుడేం చేస్తున్నావ్?'

నాగరాజు అడిగిన ప్రశ్నకు— రాజయ్య తన కుటుంబ గాథంతా చెప్పి 'మీ దగ్గరేదేనా పనుంటే చూడండి.' ప్రాధేయంగా అన్నాడు రాజయ్య.

తను పనుంది చేస్తావా? అని అడగకుండానే— రాజయ్యే తనను పనిమ్మని కోరేడు— నాగరాజులో ఏర్పడిన సంతోషం పైకి కన్పించకుండా—

'రావయ్యా— రెపట్లో మేడ కట్టడం మొదలు పెడ్తాను. యీ వయస్సులో కూలి పనివ్వడం భావ్యం కాదు. పనివాళ్ల మీద పెత్తనం చేస్తుండు ప్రగాని' నాగరాజు హామీ యిచ్చేడు.

సోఫాలోంచి రాజయ్య లేచి వినయంగా నమస్కరించి వెళ్ళిపోయేడు.

*　　*　　*

'రమరీసారి క్షమించండి' దీనంగా అన్నాడు సోములు.

'సరే. నువ్వు సాధేను పడుతున్నావ్ కనక వుద్యోగం లోంచి తీసెయ్యకుండా వొదిలేస్తున్నా... దొంగతనం అంటే నాకు వొళ్ళు మంట మీవాడు దొంగతనం చేస్తూంటే నాకు దొరికేడు— ఈసారి వొదిలేస్తున్నా— ఈ రోజు నుంచి మా యింట్లో వుంచను. మా ఫ్యాకరీకి మారేస్తున్నా...' అన్నాడు రాజయ్య.


'అట్లాగే బాబు' వెళిపోయేడు సోములు.

'ఓడలు బళ్ళౌతాయ్— బళ్ళు ఓడలౌతాయ్—' అన్న సామెత నాగరాజు— రాజయ్యల విషయంలో నిజమైంది. నాగరాజు అనతి కాలంలో తెలివి వల్ల ధనవంతుడయేడు. రాజయ్య పరిస్థితి తారుమారైంది. నాగరాజు ఆ వూళ్ళో ధనవంతుల జాబితాలోకి చేరేడు అతనాస్తి పాల పొంగులా రోజు రోజుకు హెచ్చింది.

*　　*　　*

రామరావు సి. యింట్లో గడియారం పదిగంటలు కొట్టింది. ఆలోచనల్లో మునిగి తేల్తున్న నాగరాజు తేరుకొని తనొచ్చి

ధర్మ పథం



బులుసు వేంకట రమణయ్య

"మీకేమండి! మీరు మహారాజులు! ఏ లోపం లేదు. నివాసానికి అందమైన- సమస్త సదుపాయాలతోను కూడి ఉన్న యిల్లు; ఖర్చు పెట్టేందుకు కావలసినంత ధనం, పని పాటులు చెయ్యడానికి చెప్పచేతల్లో ఉన్న బలగం, రెండు చేతులా సంపాదిస్తున్న కొడుకులు.- మీ కెట్టి సుఖానికీ లోపం లేదు. మీ రెంతో అదృష్టవంతులు!" అని ఎట్టి లోపమూ లేని తన్ను చూసి, యితరులు అంటూ వుంటే అటి సౌకర్యాలు గల వ్యక్తి మురిసి పోవచ్చు. నిజమే! అతడు ఎంతో అదృష్టవంతుడుగా కనబడవచ్చు.

నిజమైన సౌఖ్యం

కాని అతనికి కలిగే యీ సౌఖ్యం బయటి వస్తువుల మూలంగ కలిగినదే! పైగా వాటికి అలవాటు పడిన వ్యక్తికి- ఆ తర్వాత వాటిలో ఏ ఒక్కటి లోపించినా అతడు కుంగిపోతాడు. సంతోషం పటా పంచలవుతుంది. దీంతో బలహీనత ఏర్పడుతుంది. కదలలేని స్థితి కూడా సంభవించవచ్చును. బాహిరమైన సౌఖ్యం తాత్కాలికమనీ, క్షణభంగురమనీ అప్పుడుగాని బోధపడదు.

చాలా ఏళ్ళ కిందటి మాట! ఒక సుప్రసిద్ధ కవి వ్రాసిన రసవంతమైన పద్యాలు- తమ కుటుంబాన్ని గురించినవి చదివి "కవులలోను, పండితుల్లోనూ ఇలాటి అదృష్టవంతులు ఉంటారా?" అని అయనను మనస్సులోనే అభినందించాను. మరి కొద్ది ఏళ్ళకు అన్ని ఆశలూ పెట్టుకున్న కుమారుడు మరణించగా, దుఃఖ సముద్రంలో మునిగి ఆయన వ్రాసిన పద్యాలు వింతో పరితాపాన్ని, జాలిని కల్గించాయి. పై వాటివల్ల కలిగే ఆనందాన్ని యధార్థమని భ్రాంతి పడడం వల్ల యీ తీరని దుఃఖం కలిగిందని అనుకున్నాను.

నిజమైన సౌఖ్యం మనకు ఇతర వస్తువుల మూలంగా లభించేది కాదు. అంతరంగికమైనదే యథార్థమైన సౌఖ్యం. బయట కానవచ్చే యితర పదార్థాలతో దానికి సంబంధం లేదు నిర్వికార స్థితిలో ఉన్నప్పుడే అది లభిస్తుంది. ఆ నిర్వికార స్థితిని పొందాలంటే ఇతర వస్తువులతోడి సంబంధం తగ్గించుకోడానికి యత్నించాలి. తామరాకుపై ఉన్న నీటి బిందువు వలె నిర్లిప్తత కలగాలి అట్టి స్థితిలో కలిగే సౌఖ్యమే యథార్థమైనది.

* * *

వత్యాసం

గా బాగుండదే అనుకున్నాడు. అసహనంగా సోఫాలో కదిలేడు.

'నాగరాజా బాగున్నావా?' హాస్యంగా నవ్వుతూ అన్నాడు రామశాస్త్రి.

'మీ దయవల్ల బాగున్నా' నమ్రతగా అన్నాడు నాగరాజా

'నా దయేంకాదు- అంతా ఆ లోకేశ్వరి దయ' కుడిచెయ్యి పైకెత్తుతూ అన్నాడు రామశాస్త్రి.

యిరువురి మధ్య కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా కదిలేయి.

"నేను ఊరవతలున్న భూమిలో ఆరంతస్తుల మేడ కడ్దామని అనుకున్నా- అన్నీ సిద్ధంగా వున్నాయ్. యిప్పుడు కట్టడం ప్రారంభించాలి. ముహూర్తం మీరు నిర్ణయిస్తే పని ప్రారంభిస్తాను. అందుకే మీ దగ్గర కొచ్చేను!" నాగరాజా చెప్పిందంతా విని రామశాస్త్రి లోపలకెళ్ళి పావుగంట తర్వాత వచ్చి 'నాగరాజా విధియా లక్ష్మివారం పుదయం (తెల్లవారగట్ల) మూడగా ఏభై నిమిషాలకు శంకుస్థాపన- ముహూర్తం దివ్యంగా వుంది. నేనా టైముకు వస్తాను. శుభం-' రామశాస్త్రి అన్నాడు.

నాగరాజు సోఫాలోంచి లేచి పిల్లకాలాల్చీ జేబులోంచి ఓ కవరు తీసి టిపాయ్ మీదుంచి రామశాస్త్రికి నమస్కరించేడు.

* * *

రామశాస్త్రి ముహూర్తం గొప్పదా? లేక నాగరాజు డబ్బు గొప్పదా? అంటే చెప్పలేం ... కాని నాగరాజు మేడ కట్టడం ప్రారంభించిన లగాయితు రాత్రీ పగలూ- నిద్రనీ- తిండినీ మర్చిపోయి పని దాచుకోకుండా పనిచేస్తూ కూలీలచేత పనిచేయించేడు రాజయ్య.

* * *

'అంతా ఆ లోకేశ్వరీమాత దయ వచ్చే శుక్రవారం ఉదయం 8 గం. గృహప్రవేశం చెయ్యి- సత్యన్నారాయణ వ్రతం- అన్నదానం చెయ్యి నువ్విలాగే ప్రతి ఏటా నూతన గృహ ప్రవేశం చెయ్యాలి. శుభం భూయాత్' దీవిస్తూ అన్నాడు రామశాస్త్రి.

రామశాస్త్రి దీవనకు జవాబుగా నాగరాజు ఓ బరువైన కవరిచ్చి భక్తిగా నమస్కరించేడు ఏదో చిన్న కానుక.

'సంతోషం' - నాగరాజా- రేపు శనివారం మా పెద్దమ్మాయి పురిటికొస్తోంది- పిల్లలవాణ్ణి- నాలాంటివాడికి రాబడికన్నా- ఖర్చెక్కువ. యీ విషయం మీకు తెలియంది కాదు- యీ గండం నువ్వే గట్టెక్కించాలి.' అన్న రామశాస్త్రి మాటలకు-

'ఎంత అవసరం వుంటుంది?'

'ఓ రెండొందలైతే- కార్యం గట్టెక్కుతుంది.'

నాగరాజా మౌనంగా జేబులోంచి రెండొందలు తీసిచ్చేడు.

'మీ తృప్తి- ఆశీస్సులే నాకు శ్రీరామ రక్ష' అన్నాడు నాగరాజా.

* * *

అనుకున్న టైముకు అంతా వచ్చేరు. రాజధాని నుంచి భవనాల మంత్రి వచ్చి ఆరంతస్తుల మేడ ప్రారంభోత్సవంచేసేరు. వచ్చిన అతిథులంతా నాగరాజా మేడనీ- అతన్నీ పొగిడేరు. సుష్టుగా భోంచేసి వెళ్ళిపోయేరు. వాళ్ళ పొగడ్తలకు నాగరాజా పొంగిపోలేదు నాగరాజా ఇతర్ల పొగడ్తలకు పొంగిపోడు- తిట్లకు కృంగిపోడు. అన్నిటినీ

నిమానంగానే చూస్తాడు. ఏవరేమన్నా ఓ చిర్నవ్వు నవ్వుతాడు అదే అతన్లో వున్న ప్రత్యేకత.

రాత్రి పదైంది -

వచ్చిన వారంతా వెళి పోయేరు నాగరాజు వాలు కుర్చీలో పడుకుని చుట్ట కాలుస్తున్నాడు.

'రాజయ్య వచ్చేడు- పంప మంటారా' సెక్రటరీ అన్న మాట విని పంపమన్నట్టుగా తలూపేడు—నాగరాజు.

రాజయ్య వచ్చేడు.

'అంతా వెళ్లేరా ?' చుట్టపొగ గాల్లోకి వొదుల్తూ అన్నాడు నాగరాజు.

'అంతా వెళ్లేరు- కూలీలకు యివ్వాల్సిన సొమ్మిచ్చి పంపేసాను బాబు' రాజయ్య మొహంలో ఆనందం తృప్తి కనపడుతున్నది.

'నీ శమకి సంతోషంగా యిస్తున్నా తీసుకో' అని వందరూపాయలు ఇచ్చేడు నాగరాజు.

'బాబూ ఏదో బతికి చెడ్డాను - మీరు నా కొడుకు లాంటి వారు. మీ దగ్గర తల దాచుకుందామని వచ్చేను. మీరు మేడ కడ్తున్నామని పని చూపించారు - నా చేతి మీదెన్నో ఇళ్లు- మేడలు కట్టేను - నా ఫ్యాక్టరీ ద్వారా వింతరో బతికేరు. నా పరిస్థితీనాడు మారింది. ఈ మేడ నాదనే ఉద్దేశంతో కట్టించేను- మొన్న మా అమ్మాయి పురిటి కొచ్చింది. ఆస్పత్రిలో డాక్టర్లు తనిఖీచేసి ఖరీదైన మందులు వాడమన్నారు— నా పరిస్థితి మీకు తెల్సు - మీరెలా అయినా యీ కష్టం గట్టెక్కించాలి.' అని ఆశగా అన్నాడు రాజయ్య.

'రాజయ్యా నువ్వు చెప్పిన విషయాలు యదార్థమే- నే కాదనను. నీ కష్టం గుర్తించని నీచుణ్ణి కాను. అందుకే నీకు రావల్సినసొమ్ము దప దఫాలుగా యిచ్చేసేను. యింకేం యివ్వలేను (నువ్వు అంతో యింతో కూలీల దగ్గర సొమ్ము మినహాయించుకొనే వుంటావ్)' అని మనసులో అనుకొని తన బాధ్యత తీరిందన్నట్టుగా రాజయ్య వెంపు చూసేడు నాగరాజు.

రాజయ్య నాగరాజు వెంపు చూడకుండా వందరూపాయలు అయిష్టంగానే తీసుకున్నాడు.

* * *

ఆకాశం నిర్మలంగా వుంది—

వెన్నెల కాంతిలో చంద్రుడు వెండి కంచంలా మెరిసిపోతున్నాడు. రాజయ్య నాగరాజు మేడ దటి రోడ్డుమీద కొచ్చేడు. నాగరాజు చేసిన పనికి (మోసానికి) రాజయ్య బాధపడ్లేదు. రాజయ్య మనస్సు కదలని సరస్సులా నిర్మలంగా వుంది. అనుభవాలు జీర్ణించుకున్న మునిలా నడుచుకుంటూ అలా వెళిపోయేడు రాజయ్య.

దానికో దారి చూడమని రోజూ పోరుతుంది పైడమ్మ. అంతా విని, వెకిలిగా నవ్వి బయటకు వెళిపోతాడు నరసయ్య. వీడు పని చేసే రైసుమిల్లు యజమాని నాయుడు. "ఏరా, నీ బొట్టికి సంబంధాలేవైనా చూస్తున్నావా? పిల్ల గుఱ్ఱంలా ఎదిగి వుంది" అడిగేవాడు.

"నాకాడ యేముంది దొరా! దాని రాత యెట్టా వుందో అట్టాగే జరుగుద్ది." భవబంధాలకు అతీతుడ్ని అన్న ధోరణిలో జవాబిచ్చేవాడు నరసయ్య.

పొద్దు రెండు గంటలు దాటుతూంది. పైడమ్మకు చిన్నాయిని చూస్తుంటే ప్రాణాలు కొట్టుకు పోతున్నాయి. ఆ చిన్న డొక్క యిలా మాడి పోతుందో? సాధారణంగా అందరు తల్లులు లాగే పైడమ్మ ఆలోచిస్తూంది.

"ఒసేవ్ సెంద్రీ! నాయుడుకాడి కెళ్ళి, కుసిన్ని బియ్యం అడిగొస్తా. గంజి కాస్తాను." కూతురు నుద్దేశించి అన్నది పైడమ్మ.

చంద్రి అసహ్యంగా ముఖం పెట్టి, "ఛత్! అడుక్కునే యెకిలి నాయాల. మింగేలా సూత్తా, యెదేటో తిమ్మిరి కూతలు కూస్తాడు. నే నెల్లనే" అన్నది.

"అట్టాంటవేటి బిడ్డా! డబ్బున్నోళ్ళ జబ్బే యిది. ఆ కూతల్ని లెక్కసెయ్య మాకు." అనునయంగా అన్నది పైడమ్మ.

ముందు వెళ్ళకూడదని నిర్ణయించు కున్నా, తీరా చిన్నాయి తిండిలేక చచ్చిపోతా డేమోనన్న భయంతో, నాయుడు దగ్గరకు వెళ్ళడానికి ఒప్పుకుంది.

చేట చంద్రి చేతికిచ్చి "బేగె వొచ్చెయ్ బిడ్డా" అంది పైడమ్మ.

నాయుడు యింటికేసి అడుగు లేస్తుంది చంద్రి. వయస్సు పొంగుల్ని చూస్తూ, ఈలలు వేస్తున్న అల్లరి మూక ఆగడాన్ని అలవాటుగా భరిస్తూ, బజారు వెంట నడుస్తూంది. నాయుడు యిల్లు అక్కడికి రెండు ఫర్లాంగుల దూరంలో వున్నది. నడుస్తున్న చంద్రి హఠాత్తుగా ఒక బట్టల షాపు ముందు ఆగింది. షోకేసులో రెడిమేడ్ బట్టల జత చిన్న పిల్లలది వుంది. కొట్టు బయట నుండే దాని వెల విచారించగా పది హేను రూపాయలని తెలిసి చంద్రి మన స్సులో రకరకాల ఊహలు చెలరేగాయి. సరిగ్గా ఆ జత చిన్నాయికి సరిపోతుంది. అదేసుకుంటే చిన్నాయి అచ్చం దొరబిడ్డలా గుంటాడు. క్షణ కాలం మురిసిపోయి, లోపల లేమి భావం తళుక్కుమనగా, నాయుడి యింటికేసి భారంగా కదిలింది. నాయుడు బయట నుండే చంద్రిని చూసి గుటకలు మింగుతూ,

"అరే నువ్వాటే చంద్రీ! రాయే. రా... యేటిలా వచ్చావ్" శల్యపరీక్ష ఆరంభిస్తూ అడిగాడు.

"పొద్దుగాల నుండి మా అయ్య పత్తాలేడు. అమ్మ కుసిన్ని బియ్యం అడిగి తెమ్మని నన్ను తోలించింది" తలవంచుకొని చెప్పింది చంద్రి.

"మీ అయ్య కేటి ఎక్కడున్నా తాగి తొంగుంటాడు. అద్సరేగాని నువ్వేంటే అలా నల్లబడ్డావ్ మీ అయ్య సంబంధా లేవన్నా చూస్తున్నాడా?"

"అయ్యన్నీ యిప్పు డేటికిలే దొరా! కుసిన్ని బియ్యం యిప్పించండి. ఆనక మా అయ్య కూలీలో పట్టుకోండి."

"హన్నన్న... ఏంతమాటన్నావే... నీ దగ్గర డబ్బులు తీసుకుంటానా?.. సరే అలా నిలబడి పోతావేటే. లోనికి రా. బియ్యం కొలుస్తాను."

లోనికి దారి తీస్తున్న నాయుడిని అనుసరించింది చంద్రి. గాదె దగ్గర ఆగి, "ఒసేవ్ చంద్రీ! నీకున్న అందం, ఏ సినిమా స్టారుకూ లేదే సరిగ్గా పోషణ లేక యిలా వున్నావు గాని, ఆ నిగనిగలు ... ఆ తళతళలు..." వెకిలిగా నవ్వుతూ బుగ్గలు నిమరబోయాడు.


"దొరా! బియ్యం యిప్పించండి. యాళవుతోంది. నేపోవాలి" భయంగా చూస్తూ అన్నది చంద్రి.

"ఏటే చంద్రీ ఆ బెంగ. అడిగేకొద్దీ, అందలం ఎక్కుతావ్. యాభై కాగాయలిస్తాను, మాంచి ఫస్టుక్లాసు చీర కొనుక్కుందువుగాని. బాగువుంటుంది నీకు. నేర్చుకోవే యెంతో మొగమా?" భుజంమీద చెయ్యి వేశాడు నాయుడు.

ఏడపును బిగబట్టుకుని, విసురుగా పారిపోయి యింటికి వచ్చింది చంద్రి. నాయుడు తంతు ఈరోజు కొత్త కాదు, చంద్రి కనపడినప్పుడల్లా యిలానే వేధించేవాడు.

ఆశగా ఎదురు చూస్తున్న తల్లిముఖం చూడలేక, జరిగింది చెప్పలేక, నాయుడి యింటికి తాళం వేసుందని చెప్పి, చాప మీద వాలిపోయింది చంద్రి. ఉస్సురని నిట్టూర్చి, చుట్టుపక్కల గుడిసెలకెళి, వాళ్ళవేత లేదనిపించుకుని చిరాకుగ యింటికివచ్చింది. తిండి లేక నీరసం, పరిస్థితులు ప్రసాదించిన నిస్పృహాంతత నిప్పులా రాజుకుపోయి, కోపంతో, కచ్చతో యింకా యింటికి చేరని నరసయ్యను తిట్టిపోస్తూంది పైడమ్మ.

సమయం గడుస్తూంది. నెమ్మదిగా చీకటి వీచికలు చుట్టుముట్టుకుంటు న్నాయి. ఆ జీమూతంలో జీవచ్ఛవంగా వున్నదా గూడెం సగం గుడిసెల్లోనే



ఆకాశం నక్షత్రాల సముదాయంతో కళకళ లాడుతూంది. హఠాత్తుగా ఒక నక్షత్రంలోని భాగం ఉల్కా రూపంలో మండిపోతూ, దిక్కుమాలి, భూమ్మీద నిస్సహాయంగా రాలిపోయింది. మిగతా నక్షత్రాలు తమ కేమీ పట్టనట్లు చూస్తూ ఊరుకున్నాయి.

రెండింటికి యింటికి తిరిగి వచ్చింది చంద్రి. దడదడ లాడుతున్న గుండెలతో తడికను తోసుకుని లోపికి వెళ్లింది. ఎదురుగా పైడమ్మ నిప్పుల కురిపిస్తూ, కూతురు జుట్టు పట్టుకుని, "యాడనుండొత్తున్నావే బజారు దానా?" అని అరిచింది

తల్లి అరుపులకు జడిసి, కాస్త తమాయించుకుని, చేతిని విదిలిస్తూ, "యాడకెళ్లానే ... యేట్లోకి ... జాట్లాడుల' అంది తప్పించుకుంటూ.

జుట్టు ముడిని గట్టిగా పట్టుకు ఊపేస్తూ "యేట్లోనుండే వత్తున్నావే కంత్రీముండా! ఆడనే సావక, ఆ బురద నిక్కడెందుకు తెచ్చావే? ఆ... యేటే ఆ ముడి..." అని చీర చెంగుకు కట్టిన ముడిని విప్పింది పైడమ్మ. ఐదు పది రూపాయల నోట్లున్నాయి అందులో. అది చూసి, పెను రంకెలు వేస్తూ, "ఓసి! మాయదారి దానా! ఎంతకి తెగించేవే." బండబూతులు తిడుతూ చంద్రిని యెడా పెడా కొట్టడం మొదలెట్టింది పైడమ్మ.

ఇంతవరకూ తప్పతాగివున్న డబ్బంతా జూదంలో పోగొట్టుకుని, తూగుతూ, "సిం... సింతపూల రైకదానా..." అన్న పాటతో గుడిసెలోకి ప్రవేశించాడు నరసయ్య. వాడిని చూడగానే పైడమ్మ కోపం తారస్థాయికి చేరుకుంది. "ఓరి సచ్చినోడ! ఏం పుట్టుకరా నీది. పిల్లాంబిడ్డలు వున్నారన్న గేనం కూడా నేదు. నీ దినం చెయ్య!" దులపడం మొదలు పెట్టింది.

వెకిలిగా నవ్వుతూ "యేందే సిలకా! మంచి వుసారు మీదున్నావ్" అన్నాడు.

కసిగా నరసయ్యను నాలుగు బాది, "మాయనారోడా! నీ కూతురెంత పని చేసిందో సూడు — యిదంతా నీ వల్లే వచ్చింది. మగెదవ్వి. నువ్వు నాడెంగా వుంటే యిట్టా యెందుకు జరుగుద్ది." ఆయాసంతో ఆగింది పైడమ్మ.

అంతవరకూ నిద్రావస్థైన వాడి మొగతనం అప్పుడు మేల్కొంది.

"యేందేశ్! తెగపేలుతుండవ్! యేటి సేసిందేం?" కోపంతో పిడికెలు బిగిస్తూ అన్నాడు.

"దాన్నే అడక్కపోయావ్! నిఁవడితోటో కులికి యాభై రూపాయలొట్టుకొచ్చింది. థూ"

నరసయ్య అవతారం చూసేసరికి దాదాపు స్పృహ తప్పినంత పనయ్యింది చంద్రికి. ఈ గొడవకు చిన్నాయి లేచి భోరుమని ఏడవడం మొదలెట్టాడు

"ఎంత పన్జేసావే..." బండబూతులు తిడుతూ, గుక్క తిప్పుకోకుండా చితగ్గా తన్ని వదిలి పెట్టాడు. సగం దెబ్బలకే స్పృహ పోగొట్టుకుని మొదగా కిందికి జారి పోయింది చంద్రి.

కాసేపటికి నరసయ్య అలిసిపోయి చాప మీద పడుకున్నాడు. ఆరాత్రంతా పైడమ్మ ఏడుస్తూ కూర్చుంది.

* * *

ఏ మార్పు లేక నమూలుగానే తెల్లవారింది. అనాథలు, శోపహతుల ఆరిపోని ఆశలా సూర్యుడు ప్రకాశిస్తున్నాడు.


మధ్యాహ్నమైనా నరసయ్య చాపమీద నుండి లేవలేదు. గుండెలమీద చేతులుంచుకుని పైకి చూస్తున్నాడు. పైడమ్మ పొయ్యి దగ్గర కూర్చుని ఏదో అలోచిస్తూంది. చిన్నాయి కళ్లు తెరవడానికి భయపడి వూరుకున్నాడు. వాడి డొక్కలు విరిగిపడుతున్నాయి. చంద్రి ఒళ్ళంతా వచ్చి పుండయ్యింది తడిక కానుకుని గుమ్మంలో కాకుల రొద చూస్తూంది. అంతులేని నిశ్శబ్దం ఆ గుడిసెలో తాండవిస్తూంది. సెగపోకిన వెన్నెల సమయం కరుగుతుంది. అందరూ తప్పుచేసిన వారిలా ఒకరి ముఖాల నొకరు చూసుకోడానికి భయపడుతున్నారు. దరిద్ర దేవత వాళ్ల కనుకూలమైన వాతావరణాన్ని కలిగిస్తూంది. సాయంత్రం గడిచి చీకటి పడుతూంది.

నరసయ్య మెల్లగా కూతురు దగ్గరకు వెళ్ళి, తలమీద చెయ్యి వేసి నిమురుతూ "అమ్మా సెంద్రీ! కోపంతో నిన్ను గొడ్డును బాదేసినట్టు బాదాను నాను యెంగని, నెప్పెస్తుందా బిడ్డా. ఛత్! యేటేటో తిట్టేసినాను అవన్నీ మనసులో పెట్టుకోమాకు. యిక మీద యిసుమంటి పనులు సెయ్యమాకేం?" అని అటూ ఇటూ చూసి.

"మరేం సెంద్రీ! పొద్దుగాల నుండి సుక్కలేక నాలుక యెండిపోనాది. నీకాడ డబ్బులున్నాయిలా వుంది. యిత్తావా?" కిందికి చూస్తూ చేయి చాపాడు నరసయ్య.


చంద్రి హృదయాంతరాళం నుండి ఒక వికటాట్టహాసం విజృంభిస్తూ పైకి లేచి, అలా.. అలా గొంతులోనే పూడుకుపోయింది. నిట్టూర్పుల నిప్పుల వర్షంలో మన తూలకుండకిందున్న పదిరూపాయల నోటును నిర్వికారంగా అందించింది చంద్రి.

నోటును భద్రంగా దాచుకుని, జరిగింది, జరుగుతున్నదీ, జరగబోయేదీ మర్చిపోవడానికి సారా కొట్టు వైపు ఉత్సాహంగా అడుగు లేసాడు నరసయ్య.



ఎర్రమరక

మాధవీసత్య



సమయం ఐదు గంటలు, ఓ సాయంత్రం వేళ

వచ్చేపోయే సైకిళ్ల రిక్షాలు కార్లు అబ్బా అతి కష్టంగా వాట్నుంచి తప్పుకొంటూ హోటల్ ముందుకొచ్చి నిలబడ్డాను ఒకసారి జేబులోడబ్బులు చేత్తో తడుముకొని విలాసంగా కాఫీ సెక్షనులోకి దారి తీశా !

పబ్లిక్ హౌస్‌ఫుల్ ! ఫ-ఫ ఇక్కడ చూసినా రష్షే. ఇంతమంది ఇలా పుస్తు కొంటున్నారో?... నా మనసులోని ప్రశ్నకు జవాబుగ బయట కిళ్ళీషాపులో వ్రేలాడేసిన 'కామసూత్రము' అన్న బుక్ గాలికి ఒయ్యారంగా ఊగటంతో గతుక్కుమని తల తిప్పేసుకొన్నాను. ఇంతలో ఓ మూలగా ఓ సీటు ఖాళీ అవటంతో గభాల్న వెళ్ళి ఆక్రమించుకొన్నాను.

ఓ ఐదు నిమిషాలు గడిచాయి. సర్వర్ జాడలేదు. ఓర్పు నశించి పోతూంది. ప్రొప్రయిటర్‌కి చెబుదామని విసురుగా లేవబోయేను.

"ఏం కావాలి సార్..." సర్వర్ ప్రత్యక్షం.

కోపం కరిగి, ఆ స్థానంలో ఆకలి అరిచింది.

"ప్లేట్ ఇడ్లీ!" నా ఆర్డర్.

సర్వర్ వెళ్ళిపోయాడు.

ఇప్పటికొస్తాడో ఇంకెప్పుటో... నిర్వికారంగా దేవుడిచ్చే వరంకోసం కూర్చునే మునిలా అలాగే కూర్చుండి పోయాను.

ఎలాగూ మాసే హోటలయినా ఏదో నవ్యత కల్పించకపోతుందా అన్న ఆశ ఒకటి పెట్టుకొని విసుగు మర్చిపోవడం కోసం చుట్టూ చూస్తున్నా అప్రయత్నంగా నా చూపు క్రిందికి దిగింది. ముందు కూర్చున్న

లేదు నేను. (అసలు రుచిఅంటూ వుంటేగా తెలీటానికి) మనసంతా నోటుమీదే! క్రొత్త క్రొత్త కోరికలు పుట్టుకొస్తున్నాయి.

"ఎవరిదా నోటు నాకుందాయనేనా?" నాలో సందేహం తొంగిరగా ఆటపట్టా మనిపించింది

ముందు వరుస లేచిపోవటంతో త్వరిత్వగా

ప్రొప్రయిటర వేగంగా ఉరుకించి లేచాడు.

"ఏరా!... రాస్కెల్ అబద్ధం చెప్తావా!... బిల్లు ఏం చేశావ్?" అతని చొక్కా పట్టుకున్నాడు ప్రొప్రయిటర్.

"నేనేమీ తిన్లేదండీ బాబా!!"... అతని అరిచాడు.

"పదండి పోదాం!" గల్లాషర్టతని వంక చూస్తూ అన్నాను.

నావంక ఆశ్చర్యంగా, వింతగా, ఆరాధనగా చూస్తూ అతను లేచి నిలబడ్డాడు.

"మీకు ఇతను తెల్సా?" ప్రొప్రయిటర్ నెమ్మదిగా అడిగాడు.

'మీకెంత తెల్సో నాకూ అంతే!!' అంటూ ఎంతో పాటు బయటకు అడుగు వేశాను.

హోటల్ దాటాం.

"నిజంగా హోటల్లో తిన్నారా?" మొదట నేనే మాట్లాడించా.

అతను ఓ క్షణం సేపు నోరు మెదపలేదు.

"ఫర్లేదు చెప్పండి!" రెట్టించబోయాను.

"కూలోణ్ణి...అండీ! అండీ!! అంటూ వళ్ళు తెలీకుండా చేస్తున్నారు ... మీతో అబద్ధం చెప్పబుద్ధి కావడంలేదు హోటల్లో తిన్నది నిజమే!! నిట్టూరుస్తూ అన్నాడు.

నేను వింతగా చూశాను అతని వంక.

"ఆ రోజుల్లో హోటల్లో తిని డబ్బులు పోయాయంటే ఎవర్నమ్ముతారు చెప్పండి? అందుకే అలా సాకు చెప్పాను. కాని పొరలేదు' అన్నాడతను.

"డబ్బులు పోయాయా? ఎంత??" అతని మముకుంటూ అన్నాను.

"ఇరవైరూపాయల కాగితం... వారం రోజుల కష్టార్జితం, దానిమీద ఎర్ర సిరా మరక కూడా నాకు బాగా గుర్తు! హోటల్లోనే పారేసుకున్నా!!" నాథగా అన్నాడు

నా కాళ్ళు వణికాయి. పట్టుబడ్డ

హైదరాబాదు నోట్‌బుక్

న్యాయ పారిభాషిక పదకోశం

తెలుగు అకాడమీ న్యాయ పరిపాలన నిర్వహణ నిఘంటువును సిద్ధపరచింది. ఈ నిఘంటువులో లక్షకు పైగా పదాలున్నవి. ఈ పదకోశాన్ని సిద్ధపరచడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ప్రముఖ పరిపాలన నిర్వాహకులు, న్యాయశాస్త్ర నిపుణులు, పత్రికారచయితలు పరిశీలించిన పిదప దీనిని ప్రచురిస్తారు. తెలుగు అకాడమీ మరికొన్ని పథకాలను గూడ చేపట్టింది. వానిలో ముఖ్యమైనవి శబ్దసాగరం, ఆధునిక తెలుగువ్యాకరణం, ఆధునిక తెలుగువచనంలోని శైలుల అధ్యయనం. గోండు, కోయ తదితర గిరిజన భాషల అధ్యయనం.

శ్రీ రమణయ్య రాజా అవార్డు

హిందీలో ఉత్తమ రచనకు మంగళాప్రసాద్ పారితోషిక అనే అవార్డు వుంది. ఇది పదివేల రూపాయల బహుమతి. ఇది దాదాపు అర్ధశతాబ్దానికి పైగా హిందీ సాహిత్య రంగంలోని ప్రముఖులను వరిస్తూ వుంది. దీనిలాగే తెలుగులోను సాహిత్య కళారంగాలలో గణనీయమైన కృషిచేసిన ప్రముఖులకు ఏటా పది వేల రూపాయల బహుమతిని శ్రీ పి. వి. రమణయ్య (రాజా) ఏర్పాటు చేయదలచినట్లు ఆగస్టు 5వతేదీన హోటల్ సరోవర్‌లో విద్వాన్ విశ్వం నా హృదయం కావ్యాన్ని అంకితం పుచ్చుకున్న సమయంలో ప్రకటించారు. శ్రీ రమణయ్య రాజా మద్రాసులో ప్రముఖ వ్యాపారస్థుడు. ఏటా నవంబరు 19 న ఈ బహుమతి ప్రదానం జరుగుతుందని ఆయన అన్నారు. నా హృదయం అంకితోత్సవ సభకు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి శ్రీ బి. రామానుజ నాయుడు కృతిని ఆవిష్కరించారు.

ప్రవాసాంధ్రులకు ఆహ్వానం

ఉత్తర అమెరికాలోని డెట్రాయిడ్‌లో జరిగిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం మహాసభలకు ప్రారంభోత్సవం జరిపి, స్వదేశానికి తిరిగివచ్చిన ఆస్థానకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు ఆగస్టు 3వతేదీన శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో తమ పర్యటనానుభవాలను తెలుపుతూ, అమెరికాలోని తెలుగువారు ప్రతిచోట తెలుగు సంఘాలు ఏర్పాటు చేసుకొని తమ భాషా సంస్కృతులను కాపాడుకొంటున్నారని తెలిపారు. డెట్రాయిడ్ తెలుగు మహాసభలో అమెరికాలోని తెలుగువారు చాలమంది పాల్గొన్నారని, ఉత్తరఅమెరికా తెలుగుసంఘం అధ్యక్షుడు శ్రీ కొకర్ల సుబ్బారావు ఈ మహాసభల నిర్వహణలో ప్రముఖపాత్ర వహించారని డాక్టర్ దాశరథి అన్నారు. విదేశాలలో వున్న తెలుగువారు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించాలని, వారికి ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చేసిన సూచనను తాము అమెరికాలోని తెలుగువారికి అందజేశామని డాక్టర్ దాశరథి అన్నారు. ఈ సమావేశానికి పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. రాఘవదాసు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మలేషియా ఆంధ్ర సంఘాధ్యక్షుడు ప్రొఫెసర్ పి. అప్పారావు ప్రపంగిస్తూ, వచ్చే ఏప్రిలులో కౌలాలంపూర్ [మలేషియా] లో జరిగే రెండవ ప్రపంచ తెలుగుమహాసభలో తెలుగువారు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అధికార భాషా కమిషనర్ అధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు, మాజీ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగించారు. ప్రారంభంలో భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగతం చెప్పారు.

బాలభవన్ ఉద్యమ విస్తరణ

బాలబాలికల సర్వతోముఖాభివృద్ధి కోసం బాలభవన్ స్థాపనోద్యమాన్ని విస్తృతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విస్తరణ నాలుగు దశలలో జరుగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్న జవహర్ బాలభవన్ ప్రధాన కేంద్రంగా ఈ విస్తరణ జరుగుతుంది. సికిందరాబాద్ హైదరాబాద్ పాతపట్టణ ప్రాంతాలలో చెరొక బాలభవన్ నెలకొల్పుతారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో చెరి రెండు బాలభవన్‌లు నెలకొల్పుతారు. విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు, అనంతపురం, వరంగల్, మహబూబ్‌నగర్‌లలో ఇవి నెలకొంటాయి. పిదప ప్రతి జిల్లాలోను చెరిరెండు బాలభవన్‌లు ఏర్పాటు చేస్తారు. చివరిదశలో గ్రామాలలోను ఇలాంటి బాలభవన్‌లు వెలుస్తాయి. అంతర్జాతీయ బాలల సంవత్సరం దృష్ట్యా ఈ పథకం ప్రారంభం కావాలని ప్రభుత్వ ఉద్దేశం. ఈ పథకం అమలయితే బాలబాలికలు సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారనడంలో సందేహం లేదు.


రాఖీల పండుగ

మానవత్వం ఇంకా మరణించలేదనడాన్ని మన పండుగలు అడపాదడపా జ్ఞాపకపరుస్తుంటాయి. అలాంటిదే రాఖీల పండుగ. ఇదికాడ చాతుర్మాస్య వ్రతంలో భాగమే. ఈ సందర్భంగా జంటనగరాలలో రంగురంగుల రాఖీలు దుకాణాలు ఎక్కడ చూచినా వెలిశాయి. ఆ బాలప్రాయం రాఖీలు కట్టుకొని మురిసిపోయారు. సొంత సోదరీమణులు లేని వారిని పవిత్రమైన సోదరప్రేమతో చూచే మహిళలు రాఖీ కట్టి గౌరవించారు. తమను దుర్బుద్ధితో వంకర చూపులు చూచే యువకులకు, తెలివితేటలు గల యువతులు రాఖీలు కట్టి బుద్ధి చెప్పారు. [తనకు ఈ విధంగా అన్యాయం జరిగిందని ఒక యువకుడు నాతో చెప్పుకొని ఏడ్చాడు] జంటనగరాల సోదరీసోదరుల సంబరం చూస్తుంటే, నిరంతరం ఈ విధంగానే వుంటే బాగుండుననిపించింది.

ఉపశ్రుతి :

ఈనాటు చెల్లెలయ్యగారూ— అన్నది ఆకుకూరల రాజమ్మ. ఎందుకు? -అన్నాడు మిత్రుడు. "విందయ్యగారూ, నిన్నిగాక నాటు, చేసిన ఆదది లోకాన చెల్లవయ్యగారూ— అన్నది రాజమ్మ. వాళ్ళ ఎంత మాటన్నావు!— అని విస్తుపోయారు పక్కనున్న వారు రాజమ్మ దృష్టాంతంలారంభారానికి.

—తిరుమల రామచంద్ర



ఆగస్టు మొదటి వారంలో విజయవాడలో పెద్దఎత్తున జరిగిన "బాల నేరస్థులు అధికారుల బాధ్యత" సదస్సును ప్రారంభించిన శ్రీ విఎస్ ఆర్. అప్పారావు ప్రసంగిస్తున్న దృశ్యం. కృష్ణా కలెక్టర్ (ఎడమవైపు) శ్రీ మోహన్ కందా సదస్సుకు అధ్యక్షత వహించగా జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్ (మధ్యన కూర్చున్నవారు) శ్రీ మహమ్మద్ బిన్ మహమ్మద్ స్వాగతం పలికారు

శనిగ్రహంమీద 'మానవుడికన్ను'

సెప్టెంబరు ఒకటోతేదీ నుంచి అమెరికా పంపించిన సుదూర రోదసీ నౌక పయొనీర్-11, శనిగ్రహం దగ్గిరిపావెళ్ళి అక్కడ శనిగ్రహంచుట్టూగా తిరుగుతూ పొథమ్యైనన్ని "ఫొటో"లు తీస్తూంది. ఈ "పాయినీర్-11" యింతవరకు మానవ నిర్మిత స్వయంచోదిత రోదసీ శకటాలలో అన్నింటికన్నా యెక్కువదూరం ప్రయాణం చేసి రికార్డు నెలకొల్పింది. ఏప్రిలు 1973 లో- ఆరు సం.ల్క్రితం యిది భూమి నుంచి బయలుదేరింది. మూడువేల మిలియన్‌లు అంటే, 300 కోట్ల కిలోమీటర్‌ల దూరం అంతరిక్షయానం చేసింది. 1974 డిసెంబర్‌లో యిది బుధగ్రహం ప్రక్కనించి వెళ్ళింది.

ఇక శనిగ్రహం ఇతర గ్రహాల లాంటిది కాదు. దానికి 10 చందమామలున్నాయి. దాని చుట్టూ వింతదైన 'కడియం' వున్నది... దీని సంగతి ఏమిటో అంతు తెల్పగల సమాచారాన్ని పయొనీర్-11 భూమికి అందించవలసి వుంటుంది. శని గ్రహానికి వున్న పది ఉపగ్రహాలలో మూడింటి పైనను, కూడా యీ అమెరికన్ రోదసీ నౌక పరిగడుతుందని ఆశతో భూవిజ్ఞాన శాస్త్రజ్ఞులు ఎదురు చూస్తున్నారు. శనిగ్రహం మీద హైడ్రోజన్ (ఉదజని) హీలియం వాయువులున్నాయన్న నమ్మకం వుంది. దానిమీదకూడా ఇతర సౌర గ్రహాలవలెనే విద్యుదయస్కాంత క్షేత్రం వున్నదని- నమ్మకం... అదే లేకపోతే రేడియో తరంగాలు అక్కణ్ణించి భూమికి రావు... అవి రాకపోతే అంతేసంగతులు !

అవీ - ఇవీ - అన్నీ

కలం కౌగిలి

శ్రీ కె. శివకుమార్ [illegible] సంపుటం మా కార్యాలయం చేరింది. డా. ఏ. నారాయణరెడ్డి [illegible] [illegible] ప్రచురింపబడ్డాయి. [illegible] కవితా [illegible] కర్తృత్వం [illegible] ఉన్నాయి. ప్రతులకు నవయుగ బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, కోటి, హైదరాబాదులో లభ్యమవును. వెల : నాలుగురూపాయలు.

మీ భవిష్యత్తు

శ్రీ పిడుకూరి [illegible] జన్మించిన [illegible] వారికి రాసిన రాశిచక్ర ఫలాలు చిన్న పుస్తకము మా కార్యాలయం చేరింది. వెల : ఒక రూపాయి. ప్రతులకు : రచయిత [illegible] 208, న్యూబోయిగూడా, సికింద్రాబాదుకి వ్రాయవచ్చును.

కాలవాహిని

బెజవాడ గోపాలరెడ్డిగారి స్వీయ కవితలలో ఏర్చిన సంపుటి. ముద్రణ, గెటప్ చక్కగా ఉన్న 96 పుటలు గల యీ పుస్తకం వెల : ఆరు రూపాయలు. ప్రతులకు : ఆంధ్ర సారస్వత పరిషత్ 4-3-530-2 బొగ్గులకుంట, హైదరాబాద్ 1 కు వ్రాయాలి.

ఆం. ప్ర. కు. ని. సం. ప్రత్యేక సంచిక

ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘం రాష్ట్ర మహాసభ ప్రత్యేక సంచిక [9 జూన్, 1979] మా కార్యాలయం చేరినది. 74 పేజీలుగల ఈ సంచిక వెల : మూడు రూపాయలు. ప్రతులకు : ప్రధాన కార్యదర్శి, ఆం. ప్ర. కు. ని. సంఘం, 7-1-617-ఎ-2, అమీర్‌పేట. హైదరాబాద్- 500016.

అరణ్య నేత్రం

కవితా సంపుటి. రచన : శ్రీ జయధీర్ తిరుమలరావు, 60 పేజీలు, వెల : మూడున్నర రూపాయలు. ప్రతులకు : నవయుగ బుక్ హౌస్, సుల్తాన్‌బజార్ [చౌరస్తా], హైదరాబాదు 500001.

ఇందిరా శతకము


రచన : శ్రీ కర్రి సాహెబు రెడ్డి, 38 పేజీలు, వెల : రెండు రూపాయలు, ప్రతులకు శ్రీ [illegible] సూర్యారెడ్డి, ఇం.నెం. 9-1, మెయిన్ రోడ్, రామవరం, [వయా] కుతుకులూరు, తూ. గో. జిల్లా.

కుల నిర్మూలన ఎలా ?


రచన : శ్రీ డి. వీరాస్వామి, 166 పేజీలు, వెల : 10 రూపాయలు, ప్రతులకు : ప్రధాన కార్యదర్శి, ఆం. ప్ర. కుల నిర్మూలన సంఘం, 7-1-617-ఎ-2, అమీర్‌పేట, హైదరాబాద్ 500016.

భీష్మ చరిత్ర

పద్యకావ్యం. రచన : శ్రీ కాపూరి పూర్ణ చంద్రరావు, 84 పేజీలు, వెల : నాలుగు రూపాయలు. ప్రతులకు: రచయిత పేర, 18-4-66, 2వ లైను, సదాశివరపేట, విజయవాడ- 3. ●



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


Parryware
VITREOUS
Superfine
Sanitaryware
Parryware is among the finest sanitaryware in the world. The best architects will agree with us.
AVAILABLE IN GLEAMING WHITE AND IN SIX GENTLE PASTEL SHADES.
E.I.D.- Parry (India) Limited
Ceramics Division
Dare House
MADRAS 600 001.

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

